అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదివారం 02-03-2025
సంపుటి : 11 | సంచిక : 60 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + వెబ్‌లో (సోపతి) | వెల : 8.00

ఆగని బాదుడు

కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్‌పై రూ.6 పెంపు



చిరు వ్యాపారులు, హోటళ్లు, రెస్టారెంట్లపై ప్రభావం

పరోక్షంగా వినియోగదారుడి జేబుకు చిల్లు...ప్రజలపై భారం

వివరాలు 13లో..



ఖనిజ అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం

ప్రభుత్వ పనులకు టీజీ ఎండీసీ నుంచే ఇసుక సరఫరా

మైనర్ మినరల్స్ బ్లాక్‌ల వేలానికి టెండర్లు పిలవండి : గనుల శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమనీ, ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచొచ్చని సూచించారు. శనివారం హైదరాబాద్‌లోని ఐసీసీసీలో గనుల శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్నీ, పెరిగిన ఆదాయాన్ని అధికారులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేప్టటే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలన్నారు. పెద్ద...13లో


లౌకికవాదం, మతసామరస్యం కోసం కృషి

ముస్లింలకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు 13లో..

నేటి నుంచి రంజాన్ ఉపవాసాలు

టన్నెల్‌లో కన్నీళ్లు

ఎనిమిది మంది ఆనవాళ్లు గుర్తింపు



ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో ఎట్టకేలకు ఆ ఎనిమిది మంది ఆనవాళ్లు తెలిశాయి. అయితే, వారిని బయటకు తీసుకురావడానికి మరింత సమయం పట్టే అవకాశం ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం టన్నెల్ ప్రమాదస్థల ప్రాంతానికి మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు. టన్నెల్‌లో మనుషులు ఉన్నట్టు ఆనవాళ్లు కన్పించిన చోట తవ్వకాలు జరుపుతున్నట్టు తెలిపారు. గల్లంతైన వారి ఆచూకీ గుర్తింపులో పురోగతి ఉందని, ఇప్పటికే నలుగురు ఆచూకీ లభించిందని, వారిని ఆదివారం రాత్రి వరకు బయటకు తీసుకొచ్చే అవకాశం ఉందని తెలిపారు.

- మట్టి దిబ్బ కింద నలుగురు.. టన్నెల్ బోరింగ్ మిషన్ కింద మరో నలుగురు!
- జీపీఆర్ పరికరం సహాయంతో ఐదు లోకేషన్లలో మెత్తటి వస్తువులు
- ఆదివారం నలుగురి వెలికితీత
- సోమవారం వరకు మరో నలుగురు..
- చనిపోయి ఉండొచ్చు !
- అధికారికంగా ప్రకటించని ప్రభుత్వం
- టన్నెల్ బయట అంబులెన్స్‌లు
- బాధిత కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు
- నిద్రాహారాలు మాని 300 మందికిపైగా సహాయక చర్యలు
- ఆనవాళ్లు కనిపించిన చోట తవ్వకాలు : మంత్రి జూపల్లి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో 5-8 మీటర్ల మట్టిదిబ్బ కింద నలుగురి ఆనవాళ్లు ఉన్నట్టు స్కానింగ్‌లో కన్పించాయని, మరో నలుగురు టీబీఎం మిషన్ సమీపంలో ఉండే అవకాశం ఉందని మంత్రి జూపల్లి అన్నారు. మిషన్‌ను కట్ చేసి తునకలు బయటకు పంపుతున్నామని తెలిపారు. ఇది పూర్తయితే మిగతా నలుగురి ఆచూకీ లభించే అవకాశాలున్నాయన్నారు. సోమవారం వరకు మిగతా వారిని తీసుకురావడం జరుగుతుందన్నారు. లేకపోతే మరికొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు. పేరుకుపోయిన మట్టిని తవ్వి బయటకు పంపుతున్నామని, లోపల ఎంత ప్రమాదకరంగా ఉంటుందో అక్కడికి వెళ్తే తెలుస్తుందని అన్నారు. కాళేశ్వరంలో 200 కిలోమీటర్ల సొరంగం తవ్వామని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అంటున్నారు.. మరి పదేండ్లలో ఎస్‌ఎల్‌బీసీలో 20 కిలోమీటర్ల టన్నెల్ ఎందుకు తవ్వలేదని ప్రశ్నించారు. గత పదేండ్లలోనే దీన్ని పూర్తి చేసి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేది కాదేమో అని అన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో కార్మిక కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిందిపోయి ప్రతిపక్షాలు మరింత దిగజారుడుగా మాట్లాడటం భావ్యం కాదన్నారు. కార్మికులను కాపాడటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ...5లో

ఇద్దరు మావోయిస్టుల ఎన్‌కౌంటర్

మృతుల్లో మహిళ



కిష్టారం: ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి తుపాకీ మోతలతో దద్దరిల్లింది. ఈ ఘటనలో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. సుక్మా జిల్లా కిష్టారం పోలీస్...13లో

ప్రపంచశక్తిగా భారత్ : ప్రధాని మోడీ



న్యూఢిల్లీ: ఇంతకాలం శ్రామికశక్తిగా పేరుగాంచిన భారతదేశం ప్రస్తుతం ప్రపంచశక్తిగా మారుతోందని ప్రధాని మోడీ అన్నారు. భారత్ ఇటీవల మహాకుంభమేళా నిర్వహించి తన నిర్వహణ నైపుణ్యాన్ని చాటుకుందని తెలిపారు. భారత్...13లో

ఉత్తరాఖండ్ మంచులో నలుగురు మృతి

ఆచూకీలేని మరో ఐదుగురు



డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లో మంచు చరియలు విరిగిపడిన ఘటనలో నలుగురు బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్ఓ) కార్మికులు...13లో

పాస్‌పోర్టు కొత్త నిబంధనలు

జనన ధ్రువీకరణ పత్రాల సమర్పణ తప్పనిసరి



న్యూఢిల్లీ: పాస్‌పోర్ట్ పొందేందుకు ప్రభుత్వం కొత్త నిబంధ నలను విడుదల చేస్తూ.. గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 1980 నాటి...13లో

ప్రకృతి పులకింత

కనకగిరి అడవుల్లో పక్షుల కనువిందు



- ఆసియా ఖండంలోనే అరుదైన బర్డ్స్
- కెమెరాల్లో బంధించిన వైల్డ్‌లైఫ్ నిపుణులు
- వివిధ దేశాల నుంచి వలస
- ఉదయాన్నే ట్రెక్కింగ్ చేస్తూ ప్రకృతి అందాలతోపాటు వీక్షించొచ్చు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో విస్తరించి ఉన్న కనకగిరి అడవుల్లో అరుదైన దృశ్యాలు ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్నాయి. ఈ అడవుల్లో పచ్చని చెట్ల మధ్య గలగలపారే సెలయేరులతో ఏర్పడిన పులిగుండాల ప్రాజెక్టు పరిసరాల్లో ఎన్నో అందమైన దృశ్యాలు పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి. దాదాపు 50వేలకుపైగా ఎకరాల్లోని కనకగిరి అడవుల్లో అరుదైన పక్షులు అనేకం ఉన్నట్టు అటవీశాఖ, వైల్డ్‌లైఫ్ ఎన్జీవో సంస్థల సర్వేలో బయటపడు తున్నాయి. ఆసియా ఖండంలోనే అరుదుగా దాదాపు పదుల సంఖ్యలో ఉండే పక్షులు సైతం ఇక్కడికి వలస వస్తున్నట్టు వైల్డ్‌లైఫ్ నిపుణులు గుర్తించారు. తమ కెమెరాల్లో వాటి అందాలను బంధించారు. ఆ అరుదైన ...3లో

కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న సస్పెన్షన్



లైన్ దాటితే ఎవరినీ వదిలిపెట్టం : మహేష్‌కుమార్‌గౌడ్ హెచ్చరిక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్‌పై ఆ పార్టీ సస్పెన్షన్ విధించింది. ఈ మేరకు టీపీసీసీ క్రమశిక్షణ...13లో

మహిళలపై నేరాలు తగ్గాయి

ఐక్యరాజ్యసమితి నుంచి ప్రశంసలు : పినరయి విజయన్



తిరువనంతపురం : ప్రభుత్వం తీసుకున్న చొరవల వల్ల రాష్ట్రంలో మహిళలపై నేరాలు తగ్గిపోయాయని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ శనివారం చెప్పారు. అయినా ...6లో

ఒప్పందం చేసుకో..లేకపోతే గెటవుట్

స్పష్టం చేసిన ట్రంప్



- అర్ధంతరంగా బయటకు వచ్చిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ
- కీవ్‌కు బాసటగా యూరప్ నేతలు

వాషింగ్టన్ : రష్యాతో యుద్ధానికి తెర దించి, శాంతి ఒప్పందం కుదుర్చుకోవడానికి వైట్‌హౌస్‌కు వచ్చిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఎలాంటి ఒప్పందం లేకుండానే వైట్‌హౌస్‌ను అర్ధంతరంగా వీడాల్సి వచ్చింది. వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో శుక్రవారం జెలెన్‌స్కీ భేటీ అయ్యారు. అయితే ఈ సందర్భంగా ఇరువురు నేతల మధ్య వాడీవేడిగా సాగుతున్న చర్చలు ఒక్కసారిగా తీవ్ర రూపాన్ని సంతరించుకున్నాయి. ఇరువురు నేతల మధ్య వాగ్వివాదం, ఘర్షణ చోటు చేసుకుంది. "రష్యాతో ఒప్పందం కుదుర్చుకోండి లేదా ఇక్కడ నుంచి బయటకు వెళ్ళండి" అని ట్రంప్ గట్టిగా స్పష్టం చేశారు. ఈ దశలో జెలెన్‌స్కీ చాలా అగౌరవంగా ప్రవర్తిస్తున్నారంటూ ఉపాధ్యక్షుడు జెడి. వాన్స్ కూడా తీవ్రంగా వ్యాఖ్యలు చేశారు. పైగా ఈ ఘర్షణ అంతా కూడా...13లో

జెలెన్‌స్కీ ఓ మూర్ఖుడు

చేయి చేసుకోకుండా ట్రంప్ సంయమనం పాటించారు ..రష్యా వ్యాఖ్యలు

వివరాలు 3లో

ట్రిలియన్ డాలర్ల వ్యవస్థే లక్ష్యం

గ్రోత్ ఎక్స్‌పో సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రాన్ని ఒక్క ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ఐసీసీలో "గో డిజిటల్ గ్రో బిజినెస్" అనే థీమ్‌తో ఏర్పాటయిన గ్రోత్ ఎక్స్ 2025 సమ్మిట్‌ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఐటీ, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, కేంద్ర పరిశ్రమల మంత్రిత్వ శాఖ డిప్యూటీ డెవలప్‌మెంట్ కమిషనర్ భవాని ...13లో



కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- 5 నుంచి 13 వరకు దేశవ్యాప్త ఆందోళనలు : ఏఐకేఎస్ జాతీయ సహాయ కార్యదర్శి టీ సాగర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఏఐకేఎస్ జాతీయ సహాయ కార్యదర్శి టి. సాగర్ పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా ఈనెల 5 నుంచి 13 వరకు విస్తృత ప్రచారం నిర్వహించి జిల్లా, మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించాలని కోరారు. శనివారం కర్నాటకలోని రాయిచూర్ జిల్లా దేవదుర్గలో ఏఐకేఎస్ కర్నాటక రాష్ట్ర విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం తన బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నిధుల్లో కోత విధించింది. ఎరువుల సబ్సిడీలను తగ్గించింది. ధరల స్థిరీకరణ నిధిని పెంచలేదు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతాంగానికి ఉపయోగపడే విధంగా లేదు' అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. మూడు సాగు చట్టాలను మళ్లీ అమల్లోకి తీసుకొచ్చేందుకు జాతీయ వ్యవసాయ మార్కెట్ ముసాయిదాను కేంద్రం తీసుకొచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సంఘాలతో చర్చించకుండానే విద్యుత్ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిందని విమర్శించారు. ఇలాంటి నిర్ణయాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జరిగే ఆందోళనలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలతోపాటు ప్రజాసంఘాలు, మేధావులు భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్రాల అసెంబ్లీల్లో తీర్మానం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా ఎంపీలకు ఎమ్మెల్యేలకు కూడా వినతి పత్రాలు ఇవ్వాలని కోరారు. అభివృద్ధి పేరుతో సేకరిస్తున్న భూములకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కర్ణాటక ప్రాంత రైతు సంఘం (ఏఐకేఎస్) రాష్ట్ర అధ్యక్షులు యు. బసవరాజ్, కార్యదర్శి యశ్వంత్, కోశాధికారి నవీన్, చెరుకు రైతు సంఘం నాయకులు భరత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా జర్నలిస్టులకు శిక్షణా తరగతులు

నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సామాజిక మాధ్యమాల (సోషల్ మీడియా)పై శనివారం ఒక్క రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. హైదరాబాద్‌లోని అకాడమీ భవనంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి 60 మంది సోషల్ మీడియా జర్నలిస్టులు హాజరయ్యారు. మీడియా అకాడమీ చైర్మెన్ కె. శ్రీనివాస్‌రెడ్డి తరగతులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా సమాజంలో క్రియాశీలంగా ఉందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రముఖ మీడియా నిపుణులు మాడభూషి శ్రీధర్, "సమాచార హక్కు చట్టం-2005" ఉపయోగాలను వివరించారు. సీనియర్ జర్నలిస్టు, ఎడిటర్ కే. శ్రీనివాస్ "భాష - దోషాలు" అనే అంశంపై ప్రసంగించారు. ఉడుముల సుధాకర్ రెడ్డి డిజిటల్ మీడియాలో "వాస్తవాలు-ధవీకరణ" అనే అంశంపై ప్రసంగిస్తూ డిజిటల్ టూల్స్ ఉపయోగాలపై అవగాహన కల్పించారు. సీనియర్ జర్నలిస్టు గోవిందరెడ్డి "నేర వార్తలు" అనే అంశంపై బోధించారు. ముగింపులో గౌరవ అతిథిగా పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి సామాజిక పద్ధతులు, వ్యవసాయ, ఆర్థిక, భూములు, నదులు, అటవీ ఉత్పత్తులు మొదలగు అంశాలను విశ్లేషించారు. అకాడమీ చైర్మెన్ కే. శ్రీనివాస్ రెడ్డి జర్నలిజం - చట్టాలు - వత్తి ప్రమాణాలు అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, తెలంగాణ సోషల్ మీడియా ఫోరం కన్వీనర్ కరుణాకర్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మె సైరన్

- 24,25న రెండు రోజుల సమ్మె

న్యూఢిల్లీ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశవ్యాప్తంగా బ్యాంక్ అధికారులు, ఉద్యోగులు ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు సమ్మె చేయనున్నారు. దాదాపు పది డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె సైరన్ మోగించారు. ఏఐబిఇఎ, ఏఐబిఒఏ, ఎఐబిఒసి, ఎన్‌సిబిఇ, ఎఐబిఒఎ, బిఇఎఫ్ఐ, ఐఎన్‌బిఇఎఫ్, ఐఎన్‌బిఒసి, ఎన్‌ఒబిడబ్ల్యు, ఎన్‌ఒబిఒ వంటి బ్యాంక్ ఉద్యోగ, అధికారుల సంఘాలతో కూడిన యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్‌బియు) ఆధ్వర్యంలో సమ్మె జరగనుంది. అయితే తొలిసారిగా ప్రభుత్వ, వాణిజ్య బ్యాంకుల ఉద్యోగులు, అధికారుల సమ్మెతో గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు, అధికారులు సమ్మెకు సమాయత్తం అవుతున్నారు. ఇప్పటికే కార్యాచరణ ప్రకటించిన యుఎఫ్‌బియు, సమ్మెకు ముందు చేయాల్సిన నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

జీఎస్టీ ఖజానా గలగలా..

ఫిబ్రవరిలో రూ.1.84 లక్షల కోట్ల వసూళ్లు



న్యూఢిల్లీ : వస్తు సేవల పన్నుల (జీఎస్టీ) వసూళ్లతో ప్రభుత్వ ఖజానా గలగలమంటోంది. అధిక పన్ను రేట్లు కేంద్ర ఆదాయాన్ని పెంచేస్తోంది. ప్రస్తుత ఏడాది ఫిబ్రవరిలో జీఎస్టీ వసూళ్లు 9.1 శాతం పెరిగి రూ.1.83,646 కోట్లకు చేరడమే ఇందుకు నిదర్శనం. 2024 ఇదే నెలలో రూ.1,62,758 కోట్ల పన్నులు వసూలయ్యాయి. గడిచిన నెల జీఎస్టీ ఆదాయంలో దేశీయ రెవెన్యూ వసూళ్లు 10.2 శాతం మేర పెరిగి రూ.1.42 లక్షల కోట్లకు చేరాయి. దిగుమతుల ద్వారా వచ్చే ఆదాయం 5.4 శాతం పెరిగి రూ.41,702 కోట్లుగా చోటుచేసుకుంది. మొత్తం వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ నుంచి రూ.35,204 కోట్లు, స్టేట్ జీఎస్టీ నుంచి రూ.43,704 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ నుంచి రూ.90,870 కోట్లు చొప్పున వసూళ్లయ్యాయి. సెస్సుల రూపంలో మరో రూ.13,868 కోట్లు రాబడి వచ్చిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించిన గణంకాల్లో తెలిపింది. ఈ ఏడాది జనవరిలో అత్యధికంగా రూ.1.96 లక్షల కోట్లు వసూలయిన విషయం తెలిసిందే.

తెలుగు రాష్ట్రాల్లోనూ వృద్ధి

గడిచిన నెలలో తెలంగాణ రాష్ట్రంలో జిఎస్‌టి వసూళ్లు 1 శాతం పెరిగి రూ.5,280 కోట్లకు చేరాయి. గతేడాది ఇదే నెలలో రూ.5,211 కోట్ల జిఎస్‌టి వసూళ్లయ్యింది. ఇదే నెలలో ఆంధ్రప్రదేశ్‌లో రూ.3,678 కోట్ల పన్నులు నమోదు కాగా.. గడిచిన ఫిబ్రవరిలో 4 శాతం పెరిగి రూ.3,817 కోట్లకు చేరాయి.

చిన్న షేర్లు విలవిల

- రెండంకెల పతనం



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస పతనంతో చిన్న షేర్లు విలవిల్లాడుతున్నాయి. గడిచిన ఒక్క నెల్లోనే రెండంకెల స్థాయిలో నష్టాలు చవిచూశాయి. అమెరికా టారీఫ్ బెంబేలు, ఎఫ్ఐఐలు తరలిపోవడంతో మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి.. చిన్న షేర్లను చలికిలపడేలా చేస్తున్నాయి. ఫిబ్రవరిలో మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 10.4 శాతం, 13.7 శాతం చొప్పున రెండంకెల స్థాయిలో నష్టపోవడంతో మదుపర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గడిచిన ఐదేండ్లలో ఒక్క నెలలో ఇంత భారీ నష్టం ఇదే తొలిసారి. కరోనా దెబ్బతో 2020 మార్చిలో స్మాల్ క్యాప్ సూచీ 30 శాతం నష్టపోయింది. ఫిబ్రవరి 28తో ముగిసిన వారంలో బీఎస్ఈ లార్జ్ క్యాప్ సూచీ 3.4 శాతం, మిడ్‌క్యాప్ 4.4 శాతం, స్మాల్ క్యాప్ 6 శాతం చొప్పున నష్టపోయాయి. తక్కువ విలువ కలిగిన మిడ్, స్మాల్ క్యాప్ షేర్లలో అత్యధికంగా సాధారణ రిటైల్ మదుపర్లు ఎన్నో ఆశలతో పెట్టిన పెట్టుబడులు ఆవిరి అయిపోతున్నాయి. ఇటీవల నెలన్నర రోజులుగా వరుసగా పడిపోతున్న స్టాక్ మార్కెట్లు ఏ దశలోనూ కోలుకోకపోవడంతో ఇన్వెస్టర్లలో తీవ్ర నిరాశ నెలకొంది. 282 స్మాల్ స్టాక్స్ ఏడాది కనిష్టానికి పడిపోయాయి. గడిచిన వారంలో బీఎస్ఈ సెన్సెక్స్ 2,112.96 పాయింట్లు లేదా 2.80 శాతం పతనమై 73,198 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 671 పాయింట్లు లేదా 2.94 శాతం నష్టంతో 22,124.7 వద్ద నమోదయ్యింది.

ఎఫ్ఐఐలు పరార్..

భారత స్టాక్ మార్కెట్ల వరుస నష్టాల నుంచి తప్పించుకోవడానికి విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ)లు భారీగా తరలిపోతున్నాయి. ఐటీ, ఆటో, ఫార్మా స్టాక్స్ నుంచి పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నాయి. ఫిబ్రవరిలో దాదాపు రూ.34,574 కోట్ల ఈక్విటీలను తరలిపోయాయి. 2025లో ఇప్పటి వరకు రూ.1,12,601 కోట్ల ఎఫ్ఐఐలు వెనక్కి వెళ్లిపోయాయి.

సెబీ చీఫ్‌గా తుహిన్ కాంత పాండే



న్యూఢిల్లీ : మార్కెట్, పెట్టుబడుల రెగ్యూలేటరీ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) నూతన చైర్మెన్‌గా తుహిన్ కాంత పాండే శనివారం బాధ్యతలు స్వీకరించారు. సెబీ 11వ చైర్మెన్‌గా పాండే బాధ్యతలు చేపట్టినట్టయ్యింది. సెబీ చైర్మెన్ మాధబి పూరీ బుచ్ మూడేండ్ల పదవీకాలం శుక్రవారం నాటితో పూర్తి కావడంతో ఆ బాధ్యతల్లోకి పాండే వచ్చారు. ఒడిశా కేడర్ 1987 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన పాండేకు పలు హోదాల్లో పని చేసిన అనుభవం ఉంది. సెబీ బాధ్యతలు చేపట్టక ముందు 2024 సెప్టెంబర్ నుంచి ఫైనాన్స్ సెక్రటరీగా పని చేశారు. ప్రస్తుతం దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నాయి. ఎఫ్ఐఐలు తరలిపోతున్న సవాళ్ల వేళ పాండే బాధ్యతలు స్వీకరించారు.

28 నగరాలకు విస్తరించిన ఆకాశ ఎయిర్



న్యూఢిల్లీ : దేశంలో తమ నెట్‌వర్క్‌ను 28 నగరాలకు విస్తరించినట్టు ఆకాశ ఎయిర్ తెలిపింది. ఏప్రిల్ 4 నుంచి బీహార్‌లోని దర్భంగాకు సేవలను ప్రారంభించనున్నట్టు పేర్కొంది. దీంతో హైదరాబాద్ నుంచి ఢిల్లీ వయా దర్భంగాకు డైరెక్ట్‌గా ప్రతీ రోజు విమానాలను నడపనున్నట్టు వెల్లడించింది. ఇకపై ఢిల్లీలో విమానం మారవలిసిన అవసరం ఉండదని వెల్లడించింది. దేశవ్యాప్తంగా మెట్రో, ద్వితీయ, తృతీయ శ్రేణీ నగరాలకు కనెక్టివిటీని మెరుగుపరచడానికి కట్టుబడి ఉన్నట్టు ఆ సంస్థ స్పష్టం చేసింది దేశవ్యాప్తంగా తమ కార్యకలాపాలను శక్తివంతం చేయడానికి ఎయిర్ లైన్ నిబద్ధతతో ఉందని తెలిపింది.

ఏఎస్‌సీఐ, ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ జట్టు

ముంబయి : జూదం ప్రకటనల నుంచి వినియోగదారులను రక్షించడానికి అడ్వర్టైజింగ్ స్టాండర్డ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఏఎస్‌సీఐ), ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ జట్టు కట్టినట్టు తెలిపాయి. ఇందుకు వీలుగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్ (ఎఫ్ఐఎఫ్ఎస్), ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ (ఏఐజీఎఫ్), ఇ-గేమింగ్ ఫెడరేషన్ (ఈజీఎఫ్) సంస్థలు ఏఎస్‌సీఐతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు వెల్లడించాయి. బెట్టింగ్ ప్రకటనలపై పెరుగుతున్న ఆందోళనలను పరిష్కరించాలని పరస్పరం నిర్దేశించుకున్నట్టు వెల్లడించాయి.

ఆర్‌బీఐకి చేరని రూ.6400 కోట్ల విలువైన రూ.2వేల నోట్లు



న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రూ.2000 నోట్లను ఉపసంహరించుకుని 20 నెలల పైబడినప్పటికీ.. ఇంకా దాదాపు 2 శాతం నోట్లు కేంద్ర బ్యాంక్‌కు చేరలేదు. దాదాపు రూ.6,471 కోట్లు ప్రజల చేతుల్లోనే ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ తాజాగా తెలిపింది. చలామణీలో ఉన్న వాటిల్లో 98.18 శాతం నోట్లు తిరిగి బ్యాంకుల వద్దకు చేరాయి. 2023 మే 19న ఈ పెద్ద నోట్లను ఆర్‌బీఐ ఉపసంహరించుకుంటున్నట్టు ప్రకటించింది. అక్టోబర్ 7తో గడువు ముగియగా.. ఆ తర్వాత నుంచి ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయల్లో మాత్రమే రూ.2 నోట్లను స్వీకరిస్తోంది.

ఎంపీ సీట్ల డీలిమిటేషన్‌పై అఖిలపక్షం

బి.వి.రాఘవులు డిమాండ్

అమిత్‌షా ప్రకటన మోసపూరితం



అమరావతి : పార్లమెంట్ సీట్ల పునర్విభజన పేరుతో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన ప్రకటన పచ్చి మోసపూరితమని, సీట్లు పెంచుతున్నామని చెప్పే మాటలో నిజాయితీ లేదని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. విజయవాడలో జరుగుతున్న సీపీఐ(ఎం)ఏపీ రాష్ట్ర కమిటీ సమావేశానికి హాజరైన ఆయన ఎంబివికెలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ సీట్ల డీలిమిటేషన్ ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, చర్చించాలని డిమాండ్ చేశారు. చర్చల్లో వచ్చే ఉమ్మడి అభిప్రాయం మేరకు అందరికీ అమోదయోగ్యమైన ప్రక్రియను చేపట్టాలని సూచించారు. బీజేపీ పాలకులు కోరుకున్న రాష్ట్రాలకు సీట్లు పెంచుకోవడానికే ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారని చెప్పారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తామని చెబుతున్నారని, అలా చేస్తే దేశం కోసం జనాభాను నియంత్రించి అభివృద్ధికి దోహదపడిన రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. దేశాన్ని పట్టించుకోకుండా జనాభాను పెంచిన రాష్ట్రాలకు ఇన్సెంటివ్ ఇచ్చినట్టు అవుతుందని చెప్పారు. దీనిపై ఇప్పటికే పలువురు ఆందోళన వ్యక్త చేస్తున్నారని, తమిళనాడు సిఎం కూడా ఇదే విధమైన ఆందోళన వ్యక్తం చేశారని చెప్పారు. అంతకుముందు ఇతర ముఖ్యమంత్రులూ ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారని తెలిపారు. దీనిపై స్పందించిన కేంద్ర హోంశాఖ మంత్రి 'మీ సీట్లు తగ్గవు, ఇతరులకు పెరుగుతాయి' అని చెప్పడం పచ్చిమోసమని అన్నారు. పార్లమెంటు సీట్లు పెంచాలనుకుంటే నిష్పత్తి ప్రకారం పెంచొచ్చని, లేదా ఇతర పద్ధతులు ఏమైనా ఉంటే వాటిని కూడా పరిశీలించొచ్చని సూచించారు. ఈ విషయంలో కేంద్రం ఏకపక్షంగా ముందుకు వెళ తోందని అన్నారు. మన రాష్ట్రంలో ఉన్న పార్టీలు కూడా తమ వైఖరి ప్రకటించాలని కోరారు.

అధికారంలో ఉన్న పార్టీలు బిజెపికి వంతపాడుతారా లేదా పార్లమెంటు సీట్లు తగ్గినా ఫర్వాలేదంటారా ప్రజలకు చెప్పాలన్నారు. గత ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా తన వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని కోరారు. ఈ విషయంలో కేంద్రం న్యాయమైన పద్ధతి అనుసరించాలని అన్నారు. సీట్ల పెంపు సంఖ్యలో దామాషా పద్ధతి అనుసరిస్తే మంచిదని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీట్లు పెరుగుతాయని చెబుతున్నారని, ఎక్కడ పెరుగుతాయో? ఎలా పెరుగుతాయో చెప్పాలని ప్రశ్నించారు. అమిత్‌షా చెప్పిన దానిలో దామాషా పద్ధతి లేదని అన్నారు.

డాక్టర్ సుమంత్ మృతి

- హత్యాయత్న ఘటనలో తీవ్రగాయాలు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్‌లో సంచలనం సృష్టించిన హత్యాయత్నం ఘటనలో తీవ్రంగా గాయపడిన యువ వైద్యుడు సుమంత్ రెడ్డి మృతిచెందాడు. ఫిబ్రవరి 20న వరంగల్ భట్టుపల్లి రోడ్డు ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ సమీపంలో డాక్టర్ సుమంత్‌పై అతని భార్య ఫ్లోరా, ఆమె ప్రియుడు సామ్యేల్, ఏఆర్ కానిస్టేబుల్ కలిసి పక్కా ప్రణాళికతో దాడి చేసిన విషయం విదితమే. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని భర్తను హత్య చేసేందుకు ప్రియుడు సామ్యేల్‌తో కలిసి సుమంత్ భార్య ఫ్లోరా పథకం వేసింది. గత నెల 20న ఆస్పత్రిలో విధులు ముగించుకుని కారులో ఇంటికి వెళ్తుండగా.. నిర్మానుష్య ప్రాంతంలోకి రాగానే దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన సుమంత్‌కు వరంగల్ ఎంజీఎంలో చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమించి శనివారం మృతిచెందారు. కాగా, దాడి ఘటనలో సామ్యేల్, అతనికి సహకరించిన ఏఆర్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్‌ను ఇటీవల పోలీసులు అరెస్టు చేశారు.

ఆస్పత్రిలో బాలింత మృతి

వైద్యుల నిర్లక్ష్యమేనంటూ బంధువుల ఆందోళన

- సంగారెడ్డి వెల్నెస్ ఆస్పత్రిలో ఘటన

నవతెలంగాణ-సంగారెడ్డి



మెరుగైన వైద్య చికిత్స కోసం ఆస్పత్రికి వచ్చిన ఓ బాలింత మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యంతోనే ఆమె మృతి చెందిందంటూ బంధువులు ఆస్పత్రి వద్ద ఆందోళన చేపట్టారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని వెల్నెస్ ఆస్పత్రిలో శనివారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కోహీర్ మండలం మదిరి గ్రామానికి చెందిన మహానందికి జహీరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో ఇటీవల ప్రసవం జరిగింది. అయితే, ఆమెకు అధికంగా రక్తస్రావం కావడంతో శుక్రవారం సంగారెడ్డిలోని వెల్నెస్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఆమెకు చికిత్స చేసిన వైద్యులు.. ఇక ఎలాంటి ఇబ్బందీ లేదని కుటుంబ సభ్యులకు తెలిపారు. కానీ, శనివారం ఉదయం మహానంది మృతిచెందినట్టు వైద్యులు చెప్పారు. దాంతో బంధువులు తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. ఆరోగ్యంగా ఉన్న మహిళ ఎలా చనిపోతుందని ప్రశ్నించారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందిందని ఆరోపించారు. ఆస్పత్రి వద్ద పూలతొట్టీలను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వాగ్వాదం, తోపులాట జరిగింది. బాలింత మరణానికి కారణమైన వైద్యులపై, ఆస్పత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రిని సీజ్ చేయాలని, బాధిత కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఆస్పత్రి ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సంగారెడ్డి రూరల్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



హాజరైన ఇరు రాష్ట్రాల అధికారులు (ఇన్‌సెట్‌లో.. దిగువకు విడుదలవుతున్న నీరు)

బాబ్లీ నుంచి ఔట్‌ఫ్లో అంతంతే..

- 0.6టీఎంసీల నీటి విడుదలకు ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత

నవతెలంగాణ-మెండోరా

సుప్రీంకోర్టు తీర్పులో భాగంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువన మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను శనివారం ఎత్తారు. మార్చి 1న నీటిని బాబ్లీ నుంచి ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి విడుదల చేయాల్సి ఉంటుంది. ఉత్తర్వుల్లో భాగంగా తెలంగాణ సీడబ్ల్యూసీ అధికారులు, మహారాష్ట్ర అధికారుల సమక్షంలో శనివారం బాబ్లీ గేట్లు ఎత్తారు. అయితే ప్రాజెక్టులో నీరు అంతంత మాత్రమే ఉండటంతో ఎస్సారెస్పీకి ఇన్‌ఫ్లో వచ్చి చేరడం తక్కువే. బాబ్లీ ప్రాజెక్టు నుంచి ప్రతీ ఏడాదీ 0.6 టీఎంసీలకు బదులుగా 0.2 టీఎంసీల నీరు మాత్రమే ఎస్సారెస్పీలోకి వస్తోంది. ఈ ఏడాది కూడా తగిన నీరు లేకపోవడంతో పూర్తి స్థాయిలో నీరు చేరే అవకాశం కనిపించడంలేదు. ఈ కార్యక్రమంలో హైదారాబాద్ యూజీడీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఇ.వెంకటేశ్వర్లు, ఎస్సారెస్పీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.చక్రపాణి, ఏఈఈలు కొత్త.రవి, విన్యాస్, సుశాంత్, మహారాష్ట్ర నాందేడ్ డిప్యూటీ ఇంజినీర్ ప్రశాంత్ కదమ్, జూనియర్ ఇంజినీర్ సచిన్ దేవకంబ్లే పాల్గొన్నారు.



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ, పోలీసులు

విద్యుద్ఘాతంతో మహిళ మృతి

- పంట రక్షణకు అమర్చిన తీగలతో ప్రమాదం
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన కామారెడ్డి ఏఎస్పీ

నవతెలంగాణ-కామారెడ్డి(మాచారెడ్డి)

అడవి జంతువుల నుంచి పంటను రక్షించుకునేందుకు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి ఓ మహిళ మృతిచెందిన ఘటన కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం లచ్చపేట గ్రామ శివారులో శనివారం చోటచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గజ్యానాయక్ తండాకు చెందిన లావుడ్యా పోరలి(50) లచ్చపేట శివారులో పంట పొలం వద్ద విద్యుత్ తీగలు తగిలి మృతిచెందింది. అయితే, ఆమె అటువైపు ఎందుకు వెళ్లిందనే వివరాలు తెలియలేదు. పోలీసులు కేసు విచారణ చేపట్టారు. ఘటనా స్థలాన్ని ఏఎస్పీ చైతన్యరెడ్డి, రూరల్ సీఐ రామన్, మాచారెడ్డి ఎస్ఐ అనిల్‌కుమార్ పరిశీలించారు.

అధికార పరిధులు దాటకండి : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : న్యాయస్థానాల అధికారాల పరిధి విషయంలో సుప్రీంకోర్టు మరోమారు కీలక ఆదేశాలు జారీ చేసింది. తామెన్నిసార్లు చెబుతున్నా.. కోర్టులు అధికార పరిధులను దాటుతున్నాయని.. ఇది సరైన విధానం కాదని సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఓ కేసులో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో రూ.5 లక్షలు పరిహారం చెల్లించాలంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అసంతృప్తి వ్యక్తంచేసింది.

FORM - IV

(Rule 8)

Statement about ownership and other particulars about newspaper **NAVATELANGANA SAMAGRA TELUGU DINAPATRIKA.**

1.	Place of publication	: **Hyderabad,** Rangareddy, Khammam, Karimnagar.
2.	Periodicity of its publication	: Daily
3.	Printer's Name Nationality Address	: Nandyala Narsimha Reddy : Indian : M.H.Bhavan, 1st Floor, Plot. No.21/1, Azamabad, Near RTC Kalyana Mandapam, Baghlingampally Hyderabad-500020, Telangana State.
4.	Publisher's Name Nationality Address	: Nandyala Narsimha Reddy : Indian : M.H.Bhavan, 1st Floor, Plot. No.21/1, Azamabad, Near RTC Kalyana Mandapam, Baghlingampally Hyderabad-500020, Telangana State.
5.	Editor's Name Nationality Address	: R. Sudha Bhaskar : Indian : 1-1-549 and 549/1, Flat No. 504, Udaya Aditi Apts, Jawaharnagar, Musheerabad,Hyderabad-500020. Telangana State.
6.	Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding More than one percent of the total capital.	: Navatelangana Printers Pvt Ltd. 1. Mallareddy Sarampally S/o. S. Krishna Reddy # 1-1-2/D/F, Jawahar Nagar, Musheerabad, Hyderabad-500020. 2. Panguluri Prabhakar S/o. P. Krishnaiah, H.No. Flat No. A1901, Block-A, Jayabheri The Summit, Narsingi, VTC: Kokapet, PO: Kokapet, District: K.V. Rangareddy, Telangana-500075. 3. Ramulu Chukka S/o. CH. Narasaiah, # 2-1/73, Near Takie Town Theater, Widia Colony, Sundaraiah Nagar, Miyapur-500049. 4. Nandyala Narsimha Reddy M.H.Bhavan, 1st Floor, Plot. No.21/1, Azamabad, Near RTC Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State. 5. Nagaiah Gollapelli S/o. G. Veeraiah # 1-7-1831/153, Ambedkar Nagar, Balasamudram, Hanamkonda, Warangal-506001.

I, Nandayala Narasimha Reddy hererby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
Nandayala Narasimha Reddy
Publisher

Date: 01-03-2025

'ఎస్‌ఎల్‌బీసీ'పై నిపుణులతో విచారణ జరపాలి

- ప్రమాదానికి బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణం
- ప్రేక్షకపాత్రకే కేంద్రం పరిమితం
- నిధులు తేలేని కేంద్ర మంత్రులు, ఎంపీలు రాజీనామా చేయాలి
- నేటి నుంచి స్థానిక సమస్యలపై పోరుబాట: నల్లగొండలో విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ
- పట్టణంలో కార్యకర్తల ర్యాలీ



నేటి నుంచి పోరుబాట

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలనలో.. అభివృద్ధికి నిధులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జాన్‌వెస్లీ చెప్పారు. క్షేత్రస్థాయిలో స్థానిక సమస్యలపై మార్చి 2 నుంచి 31 వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరుబాట నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో తీవ్ర విషాదం నింపిన ఎస్‌-ఎల్‌బీసీ ఘటనపై పూర్తిస్థాయిలో నిపుణులతో న్యాయ విచారణ జరపాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి శనివారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు నల్లగొండ శివారులో మర్రిగూడ బైపాస్ వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికారు. బైకులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జాన్‌వెస్లీ మాట్లాడారు.

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ వ్యవహారంలో మొండిగా వ్యవహరించి ప్రమాదానికి కారణమయ్యాయని జాన్‌వెస్లీ చెప్పారు. అక్కడ పొట్ట చేత పట్టుకుని వచ్చిన కూలీలకు మూడు నెలలుగా వేతనాలు కూడా ఇవ్వలేదని రైతు కూలి సంఘం నాయకులు తమ దృష్టికి తీసుకొచ్చి ఆందోళన వ్యక్తం చేసినట్టు చెప్పారు. టన్నెల్‌లో ఇంత ప్రమాదం జరిగినా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధుల కేటాయింపులు చేయకుండా పూర్తిగా విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రాష్ట్రానికి పైసా కూడా కేటాయించకపోవడంపై బాధ్యత వహించి కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో దళితులకు పదిహేను శాతం కేటాయించాల్సి ఉండగా ఏడు శాతం మాత్రమే కేటాయించారని, జనాభాలో 50 శాతం ఉన్న బీసీల ఊసే లేదని, దేశం మొత్తంలో మైనార్టీలకు మూడున్నర కోట్లు మాత్రమే కేటాయించారని వివరించారు. రాష్ట్ర ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పేదల ఇండ్లకు నిధులు కేటాయించబోమని చెప్పడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 14 మాసాలు అవుతున్నా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, లేని పక్షంలో ప్రజల పక్షాన ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు.

హామీలను అమలు చేయాలి
జూలకంటి రంగారెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర విభజన చట్టం మార్గదర్శకాలు అమలు కావడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పనులను కూడా పక్కన పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మిర్చి రైతుల గోడు ప్రభుత్వానికి పట్టడం లేదని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, సయ్యద్ హషం, లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, వీరేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



'మూసీ'పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మూసీ పునర్జీవం, సుందరీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమంపై అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య ప్రభుత్వాన్ని కోరారు. మూసీ శుద్ధీకరణ, ప్రక్షాళనపై డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయాలని డిమాండ్ చేశారు. యాదాద్రిభువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలోని ఎస్‌ఆర్‌ఎస్ గార్డెన్‌లో శనివారం సీపీఐ(ఎం) జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మూసీ ప్రక్షాళన అంశాన్ని సీపీఐ(ఎం) స్వాగతిస్తుందన్నారు. అయితే, మూసీని ఆధారం చేసుకుని ఇరువైపులా జీవిస్తున్న పేద, మధ్యతరగతి ప్రజల నివాస ప్రాంతాలను కూల్చడం సరైనది కాదన్నారు. మూసీ కాలుష్యం నివారణకు సమగ్రమైన సర్వే చేసి.. అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ.. పోచంపల్లి ప్రాంతం మొత్తంగా మూసీ ప్రాజెక్టు ఆధారంగా రైతులు పంటలను సాగు చేస్తూ జీవిస్తున్నారని చెప్పారు. మూసీ శుద్ధీకరణకు అవసరమైన చోట ఈటీపీలు, ఎస్టీపీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రక్షాళన కోసం రానున్న కాలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జెల్లెల పెంటయ్య పాల్గొన్నారు.

నిర్మాణ కార్మికులకు పరిహారం చెల్లించాలి : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : దేశరాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్), ఢిల్లీల్లో అమలు చేస్తున్న జీఆర్‌ఏపీ చర్యలతో ప్రభావితమయ్యే నిర్మాణ రంగ కార్మికులకు హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ ప్రభుత్వాలు తప్పనిసరిగా పరిహారం చెల్లించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీనిపై నిర్దిష్టమైన కోర్టు ఆదేశాలు లేకపోయినా పరిహారం చెల్లించాలని పేర్కొంది. లేబర్ సెస్ ద్వారా సేకరిస్తున్న నిధులను ఉపయోగించి కార్మికులకు పరిహారం ఇవ్వాలని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం తెలిపింది. గాలి నాణ్యత మెరుగుపర్చడానికి గ్రాడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జీఆర్‌ఏపీ)ను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. '2024, 2025 సంవత్సరాలకు సంబంధించి, పరిహారం చెల్లించాలని మేము ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసాము. జీఆర్‌ఏపీ చర్యల అమలు కారణంగా నిర్మాణ కార్యకలాపాలు ఆపివేసిన ప్రతిసారీ 2021 నవంబర్ 24న ఇదే కోర్టు జారీ చేసిన ఆదేశాల ప్రకారం బాధిత కార్మికులకు పరిహారం చెల్లించాలని మేము స్పష్టం చేస్తున్నాము' అని ధర్మాసనం పేర్కొంది.



సీపీఐ(ఎం) మహారాష్ట్ర రాష్ట్ర కార్యదర్శిగా అజిత్ నవాలే

- 50 మందితో రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక
- 15 మందితో రాష్ట్ర కార్యదర్శివర్గం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సీపీఐ(ఎం) మహారాష్ట్ర రాష్ట్ర కార్యదర్శిగా అజిత్ నవాలే ఎన్నికయ్యారు. 50 మందితో రాష్ట్ర నూతన కమిటీ ఎన్నికైంది. ఇందులో 15 మందితో రాష్ట్ర కార్యదర్శి వర్గం ఎన్నికయింది. మహారాష్ట్రలోని పర్భాని జిల్లా సేలు నగరంలో మూడ్రోజుల పాటు జరిగిన సీపీఐ(ఎం) మహారాష్ట్ర 24వ రాష్ట్ర మహాసభ శనివారం ముగిసింది. ఈ మహాసభకు సీపీఐ(ఎం) సమన్వయకర్త ప్రకాశ్ కరత్, పొలిట్ బ్యూరో సభ్యులు నీలోత్పల్ బసు, అశోక్ దావలే, కేంద్ర కమిటీ సభ్యురాలు మరియం దావలే తదితరులు హాజరయ్యారు. సీపీఐ(ఎం) మహారాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఉదయ్ నార్కర్ రాజకీయ, నిర్మాణ నివేదికను ప్రవేశపెట్టారు. ఈ నివేదికపై వివిధ జిల్లాలు, రంగాల వారీ ప్రతినిధులు చర్చించారు. అనంతరం మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. నూతన రాష్ట్ర కమిటీని మహాసభ ఎన్నుకుంది. రాష్ట్ర కార్యదర్శిగా అజిత్ నవాలే ఎన్నికయ్యారు. 50 మందితో రాష్ట్ర నూతన కమిటీ, 15 మందితో రాష్ట్ర కార్యదర్శి వర్గం ఎన్నికైంది. పార్టీ క్షేత్రస్థాయి బలోపేతం, బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా సమస్యలపై పోరాటాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిస్తూ ముగిసింది.

బీజేపీని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే, హిందూత్వ భావజాలానికి వ్యతిరేకంగా పోరాటంతో సహా ప్రజా, వర్గ పోరాటాలను బలోపేతం చేయాలని ప్రకాశ్ కరత్ పిలుపునిచ్చారు. అలాగే లౌకిక శక్తులన్నీ మరింత ఐక్యం కావాలన్నారు.

జెలెన్‌స్కీ ఓ మూర్ఖుడు
చేయి చేసుకోకుండా ట్రంప్ సంయమనం పాటించారు : రష్యా వ్యాఖ్యలు



మాస్కో : వైట్‌హౌస్‌లో ఘర్షణ పడుతున్న సమయంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీపై చేయి చేసుకోకుండా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంయమనం పాటించారని రష్యా వ్యాఖ్యానించింది. జెలెన్‌స్కీ ఒక మూర్ఖుడని విమర్శించింది. జెలెన్‌స్కీ అమెరికా పర్యటన పూర్తిగా విఫలమైందని, ఇది పూర్తిగా రాజకీయ, దౌత్య వైఫల్యమేనని రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మరియా జకిరోవా వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్‌లో రష్యా లక్ష్యాలు మారలేదని చెప్పారు.ఈ మేరకు జకరోవా టెలిగ్రామ్‌లో పోస్టు పెట్టారు. 2022లో ఉక్రెయిన్‌పై దాడి జరిగినపుడు ఎలాంటి మద్దతు లేకుండా తాము ఒంటరైపోయామని వైట్‌హౌస్‌లో జెలెన్‌స్కీ చెప్పడం ఆయన అబద్ధాల్లో కెల్లా అతిపెద్ద అబద్ధమని ఆమె పేర్కొన్నారు. మూర్ఖుడైన జెలెన్‌స్కీని తన్నకుండా ట్రంప్, వాన్స్‌లు ఎలా సంయమనం పాటించారో చూస్తే ఆశ్చర్యమనిపిస్తుందని జకరోవా తన పోస్టులో పేర్కొన్నారు. తనకు అన్నం పెట్టిన చేయినే కీవ్ నేత కొరికాడని ఆమె విమర్శించారు. ప్రతి ఒక్కరితోనూ ఆయన వ్యవహార శైలి అలానే వుంటుందని ఆమె పేర్కొన్నారు. 'దురుసుగా వుండే పంది'తో జెలెన్‌స్కీని పోలుస్తూ రష్యా భద్రతా మండలి డిప్యూటీ హెడ్ దిమిత్రి మెద్వెదెవ్ వ్యాఖ్యలు చేశారు. ఓవల్ హౌస్‌లో ఆయనకు మంచి శాస్తి జరిగిందన్నారు. ఇరువురు నేతల మధ్య జరిగిన ఘర్షణ చారిత్రకమని రష్యా డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ అధినేత కిరిలల్ దిమిత్రివ్ వ్యాఖ్యానించారు.

ప్రకృతి పులకింత



గ్రేహెడెడ్ స్వాంపెయిన్ పక్షులు

గ్రేహెడెడ్ స్వాంపెయిన్ పక్షులు వీటిని కుటుంబ పక్షులు అని కూడా అంటారు. ఇవి ఎక్కడ ఉన్నా మూడు, నాలుగు కలిసి గుంపుగా ఉంటాయి. పిల్లలతో కలిసి ఓ కుటుంబంగా ఆడ, మగ పక్షులు జీవిస్తాయి. ఆసియా ఖండంలోనే ఈ పక్షులు అరుదుగా ఉన్నాయి. ఇవి కాక కింగ్‌ఫిషర్ (వడ్రంగి పిట్టలు), పలు రకాల గద్దలు అనేకం ఇక్కడ ఉన్నాయి. అంతరిస్తున్న అనేక జీవులను ఈ అడవిలో ట్రెక్కింగ్ చేస్తూ మనం చూడొచ్చు.

(మొదటి పేజీ తరువాయి)

పక్షులు, వాటి నేపథ్యం ఏంటో 'నవతెలంగాణ' పాఠకుల కోసం వన్యప్రాణి నిపుణులు నవీన్ బాల, సుజిత్, ప్రదీప్, శశాంక్, ప్రణయ్, బయాలజిస్ట్ నితిన్, ఎఫ్ఆర్వో ఉమ, డీఆర్వో సురేష్‌కుమార్, గైడ్ శివకృష్ణ నవీన్, సుమన్ తదితరులు వివరించారు.

దేశదేశాల నుంచి వలస పక్షులు

కనకగిరి అడవులకు దేశదేశాల నుంచి పక్షులు వలస వస్తున్నాయి. ఇక్కడ అవి జీవించేందుకు అనువైన వాతావరణం ఉండటంతో వచ్చినవి తిరిగి వెళ్లడం లేదు. మధ్య ఆసియా, రష్యా నుంచి కొన్ని పక్షులు ఇక్కడికి వచ్చాయి. పెనుబల్లి మండలం పులిగుండాల నుంచి చంద్రుగొండ మండలంలోని కనకగిరి గుట్టలు, పాలకొయ్యలొద్ది తదితర ప్రాంతాల్లో ఇవి సంచరిస్తున్నాయి. నేపాల్, ఆసియా ప్రాంతాల్లో సంచరించే ఎర్రమూతి రామచిలుక ఈ ప్రాంతానికి వలస వచ్చినట్టు వన్యప్రాణి నిపుణులు తెలిపారు. పెయింటెడ్ స్పర్‌పోల్ పక్షులు (ఆడ, మగ) ఇక్కడ సంచరిస్తున్నాయి. ప్రేమపక్షులు, గ్రే హెడెడ్ స్వం పెయిన్ పక్షులు (కుటుంబ పక్షులు), క్రెస్టెడ్ హవాక్ ఈగల్, కోకిల మాదిరిగా ఉండే సర్పెంట్ ఈగల్, ఇండియన్ ప్యారడైజ్ ఫ్లై క్యాచర్ పక్షులు, వం ల బా ర్ ట్రోగాన్ పక్షులు, మ్యాంగ్రోవి బ్లూ ఫ్లైక్యాచర్ పక్షులు ఓ ఐదారు ఇక్కడ తిరుగుతున్నాయి. బెట్టు ఉడుత, పూనుగు పిల్లి, ఆసియా పామ్ సివెట్, 14 చీతలు, 10 ఎలుగుబంట్లు, దుప్పులు, అడవి దున్నలు, రకరకాల తోడేళ్ల తదితర జంతువులను సైతం నిపుణులు గుర్తించారు. వీటితోపాటు పలు రకాల చేపలు, నక్షత్రాల తాబేళ్లు సైతం కెమెరాలకు చిక్కాయి. అంతరిస్తున్న ఈ పక్షి, జంతుజాలాన్ని అడవిలో ట్రెక్కింగ్ చేస్తూ చూడవచ్చు. ప్రతియేటా అక్టోబర్ నుంచి జనవరి వరకు వీటిని చూసేందుకు అనువైన కాలం. ఉదయాన్నే వెళ్తే ప్రస్తుత సమయంలోనూ వీటిని వీక్షించొచ్చు. ఖమ్మం నుంచి 50 కి.మీ దూరంలో ఈ కనకగిరి అడవులు కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండల సరిహద్దుల్లో ఉన్నాయి.



టికెల్స్ బ్లూ ఫ్లై క్యాచర్ బర్డ్

ఆసియా ఖండంలోనే అత్యంత అరుదుగా ఉన్నది టికెల్స్ బ్లూ ఫ్లై క్యాచర్ బర్డ్. ఈ పక్షులు ఓ ఐదారు కనకగిరి అడవుల్లో వన్యప్రాణి నిపుణుల కెమెరాలకు చిక్కాయి. చూడ్డానికి ఎంతో అందంగా నీలివర్ణంలో మిరుమిట్లు గొల్పుతూ ఉండే ఈ పక్షి.. కీటకాలను తిని జీవిస్తుంది. ఇక్కడి అడవుల్లో ఇవి జీవించడానికి అనువైన వనరులు ఉన్నట్లు వైల్డ్‌లైఫ్ నిపుణులు గుర్తించారు.

ఇండియన్ ప్యారడైజ్ ఫ్లైక్యాచర్

ఆసియాకు చెందిన ఇండియన్ ప్యారడైజ్ ఫ్లైక్యాచర్ అంతరిస్తున్న పక్షుల జాబితాలో ఉంది. ఇది భారత ఉపఖండం, మధ్య ఆసియా, మయన్మార్‌కు చెందినదిగా గుర్తించారు. పొడవాటి తోకఈకలు ఉండే ఈ పక్షి ఎంతో అందంగా ఉంటుంది. మగ పక్షులు నల్లటి తలతో పొట్టి తోక కలిగి ఉంటాయి. దట్టంగా ఉండే చెట్ల మధ్య ఇవి ఎక్కువగా కనిపిస్తాయి.

ఎర్రమూతి రామచిలుకలు

ఇవి సాధారణ రామచిలుకల కంటే కూడా అందంగా ఉంటాయి. వీటి తలభాగం మొత్తం పూర్తిగా ఎర్రగా చూడటానికి ఆకర్షణీయంగా ఉంటుంది. నేపాల్ నుంచి ఈ పక్షి కనకగిరి అడవులకు వలస వచ్చింది.

మధ్యప్రదేశ్ పక్షుల మార్కెట్‌లో బర్డ్ ఫ్లూ !

- అప్రమత్తంగా వుండి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు




న్యూఢిల్లీ : మధ్యప్రదేశ్‌లోని చింద్వారాలో ఈ ఏడాది జనవరి 31న పక్షుల మార్కెట్‌లో, అలాగే మూడు పెంపుడు పిల్లుల్లో ఏవియన్ ఇన్‌ఫ్లూయంజా (హెచ్5ఎన్1) కనుగొన్నట్లు ఆరోగ్య మంత్రిత్వశాఖ శుక్రవారం నిర్ధారించింది. వెంటనే ఆ పిల్లులపై, పక్షుల మార్కెట్‌పై చర్యలు తీసుకున్నామని, కేంద్ర పశు సంవర్ధక శాఖ జారీ చేసిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం నియంత్రణా చర్యలు చేపట్టాల్సిందిగా మధ్య ప్రదేశ్ రాష్ట్రాన్ని కోరింది. మార్కెట్‌లోని పక్షులన్నింటినీ చంపేశారని, 21రోజుల పాటు మార్కెట్‌ను మూసివేశారని కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది.

ఆ మార్కెట్‌లో పనిచేసే వారి నుండి నమూనాలు తీసుకుని పరీక్షలకు పంపామని అన్నీ నెగిటివ్ వచ్చాయని తెలిపింది. ఇతర అవసరమైన ప్రజారోగ్య చర్యలన్నీ తీసుకుంటున్నట్లు తెలిపింది. బర్డ్ ఫ్లూగా పిలిచే ఈ వైరల్ వ్యాధి ప్రాథమికంగా కోళ్ళను దెబ్బ తీస్తుంది. అప్పుడప్పుడూ మానవులు, పందులతో సహా క్షీరదాలకు కూడా సోకే అవకాశముందని పేర్కొంది. ప్రధానంగా పక్షుల్లో కనిపించే ఈ వ్యాధి తరచుగా వలస వచ్చే వన్యప్రాణుల ద్వారా కూడా సంక్రమించే అవకాశం వుంది. భారత్‌లో కొన్ని ప్రాంతాల్లో ఈ వైరస్ బయటపడడంతో అవసరమైన అన్ని నిఘా చర్యలు తీసుకోవాల్సిందిగా, కోళ్ళ ఫారాల్లో బయో సెక్యూరిటీ ప్రొటోకాల్స్ (జీవ భద్రతా ప్రమాణాలను)ను పెంచాల్సిందిగా అన్ని రాష్ట్రాలను కేంద్రం కోరింది.

బీసీఐ చైర్మెన్‌గా మనన్ కుమార్ మిశ్రా ఏడోసారి ఎన్నిక

న్యూఢిల్లీ : బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) చైర్మెన్‌గా సీనియర్ న్యాయవాది మనన్ కుమార్ మిశ్రా తిరిగి ఎన్నికయ్యారు. దీంతో వరుసగా ఆయన ఏడవసారి ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు బీసీఐ ఒక ప్రకటన విడుదల చేసింది. మిశ్రా బీజేపీ పార్లమెంట్ సభ్యులు కూడా. కాగా తనపై నమ్మకం వుంచిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. న్యాయవాదుల సంక్షేమానికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే న్యాయవాదుల సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. స్వతంత్ర బార్ కౌన్సిల్ ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. కౌన్సిల్ స్వేచ్ఛా, స్వయంప్రతిపత్తి విషయంలో రాజీ పడకూడదన్నారు. అదే సమయంలో యువ లాయర్లకు న్యాయవాదుల చట్టం పరిధిలో సంక్షేమ చర్యలు, శిక్షణా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం వుందన్నారు. బీసీఐ వైస్‌చైర్మెన్ ఎన్నిక ఆదివారం జరగాల్సి వుంది.

ఎస్‌సీ కమిషన్‌లో ఖాళీల భర్తీపై నిర్లక్ష్యం
రాహుల్ గాంధీ విమర్శ



న్యూఢిల్లీ : షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్‌ను కేంద్రం ఉద్దేశ్యపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. బీజేపీ ప్రభుత్వ దళిత వ్యతిరేక మనస్తత్వానికి ఇదొక రుజువు అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. దళితుల హక్కులను పరిరక్షించే ఎస్‌సీ కమిషన్‌లో రెండు కీలకమైన పదవులు ఖాళీగా వున్నాయని, గతేడాదిగా వీటిని భర్తీ చేయలేదని పేర్కొన్నారు. రాజ్యాంగ సంస్థ అయిన ఈ కమిషన్‌ను ఇలా బలహీనపరచడమంటే దళితుల సామాజిక హక్కులపై, రాజ్యాంగ వ్యవస్థపై నేరుగా దాడి చేయడమేనని విమర్శించారు. సాధ్యమైనంత త్వరగా కమిషన్‌లోని అన్ని ఖాళీలను భర్తీ చేయాలని ఆయన ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతమున్న కమిషన్ ఏడవది, దీన్ని గతేడాది మార్చి 9న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేశారు. ఛైర్‌పర్సన్‌ను, ఇద్దరు సభ్యులను నియమించారు. ఇతర సభ్యులను లేదా ఉపాధ్యక్షుడిని ఇంతవరకు నియమించలేదు. రాజ్యాంగం ప్రకారం కమిషన్‌కు ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్, ముగ్గురు సభ్యులు వుండాలి. కాగా దీనిపై స్పందించాల్సింది కమిషన్ కాదని కమిషన్ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు.

జనం బాధలు చెప్పేదే ప్రజా కవిత్వం
జాతీయ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జనం బాధలను వ్యంగ్యంగా, ధిక్కార స్వరంతో చెప్పేదే ప్రజా కవిత్వమని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ అన్నారు. యువ కవి విష్ణుప్రసాద్ రాసిన "తెగ మురిసే మేక" సంకలనాన్ని గురువారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో కండ్ల ముందు అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నా మనకెందుకులే అనే ధోరణి ప్రజల్లో ఎక్కువైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది సమాజానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు. విష్ణుప్రసాద్ తన కవితా సంకలనంలో సమకాలీన సమస్యలు, ప్రజల బాధలకు అక్షర రూపం ఇచ్చారని కొనియాడారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ మాట్లాడుతూ సాధారణ జర్నలిస్టుగా రెండు దశాబ్దాల ప్రయాణంలో ఎదురైన అనుభవాలను రంగరించి విష్ణుప్రసాద్ ఈ సంకలనాన్ని తెచ్చారని అన్నారు. పుస్తకం ఆద్యంతం పాలకుల తీరును ఎండగట్టారని తెలిపారు. రాజకీయ కసాయిల చేతిలో ప్రజలు బలి కాకూడదనే ఈ టైటిల్‌ను ఎంచుకున్నారని అభిప్రాయపడ్డారు. నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ ఎడిటర్ ఆనందాచారి మాట్లాడుతూ జర్నలిస్టుగా వ్యక్తీకరించలేని సమస్యలను ఈ సంకలనంలో విష్ణు అక్షరీకరించారని అన్నారు. వంద తుపాకులు ఎక్కుపెట్టినా తాను భయపడననీ, ఒక్క అక్షరానికి భయపడుతానని అమెరికా మాజీ అధ్యక్షులు అబ్రహం లింకన్ చెప్పారని పేర్కొంటూ.. పుస్తకం ప్రాముఖ్యతను గుర్తు చేశారు. కవిని ఒక ప్రాంతానికి పరిమితం చేయడం సరికాదనీ, విశాల దృష్టి కోణంలో చూడాలని అన్నారు.

"తెగ మురిసే మేక" సంకలనం అందుకు ప్రతీక

సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ జనం భాషలో జనం బాధలను రాయడం గొప్ప విషయమన్నారు. హైదరాబాద్ నగరంలో ఫార్మా పొల్యూషన్‌తో పాటు అనేక సమస్యలున్నాయనీ, కవులు, రచయితలు వాటిని తమ రచనల ద్వారా ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. మేధావులు మౌనంగా ఉంటే ఆ సమాజం వెనక్కి నడుస్తుందని అభిప్రాయపడ్డారు. పుస్తకం కవర్ పేజీ రూపకర్త కేఎస్. భాస్కర్‌ను సుద్దాల అశోక్‌తేజ ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు సమన్వయ కర్తగా వ్యవహరించిన ఈ సమావేశానికి నవతెలంగాణ జీఎం పి.నరేందర్‌రెడ్డి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ.శ్రీధర్‌రెడ్డి, సామాన్యశాస్త్రం వ్యవస్థాపకులు కందుకూరి రమేష్‌బాబు, యువ కవి నరేష్‌కుమార్ సూఫీ, డీటీఎఫ్. జాతీయ కార్యదర్శి పి.శంకర్, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందె భాస్కర్ పాల్గొన్నారు.



భాషాధిపత్యం

భిన్నమైన సాంస్కృతిక వైవిధ్యాలను గుర్తించ నిరాకరిస్తూ భాషాధిపత్యాన్ని కొనసాగించాలనుకోవడం సరైనది కాదు. అందుకు ప్రతిఘటన కూడా ఎదుర్కోవాల్సి వస్తుంది. వైవిధ్యతలను వైరుధ్యాలుగా చేసి, వైషమ్యాలను పెంచే ప్రయత్నం వ్యతిరేకించాల్సిన అంశం. భాషలు ఎన్నయినా నేర్చుకోవచ్చు, వారివారి ఇష్టాలను బట్టి. ఒక భాషను ఇంకోభాషకు ప్రతిగా నిలపడం సరికాదు. భాషను కూడా మతతత్వానికి, ఆధిపత్యానికి ఉపయోగించుకుని మనుషుల మధ్య, ప్రాంతాల మధ్య విభజన తీసుకువచ్చి రాజకీయ ప్రయోజ నాలను పొందాలనే ప్రయత్నాల్ని తిప్పికొట్టాల్సిందే. రాష్ట్రాల హక్కులను, సమాఖ్య విధానాలను గౌరవించి సమైక్యంగా ముందుకుపోవాలి.

భాష అనేది ఆయా సమూహాల సాంస్కృతిక అభివ్యక్తి. ప్రజల సంస్కృతి, సంస్కారం వ్యక్తమయ్యేది వారి మాతృభాషలోనే. జనుల హృదయావిష్కరణ జరిగేది వారి భాషలోనే. వారి బాధ, దు:ఖం, వేదన, సంతోషం, ఆనందం, ప్రేమ, అన్నింటికీ మాతృభాషే వాహకం. అందుకే మాతృభాషల ప్రాధాన్యతను ఎవరూ కాదనలేరు. మనదేశం, వేలాది భిన్నభాషల, సంస్కృతుల సమ్మేళనం. భిన్నత్వంలో ఏకత్వం లాంటి ఈ జాతి జీవనాడిపై ప్రతిసారీ దాడి జరుగుతూనే ఉంది. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీష్‌వాళ్లు మనల్ని ఆక్రమించాక మన సంస్కృతిలోకి భాష ద్వారా కూడా చొరపడే ప్రయత్నం చేశారు. మన విద్యావిధానానికి రూపకల్పన చేసిన మెకాలె, రక్తంలో భారతీ యులుగా, ఆలోచనలో ఆంగ్లేయులుగా ఉండేట్టు విద్యను తీర్చిదిద్దారు. వారి ఆలోచనలకు అనుకూలంగా సేవ కులుగా కొనసాగాము.ఆ తర్వాత ప్రపంచీకరణ పేరుతో వచ్చిన మార్కెట్ విస్తరణ, మన సాంస్కృతిక మూలాలపైనే కేంద్రీకరించాయి. ఆంగ్లభాషే జీవన భాషగా, జీవనోపాధిగా నిర్మించబడింది. ఏకరూప సంస్కృతిని తీసుకువచ్చే ప్రయత్నం జరిగింది. ఇప్పుడు మితవాద మతతత్వ శక్తులు సాంస్కృతిక వైవిధ్యతపై తీవ్రంగా దాడి ఎక్కుపెట్టారు. ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే ఎన్నిక, ఒకే పన్ను, ఒకే దేవుడు, ఒకే మతం, ఒకే నాయకుడు...ఇలా ఒకే సంస్కృతిగా మార్చాలన్న ప్రయత్నంలో భాగంగానే నూతన విద్యావిధానాన్ని (2020) తీసుకువచ్చారు. గత కొన్ని సంవత్సరాల నుండి భాషాపరమైన ఆధిపత్యం కోసం పనిచేస్తున్నారు. అందులో భాగంగా హిందీ భాషను, ఇతర ప్రాంతీయ, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలపై రుద్దే చర్యలకు త్రిభాషా సూత్రం ఆధారంగా పాల్పడుతున్నారు.

దీన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ మూడో భాషగా హిందీని అంగీ కరించబోమని, మరో భాషా యుద్ధానికి సిద్ధమని, బలవంతంగా హిందీని రుద్దటాన్ని అనుమతించబోమని స్పష్టం చేశారు. అయితే నూతన విద్యావిధానంలో అనేక అంశాలూ అంగీకరించలేమని కూడా తేల్చి చెప్పారు. విద్య ఉమ్మడి జాబితాలోనిదని రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ఇందుకు ప్రతిగా కేంద్రం, ఎన్.ఈ.పి.ని, త్రిభాషా సూత్రం అమలుచేయని యెడల సర్వశిక్షా అభియాన్ నిధులు విడుదల చేయ బోమని నిధులు నిలిపివేసింది. ఇది రాజ్యాంగ సమాఖ్య సూత్రాలకు విరుద్ధమని నిరసనలు మొదలయ్యాయి. తమిళనాడులోని బీజేపీ నేత, నటి రంజనా నాచియార్ ఈపాలసీని వ్యతిరేకిస్తూ ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. మూడు భాషలను విద్యార్థులపై రుద్దడం చాలా తప్పనీ ఆమె తెలిపారు. హిందీ అధికారభాషే కానీ, జాతీయ భాష కాదని ఆమధ్య తమిళనటుడూ ఓ ప్రకటన చేశాడు. హిందీభాష గురించి, దాని అమలు గురించీ ఇంత వివాదం జరుగుతున్నా అసలు ప్రభుత్వ పాలన, ఇతర వ్యవహారాలన్నీ, రాష్ట్రాల్లో, కేంద్రంలో ఆంగ్లభాషలోనే సాగటం మనం చూస్తున్నాము. హిందీ ప్రాంతాల్లో హిందీ, ఆంగ్లభాషలే పాఠశాలల్లో బోధిస్తున్నారు. త్రిభాష సూత్రమేదీ అక్కడ పూర్తిగా అమలు కావడం లేదు. నేటి బోధనా ప్రమాణాలను పరిశీలిస్తే అన్ని భాషల నిబంధన ఏ భాషా సరిగా నేర్వలేని స్థితికి చేరింది.

2011 జనాభా లెక్కల ప్రకారం షెడ్యూలు ప్రాంతాల్లో 22భాషలు ఉండగా వాటిలో 17భాషలు తిరోగమన బాట పట్టాయని, మాట్లాడే వారు తగ్గిపోతున్నారని, హిందీ, బెంగాలీ తర్వాత మూడవ స్థానంలో ఉన్న తెలుగు కూడా నాల్గవ స్థానానికి పడిపోయిందని పరిశోధకులు చెబుతున్నారు. మనదేశంలో సగటున రెండు నెలలకు ఒక భాష కను మరుగైపోతోందనీ గత యాభై ఏండ్లలో 283 భాషలు అదృశ్యమయ్యాయని వారు వివరిస్తున్నారు. ఉత్తర భారతంలో వందేండ్లలో 25 భాషలు కనుమరుగయ్యాయి. అందుకే తమిళనాడు ముఖ్యమంత్రి కూడా ఇదే వివరిస్తు న్నారు. హిందీని ఆధిపత్యంలోకి తీసుకువచ్చి, ఉత్తర భారతంలోని అనేక భాషలు-భోజ్‌పురి-మైథిలీ, అవథీ, బ్రజ్, బుందేలీ, గర్వాల్, కుమావోని, మాగాహి, మార్వారీ, మాల్వీ, ఛత్తీస్‌గఢీ, సంథాల, ముండారీ మొదలైన భాషల న్నింటినీ మింగేశారు. యూపీ, బీహార్ హిందీ 'హార్ట్‌ల్యాండ్స్' కాదు. వారి నిజమైన భాషలు అవశేషాలుగా మిగిలా యని, భాషా అస్తిత్వాన్ని గుర్తు చేస్తున్నారు. తమభాషను కోల్పోయిన జాతి సజీవ సంస్కృతినీ కోల్పోతుంది.

భిన్నమైన సాంస్కృతిక వైవిధ్యాలను గుర్తించ నిరాకరిస్తూ భాషాధిపత్యాన్ని కొనసాగించాలనుకోవడం సరైనది కాదు. అందుకు ప్రతిఘటన కూడా ఎదుర్కోవాల్సి వస్తుంది. వైవిధ్యతలను వైరుధ్యాలుగా చేసి, వైషమ్యాలను పెంచే ప్రయత్నం వ్యతిరేకించాల్సిన అంశం. భాషలు ఎన్నయినా నేర్చుకోవచ్చు, వారివారి ఇష్టాలను బట్టి. ఒక భాషను ఇంకోభాషకు ప్రతిగా నిలపడం సరికాదు. భాషను కూడా మతతత్వానికి, ఆధిపత్యానికి ఉపయోగించుకుని మనుషుల మధ్య, ప్రాంతాల మధ్య విభజన తీసుకువచ్చి రాజకీయ ప్రయోజనాలను పొందాలనే ప్రయత్నాల్ని తిప్పికొట్టాల్సిందే. రాష్ట్రాల హక్కులను, సమాఖ్య విధానాలను గౌరవించి సమైక్యంగా ముందుకుపోవాలి.

సంపాదకీయం

దక్షిణాది మెడపై సీట్ల కోత కత్తి


తెలకపల్లి రవి

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన సరికొత్త ఆందోళనలకు దారితీస్తున్నది. రాజ్యాంగ బద్ధంగా జరగాల్సిన ఈ పునర్విభజన రాజకీయ విభజనగా మారడం ప్రధాని నరేంద్రమోడీ, బీజేపీ ప్రభుత్వాల పుణ్యమే. దేశ భవిష్యత్తుకూ రాజకీయ గమనానికి సంబంధించిన కీలకాంశాలపై కూడా పారదర్శకంగా, సమగ్రంగా చర్చ లేకుండా ఏకపక్ష నిర్ణయాలు రుద్దడం కేంద్ర ప్రభుత్వానికి పరిపాటిగా మారింది. ప్రతి అడుగులోనూ స్వప్రయోజనాల కోసం ప్రజాస్వామిక పద్ధతులకు తిలోదకాలిచ్చి అంతా గుప్పిట్లోకి తీసుకోవడం సర్కారు విధానంగా వుంది. రాష్ట్రాల హక్కులపై దాడి చేయడం, అంతకంతకూ అధ్యక్షతరహాను తలపించే విధంగా కేంద్రీకృత పెత్తనానికి దారితీయడం దీని లక్షణంగా వుంది. అదే సమయంలో అంతా రాజ్యాంగబద్ధంగా పద్ధతి ప్రకారమే జరుగుతున్నట్టు నమ్మించడానికి చాలా ప్రయత్నాలు జరుగుతుంటాయి. నియోజకవర్గాల పునర్విభజన కూడా ఈ వలయంలో చిక్కి సరికొత్త సవాళ్లకు దారితీస్తున్నది. రాజ్యాంగం అధికరణం ప్రకారం జనాభా లెక్కల తర్వాత జరగాల్సిన పునర్విభజన అనేక కారణాల వల్ల సందేహాస్పదమై పోయింది. దక్షిణాది రాష్ట్రాల స్థానాల సంఖ్య తగ్గిపోతుందనీ, ఒకవేళ పెంచినా వాటి వాటాగా రావలసిన పెరుగుదల రాదనీ ఈ ముఖ్య మంత్రులు విమర్శ చేస్తున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మార్చి 5న దీనిపై ఒక అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. దానిపై హోంమంత్రి అమిత్ షా ఎవరి సీట్లు తగ్గబోవని ప్రకటించారు. అయితే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ హామీని విశ్వసించడానికి నిరాకరిస్తూ అసలు పునర్విభజన ఏ ప్రాతిపదికపై జరుగుతుందో చెప్పాలని గట్టిగా కోరారు. ఇది దక్షిణాదిపై బీజేపీ కేంద్ర ప్రభుత్వ రాజకీయ కుట్రగా ఆరో పించారు కూడా. కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా అమిత్ షా హామీలను నమ్మలేమని వ్యాఖ్యానించారు. దక్షిణాది రాష్ట్రాల నోరు నొక్కేందుకు పునర్విభజన అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారని ఆయన ఆరోపించారు.కేంద్రానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే ఈ పునర్విభజన ఏ ప్రాతిపదికన జరుగుతుంది? ఇప్పుడున్న సీట్లు ప్రస్తుత జనాభా ప్రకారమే ఉంటాయా? అని ఆయన ప్రశ్నించారు. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ కూడా కేంద్రం అందరితో చర్చించి అడుగు వేయాలనీ, సందేహాలు తొలగించాలని వ్యాఖ్యానించారు. అయితే జమిలి ఎన్నికల బిల్లుతో సహా తను అనుకున్నవే చేసుకుపోయే మోడీ-షా ద్వయం తీరు తెలిసిందే గనక ప్రతిపక్షాలు తేలిగ్గా ఊరుకోవడానికి సిద్ధంగా లేవు.

జనాభా సమస్య నేపథ్యం

సార్వత్రిక వయోజన ఓటింగు ప్రాతిపదికన నడిచే ప్రజాస్వామ్యం భారత రాజ్యాంగానికి పునాదిగా ఉంది. అందుకు అనుగుణంగానే రాజ్యాంగం 82వ అధికరణం ప్రకారం ప్రతి పదేళ్లకు ఒకసారి జనాభా లె క్కలు తీయడం, మార్పులు చేర్పులను బట్టి చట్టసభల నియోజకవర్గాల సంఖ్యలో సవరణలు చేయడం జరగాల్సి ఉంటుంది. ఎందుకంటే జనాభా అధికంగా ఉన్నా, తక్కువగా ఉన్నా అన్ని రాష్ట్రాల్లోనూ ఓటుకు ఒకే విలువ ఉండాలి.ఇతర ప్రభావాలున్నా 1976 వరకూ అలా జరిగింది. ఎమర్జెన్సీలో తెచ్చిన 42వ రాజ్యాంగ సవరణలో నియోజకవర్గాల పునర్విభజన స్తంభింప చేశారు. ఆ సమయంలోనే జనాభా నియంత్రణపై ప్రత్యేక కేంద్రీకరణ పెట్టారు. జనాభాను తగ్గించే చర్యల కోసం రాష్ట్రాలను ప్రోత్సహించారు.అప్పటికి దక్షిణాది రాష్ట్రాల్లో ఆరు నుంచి పది శాతం పెరుగుదల ఉంటే ఉత్తరాదిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో 12 నుంచి పదిహేను శాతం ఉండింది. కనుక జనాభా నియంత్రణ చర్యలు వేగవంతం చేయాలనీ ఇరవైఏళ్ల తర్వాతనే పునర్విభజన చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమయంలో జనాభా తగ్గితే సీట్లు తగ్గించడం సరికాదు గనక పార్లమెంటు స్థానాల సంఖ్యను 2001 వరకూ స్తంభింప చేశారు. కనుకనే సీట్ల స్వరూపంలో అనేక మార్పులు జరిగినా మొత్తం సంఖ్యలో మార్పు రాలేదు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను 2026 వరకూ వాయిదా వేస్తూ 2002 రాజ్యాంగ సవరణ చట్టం తీసుకొచ్చారు. ఈ లోగా రాష్ట్రాల వారిగా అందులోనూ ఉత్తర, దక్షిణ భారతీయ జనాభాలో హెచ్చుతగ్గుల తేడాలు సమస్యకు దారితీశాయి. 1976 తర్వాతకాలంలో దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తర్వాత ఏపీ, తెలంగాణలు జనాభా తగ్గింపులో గణనీయమైన ముందంజ వేశాయి. తమిళనాడులో సంతానోత్పత్తి రేటు 2001 నాటికే 2.0గా ఉంది. అంటే జనాభా స్థిరీకరణ దశకు చేరిందని అంచనా వేశారు. అదే బీహార్, యూపీలను తీసుకుంటే 2015లో కూడా వాటి జనాభా పెరు గుదల రేటు 4.0గా ఉంది. ఇతర మానవాభివృద్ధి సూచికల్లోనూ దక్షిణాది రాష్ట్రాలు కొంత మెరుగ్గా వున్నాయి. 2011- 2021 మధ్య వీటి మధ్య జనాభా తేడాల్లో సమత్వం రాలేదని మాజీ ఎన్నికల ప్రధానాధికారి ఓపీ రావత్ ఒక సందర్భంలో చెప్పారు. ఫలితంగా హిందీ రాష్ట్రాలు మరింత ముఖ్యంగా పెద్దవైన ఉత్తరప్రదేశ్, బీహార్‌ల జనాభా మాత్రం తగ్గకపోగా పెరుగుతూనే వచ్చింది.జనాభా నియంత్రణ చర్యల్లో నిర్లక్ష్యం,మత సం బంధాలతో సహా అనేక రాజకీయ కారణాలు దీని వెనక ఉన్నాయనేది స్పష్టం. ఉన్న చట్టం ప్రకారం ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన ఎజెండాలోకి రానుంది.

రెండు విధాల అన్యాయం

అమిత్‌షా ప్రకటనను బట్టి చూస్తే 2026లో ఈ ప్రక్రియ చేపట్టడం తథ్యంగా కనిపిస్తుంది. అయితే ఇప్పుడు కేవలం జనాభాను బట్టి సీట్లు నిర్ణయించేట్టయితే తక్కువ జనాభా ఉన్న దక్షిణాదిన సీట్లుతగ్గితే ఇప్పటికే చాలా ఎక్కువగా ఉన్న యూపీ, బీహార్ వంటివాటికి ఇంకా పెరుగుతాయి. సగటు జనాభాను చూస్తే వేరే తేడా లుంటాయి. ఉదాహరణకు నాలుగు కోట్ల జనాభా ఉన్న తెలంగాణకు 17 లోక్‌సభ సీట్లున్నాయి. 12.6 కోట్ల జనాభా ఉన్న బీహార్‌కు 40 సీట్లున్నాయి. సగటున తెలంగాణకు 23లక్షల మందికి ఒక సీటు ఉంటే బీహార్‌లో సగటున 32 లక్షల మందికి ఒక సీటు ఉన్నట్టు లెక్క. అందులోనూ జనాభా ప్రకారం, దామాషా ప్రాతిపదికన పెంచేట్టయితే ఆ ఫార్ములాను బట్టి ఈ తేడా ఇంకా విపరీతంగా మారొచ్చు. అంటే ఇక్కడ ఒకటి పెరిగితే అక్కడ నాలుగు పెరుగుతాయి. ఏమైనా ఎంత జనాభా ఉంటే ఒక లోక్‌సభ స్థానం, సాంకేతికంగా సమాన ప్రాతినిధ్య సూత్రమేమిటి అన్నదాన్ని బట్టి ఈ అంశాన్ని నిర్ధారించవలసి వుంటుంది.



ఏపీ, తెలంగాణ విభజన తర్వాత తమిళనాడుకే దక్షిణాదిన అత్యధికంగా 39 స్థానాలున్నాయి.దేశ వ్యాపితంగా చూస్తే అది ఐదో స్థానంలో ఉంది. ఏకపక్షంగా పునర్విభజన జరిపితే 7,8 స్థానాలు తగ్గిపోతాయి. 11వరకూ తగ్గొచ్చని మరో లెక్క కూడా ఉంది. జనాభాకు తగినట్టు సీట్లు పెంచాలంటే బీహార్, యూపీ వంటి చోట్ల సంఖ్య రెట్టింపవుతుంది. ఈ పెంపు జనాభా తగ్గింపునకు కృషి చేయనందుకు బహుమానమా? అని పరి శీలకులు ప్రశ్నిస్తున్నారు. సీట్లు తగ్గవని మాత్రమే అమిత్‌షా హామీ ఇస్తున్నారు గానీ అవతలివైపున పెరుగుదల ఏ స్థాయిలో ఉండేది చెప్పడం లేదు. ఒకే నిష్పత్తి సూత్రం పాటించి సీట్ల సంఖ్య పెంచినా దక్షిణాదికి పెరుగుదల స్వల్పమే అవుతుంది. ఒక లెక్క ప్రకారం ఉత్తరాది రాష్ట్రాలకు 32 స్థానాలు పెరిగితే దక్షిణాదిన 24 తగ్గుతాయి. కేరళకు ఇరవైలో ఆరునుంచి ఎనిమిది కోల్పోవలసి రావచ్చంటున్నారు. అదే ఉత్తరప్రదేశ్‌కు 80 నుంచి 91కి చేరతాయి. బీహార్‌కు పది పెరగ్గా ఎంపి,రాజస్థాన్ కూడా గణనీయమైన పెరుగుదల ఉంటుంది.

1977లో సగటున ఒక్కో ఎంపీ 10.11 లక్షల ఓటర్లకు ప్రాతినిధ్యం వహించేవారు. సగటు ఓటర్ల సంఖ్య నియోజకవర్గానికి ఎంత ఉండాలనే దానిపై నిషేధమేమీ లేదు. ఉదాహరణకు ఇప్పుడు కూడా అదే తరహాలో 10.11 లక్షల మందికి ఒకరి చొప్పున నిర్ణయించేట్టయితే ప్రస్తుత జనాభా ప్రకారం 1400 మంది లోక్‌సభ సభ్యులవుతారు. ఆ ప్రకారం యూపీ, బీహార్‌ల సభ్యుల సంఖ్య మూడింతలు పెరుగుతుంది. తమిళనాడు, కేరళ వంటివి రెండింతలే పెరుగుతాయి. కొత్త పార్లమెంటులో 888 మంది సభ్యులకు చోటు కల్పించారు. కనుక పాత నిష్పత్తి ఫార్ములా చెల్లుబాటు కాదు. ఇదే గాక మరో సమస్య కూడా ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించినప్పుడు వారికి రిజర్వు చేసిన మూడోవంతు స్థానాలను అదనంగా కలపాలని తీర్మానించారు. కనుక ఈరెండు కోణాల్లోనూ సీట్ల సంఖ్య పెంచడమనేది కూడా కీలకాంశంగా ఉంటుంది. దీనికి సహేతుకమైన పరి ష్కారం కావాలంటే జనాభా దామాషాతో పాటు ఇతర ప్రోత్సాహక సూచికలు కూడా నిర్ణయించాలి.

భాష, నిధుల సమస్య

సాంకేతికంగానే గాక రాజకీయంగానూ ఈ మార్పులకు చాలా ప్రభావం ఉంటుంది. బీజేపీ ఎన్ని పాచికలు వేసినా దక్షిణాదిన స్వంతంగా అధికారంలోకి వచ్చేంతగా బలం పెంచుకోవడంలో సఫలం కాలేక పోయింది. కర్నాటక మినహా ఇతరచోట్ల ప్రత్యక్ష, పరోక్ష మిత్రులపైనే ఆధారపడి ఉంటున్నది. ఇలాంటి సమయంలో పునర్విభజన పేరిట ఉత్తరాదిన సీట్లు పెంచి దక్షిణాదిన తగ్గించేస్తే దానికి రాజకీయంగా నెత్తిన పాలు పోసినట్టవుతుంది. కనుకనే లోపాయికారిగా ఈ విషయంలో మోడీ-షా ద్వయం పథకాలు రచిస్తున్నదీ తెలియదు. జనాభా ఎక్కువగా ఉండటానికి చారిత్రిక కారణాలున్నాయి గనక ఆ ప్రాతిపదికన ఉత్తరాదికి తగ్గించడం సరి కాదని ఆ పార్టీని బలపర్చేవారు వాదిస్తున్నారు. ఉత్తరాది నుంచి శ్రామికులు వచ్చి చౌకగా పనిచేయడం వల్లనే తమిళనాడు సంపద పెరిగిందని కూడా వారు వితండ వాదన చేస్తున్నారు. ఇప్పటికే స్వంత మెజార్టీ కోల్పోయిన బీజేపీ రేపు మరింత తగ్గిపోకుండా ఉత్తరాది రాజకీయం నడుపుతున్నదా? అని రాజకీయ పరిశీలకులు సందే హిస్తున్నారు. నిజం చెప్పాలంటే నిధుల కేటాయింపులోనూ హిందీ భాషను రుద్దడం లోనూ కూడా ఇదే వైరుధ్యం ప్రత్యక్షమవుతున్నది. అందుకే దీన్ని కేవలం ఎన్నికల సీట్ల సమస్యగా చూడటం పొరబాటవుతుంది. భారత దేశ సమైక్యత సమతుల్యతను కాపాడుకోవడం, రాష్ట్రాల హక్కులను సమాఖ్య రాజ్యాంగానుసారం కాపాడటం ఇందులో దాగి ఉన్నాయి. సీట్లు పైనే పెంచి దక్షిణాదికి గొర్రెతోకగా ఉంచేట్టయితే అప్పుడు సమైక్యతా భావనకే విఘాతం కలుగుతుంది. విధాన నిర్ణయాల్లోనూ సమతుల్యత దెబ్బతింటుంది. ఇంకా మహిళల రిజర్వేషన్ కోసం సీట్ల పెంపు, లేదంటే జనాభా ప్రకారం పెంపు వంటి చర్యలు చేపడితే మరింత పకడ్బందీగా అడుగులు వేయవలసి ఉంటుంది. దేశమంతటా ఒక ప్రధాన చర్చగా మారిన ఈ అంశంపై కేంద్రం విజ్ఞతతో నిర్ణయం తీసుకుని దేశ సమైక్యతను, సమాఖ్య సూత్రాలనూ కాపాడవలసి ఉంటుంది. లేకపోతే ఇది పెద్ద పోరాటంగా మారడం అనివార్యమే అవుతుంది. ■

> **అమిత్‌షా ప్రకటనను బట్టి చూస్తే 2026లో ఈ ప్రక్రియ చేపట్టడం తథ్యంగా కనిపిస్తుంది. అయితే ఇప్పుడు కేవలం జనాభాను బట్టి సీట్లు నిర్ణయించేట్టయితే తక్కువ జనాభా ఉన్న దక్షిణాదిన సీట్లుతగ్గితే ఇప్పటికే చాలా ఎక్కువగా ఉన్న యూపీ, బీహార్ వంటివాటికి ఇంకా పెరుగుతాయి. సగటు జనాభాను చూస్తే వేరే తేడా లుంటాయి. ఉదాహరణకు నాలుగు కోట్ల జనాభా ఉన్న తెలంగాణకు 17 లోక్‌సభ సీట్లున్నాయి. 12.6 కోట్ల జనాభా ఉన్న బీహార్‌కు 40 సీట్లున్నాయి. సగటున తెలంగాణకు 23లక్షల మందికి ఒక సీటు ఉంటే బీహార్‌లో సగటున 32 లక్షల మందికి ఒక సీటు ఉన్నట్టు లెక్క అందులోనూ జనాభా ప్రకారం, దామాషా ప్రాతిపదికన పెంచేట్టయితే ఆ ఫార్ములాను బట్టి ఈ తేడా ఇంకా విపరీతంగా మారొచ్చు. అంటే ఇక్కడ ఒకటి పెరిగితే అక్కడ నాలుగు పెరుగుతాయి. ఏమైనా ఎంత జనాభా ఉంటే ఒక లోక్‌సభ స్థానం, సాంకేతికంగా సమాన ప్రాతినిధ్య సూత్రమేమిటి అన్నదాన్ని బట్టి ఈ అంశాన్ని నిర్ధారించవలసి వుంటుంది.**

> **ఇప్పటికే స్వంత మెజార్టీ కోల్పోయిన బీజేపీ రేపు మరింత తగ్గిపోకుండా ఉత్తరాది రాజకీయం నడుపుతున్నదా? అని రాజకీయ పరిశీలకులు సందే హిస్తున్నారు. నిజం చెప్పాలంటే నిధుల కేటాయింపులోనూ హిందీ భాషను రుద్దడంలోనూ కూడా ఇదే వైరుధ్యం ప్రత్యక్షమవుతున్నది. అందుకే దీన్ని కేవలం ఎన్నికల సీట్ల సమస్యగా చూడటం పొరబాటవుతుంది. భారత దేశ సమైక్యత సమతుల్యతను కాపాడుకోవడం, రాష్ట్రాల హక్కులను సమాఖ్య రాజ్యాంగానుసారం కాపాడటం ఇందులో దాగి ఉన్నాయి. సీట్లు పైనే పెంచి దక్షిణాదికి గొర్రెతోకగా ఉంచేట్టయితే అప్పుడు సమైక్యతా భావనకే విఘాతం కలుగుతుంది. విధాన నిర్ణయాల్లోనూ సమతుల్యత దెబ్బతింటుంది.**

సీఎంకు 'చేయి'స్తున్నారట!

'ఓడ ఎక్కినాక ఓడ మల్లయ్య..ఓడ దిగినాక బోడ మల్లయ్య' అన్నాడట ఎనుకటికొకడు. ఈ సామెత కాంగ్రెస్‌లో కొంతమంది నాయకులకు కరెక్టుగా సరిపోతుందేమో! ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నమ్ముకున్నవారే ఆయనకు 'చేయి'స్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అధికారం రాకముందు... వచ్చిన తర్వాత ఆయన వెంట నడిచిన వారే ఇప్పుడు మోసం చేస్తున్నారని చర్చలు జోరుగా నడుస్తున్నాయి. సీఎం క్యాంప్ ఆఫీస్‌కు పొద్దున రమ్మంటే, సాయంత్రం వస్తున్నారట. సాయంత్రం రమ్మంటే తీరికగా బయలుదేరుతున్నారట. మొత్తంగా క్యాంప్‌లో ఆయనకు సహాయ నిరాకరణ చేస్తున్నారనేది సీఎం చెప్పకనే చెప్పారు. అంత్యనిష్టూరం కంటే ఆది నిష్టూరం మేలు అనుకున్నారో ఏమో పార్టీ విస్తృత సమావేశంలో ఈ విషయాన్ని వెల్లగక్కారు. 'నేను ఢిల్లీకి పోతే ఓ ఎంపీ హైదరాబాద్ వస్తున్నారట. నేను హైదరాబాద్‌కు వస్తుంటే ఆయన ఢిల్లీకి పోతున్నారట' అని ఆవేదన చెందారట! పక్కింటోడికి కూడా తెలియని ఓ యూత్ కాంగ్రెస్ నాయకున్ని రేవంత్‌రెడ్డి ఒక మాటతో ఆయన్ను ప్రపంచానికి పరిచయం చేశారు. ఉత్తమ్‌కు కాకుండా హుజుర్‌నగర్ టికెట్ తన స్నేహితుడికి ఇవ్వాలంటూ రేవంత్‌రెడ్డి బహిరంగ ప్రకటన చేయడంతో ఆయన రాత్రికి రాత్రే నాయకుడయ్యాడు. ఆ మాటతో ఆయనకు నల్లగొండ జిల్లాల్లో రాజకీయ స్పేస్ దొరికింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎంపీ కూడా అయ్యారు. ఇప్పుడేమో ముఖ్యమంత్రికి దొరక్కుండా తప్పిం చుకుని తిరుగుతున్నారట. ఆయనే కాదు...ఇద్దరు సలహాదారులు, వ్యక్తిగత సహాయకుడి పరిస్థితి కూడా అలాగే ఉందని సీఎం చెప్పకనే చెప్పారనిపిస్తుంది. అపదలో ఉన్నవారి ఫోన్లు కూడా ఎత్తడం లేదనే విమర్శలున్నాయి. సీఎం అందర్ని కలుస్తున్నారన్న పేరుంది కానీ ఆయన అపాయిమెంట్ కావాలంటే ఆ పీఏ కనికరించాల్సిందే. ఆయన కూడా నచ్చిన వారి ఫోన్లు ఎత్తుతారంతే. వారి వైఖరితో ముఖ్యమంత్రిని బద్నాం చేస్తున్నారా? పార్టీలో ఆయన్ను పలచన చేస్తున్నారా? ఆయన ప్రతిష్టకు సొంతవారే భంగం కలిగిస్తున్నారా? సీఎం అక్టివిటీని బీఆర్ఎస్, బీజేపీ నేతలకు చేర వేస్తు న్నారా? ఇలాంటి ప్రశ్నలు ప్రజల్ని తొలిచివేస్తున్నాయి. అందుకే కాబోలు ముఖ్యమంత్రి పార్టీ నేతలందరి ముందు తన గోడు వెళ్లబోసుకున్నారనిపిస్తుంది. ఇప్పటికైనా సీఎం బాధను వారు అర్థం చేసుకుంటారో.. లేదో చూడాలి మరి?

- గుడిగ రఘు

బీజేపోళ్లకూ గిదే చెప్పసారూ..

నీరు ఒకే చోట నిల్వ ఉంటే కొంతకాలం తర్వాత మురుగుగా మారిపోతుంది. దోమలకు ఆవాస కేంద్రంగా మారుతుంది. అదే నీరు నిరంతరం పారుతూ ఉంటే స్వచ్ఛతను కలిగి ఉంటుంది. నలుగురికీ ఉపయోపగడుతుంది. సమాజం కూడా అంతే. ఉన్నస్థితి నుంచి మరో స్థితికి మారడం ఆవశ్యకం. అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే మార్పు అనివార్యం. సైన్స్ నొక్కివక్కాయించి చెబుతున్నదీ అదే. సమాజం యథాస్థితిలోనే ఉండాలంటే అది మూర్ఖత్వమే అవుతుంది. బీజేపీ నేతలు మాత్రం ఎన్నటి కాలానికి పోవాలనీ, మనువాదాన్ని అనుసరించాలని పదేపదే వల్లిస్తున్నారు. కానీ, అదే పార్టీకి చెందిన నేత, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నోటినుంచి ఉన్నట్టుగా 'శాస్త్రీయ దృక్పథాన్ని యువత పెంపొదించుకోవాలి. మానవ జీవన పరిణామ క్రమాన్ని అధ్యయనం చేయాలి' అనే అణిముత్యాలు జారిపడ్డాయి. జీవ పరిణామ క్రమాన్ని వ్యతిరేకించే..మనువాదాన్ని కోరుకునే మీ నేతలకూ గీదానిపైనే ఓ క్లాసు చెప్పరాదు సారూ. సైన్స్ ప్రచారకులపై ఇష్టానుసారంగా దాడులు చేస్తున్నవారిని మందలించండి సారూ.

- అచ్చిన ప్రశాంత్

గంగాదేవి ఆవేదన

నజర్

కైలాసంలో పతి రాకకోసం పార్వతీదేవి ఎదురుచూస్తున్నది. శివరాత్రికి భూలోకం వెళ్లిన మహాశివుడు నాలుగురోజులైనా తిరిగిరాలేదు! మహాభక్తులు ఎవరైనా మహాశివుడిని నిలిపివేశారా? అని అనుమానం కూడా వచ్చింది. ఇలా ఈ కాలంలో అంతగొప్ప భక్తులు ఎవరున్నారులే అనుకుంది.

"నారాయణ" అంటూ నారదుడు వేంచేశాడు.

"నారదా! ఏమిటీ విశేషాలు? బహుకాల దర్శనం!" నవ్వుతూ అడిగింది పార్వతీదేవి.

"మీకు తెలియని విశేషములు ఏమున్నవి తల్లీ? అన్నట్టు మహాదేవుడి దర్శనం కావటం లేదు?" అడిగాడు నారదుడు.

"శివరాత్రి కదా! భక్తులు పూజలందుకోవటానికి భూలోకం వెళ్లారు!" అన్నది పార్వతిదేవి.

"శివరాత్రి గడిచి నాలుగు రోజులైనా మహాదేవుడు ఇంకా పూజలు అందుకుంటూనే ఉన్నాడన్న మాట! మరి గంగా మాత కూడా కనబడటం లేదు!" అన్నాడు నారదుడు.

"భారతదేశంలో కుంభమేళా జురుగుతున్నది కదా! భక్తులను పునీతులను చేయుటకు అక్కడికి వెళ్లింది!" అన్నది పార్వతిదేవి.

"కుంభమేళా కూడా నాలుగు రోజుల కిందటే ముగిసింది కదా. ఇప్పటికే ఇక్కడికి గంగామాత చేరుకొని ఉండవలసింది కదా!" అన్నాడు నారదుడు.

"అవును. దారిలో ఉండవచ్చులే!" అన్నది పార్వతీదేవి తేలికగా.

"అయ్యో పిచ్చితల్లీ! కుంభమేళా, శివరాత్రి ముగిసి నాలుగు రోజులైంది. వాటి కోసం భూలోకం వెళ్లిన నీ నాధుడు, గంగాదేవి ఇంకా ఇక్కడికి రాలేదు? రెండింటిని కలిపి చూడు!" అన్నాడు నారదుడు.

"అంటే ఏమిటి?" అయోమయంగా అడిగింది పార్వతీదేవి.

"నీవు లోకమాతవే గాని, ఉట్టి వెర్రి బాగులదానివి. వాళ్లిద్దరూ ఇంకా ఇంటికి రాలేదంటే, కొత్త బంగారు లోకం ఏదన్నా చూసుకున్నరో ఏమో? ఇక కైలాసంలో నీవు ఒక్కదానివే ఉండాలి కాబోలు!" అన్నాడు నారదుడు.

పార్వతీదేవికి అనుమానం మొదలైంది. నారదుడు చెప్పినదాంట్లో నిజం ఉందని అన్పించింది. వెంటనే ప్రమథగణాలను పిలిపించింది. కర్తవ్యం ఆదేశించింది.

ఇంతలో మహాశివుడు ప్రవేశించాడు. ఆయనతోపాటు ఒక నల్లని, శరీరం అంతా బొబ్బలెక్కి, జుట్టంతా ఊడిపోయిన ఒక కురూపి మహిళ కూడా ప్రవేశించింది. మహాశివుడు కూడా నీరసంగా కనిపిస్తున్నాడు.

"మహాదేవా? ఏమిటిది? శివరాత్రి గడిచి నాలుగురోజులైనది ఇప్పుడా రావటం? ఈ మలినురాలు ఎవరు? ఇలాంటివారికి కైలాస ప్రవేశం నిషిద్ధం కదా? స్వయంగా మీరే తీసుకని వచ్చితిరేమి?తక్షణం బయటకు పంపించండి!" అన్నది పార్వతీదేవి.


"ఆ మలినురాలే మన గంగ!" అన్నాడు మహాశివుడు నీరసంగా.

"ఆఁ పరమపావనియైన గంగకు మలినమా? వింతగా ఉన్నది స్వామి!" అన్నాడు నారదుడు.

ఇంతలో గంగాదేవి కండ్లు తిరిగి పడిపోయింది.

పార్వతీదేవి తన యోగశక్తిని ఉపయోగించి, గంగమాతను సాధారణ స్థితిలోకి తీసుకుని వచ్చింది.

"ఇపుడు చెప్పు సోదరీ ఏం జరిగింది?" అడిగింది పార్వతీదేవి.



"ఏమి చెప్పను నాబాధ! ప్రతి పన్నెండేండ్లకోసారి ప్రయాగలో త్రివేణి సంగమంలో కుంభమేళా జరుగుతున్నది. నీకు తెలుసుకదా! ప్రతి కుంభమేళాకు నేను ప్రత్యేకంగా వెళ్లి అక్కడికి వచ్చిన భక్తులను అనుగ్రహించేదానను" అన్నది గంగామాత.

"ఇది ప్రతి కుంభమేళాలో జరిగినదే కదా!" అన్నది పార్వతీదేవి.

"ఈసారి కథ మారింది! గత కుంభమేళాల్లో ప్రజల్లో భక్తి, పాపభీతి, నా పట్ల విశ్వాసం కన్పించేది! ఇప్పుడు ఆ పరిస్థితి లేదు! ఎవరిమీదో ఉన్న కసితో కుంభమేళాకు వచ్చినట్లున్నది. నాపట్ల భక్తి విశ్వాసం సన్నగిల్లాయి. మరెవరి మీదో భక్తి, విశ్వాసాలు కనపడ్డాయి. పాప పరిహారం కోసం నా వద్దకు వచ్చినట్లు అన్పించలేదు! నాగ సాధువుల్లో కూడా ఆ ఛాయలు కన్పించలేదు! కుంభమేళాలో జరిగిన ప్రతిదీ, నామీద భక్తితో కాకుండా ఎవరి మెప్పుకోసమో చేసినట్లు కన్పించింది! పుణ్యం సాధించాలని కాకుండా ఇంకేదో సాధించటానికి కుంభమేళాకు వచ్చినట్లుంది!" అని వాపోయింది గంగ.

"మరి నీకు ఆ మలినమంతా ఎందుకు ఏర్పడింది తల్లీ?" అడిగాడు నారదుడు.

నారుదుడి ప్రశ్న వినగానే భళుక్కున వాంతి చేసుకున్నది గంగాదేవి. కొద్ది సేపటికి తేరుకున్నది.

"ఆ మలినమంతా నాకు కుంభమేళాలోనే అంటుకున్నది! పనికిరాని చెత్త, చెదారం, వాడిపోయిన పూలు, కుళ్లిపోయిన పండ్లు ఇలా ఒకటేమిటి అన్నీ తెచ్చివేసి నన్ను చెత్తకుండిని చేసినారు! చెప్పుకొనుటకు అసహ్యముగా నున్ననూ చెప్పకతప్పటం లేదు! మానవ మల, మూత్రాలు, వీర్యం లాంటివి నా నీటిలోనే విసర్జించి నన్ను అపవిత్రం చేశారు! అంతేకాదు శవాలు కూడా నా నీటిలోకి తోసేశారు! అవి అన్నీ కుళ్లిపోయి నేను మలినమయ్యాను నారదా!" అంటూ గంగాదేవి కన్నీరు పెట్టుకుంది.

"అయ్యో తల్లీ నిన్ను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుటకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు, అక్కడ ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం ప్రకటించింది. నీ నీళ్లు తాగటానికి ఏ ఇబ్బందీ లేదని కూడా తెలిపింది" అన్నాడు నారదుడు.

"ఆ ప్రభుత్వాల మాటలు నీటి మీద రాతలు! నమామి గంగే అంటూ నా భక్తులు పన్నుల కింద ప్రభుత్వానికి కట్టిన డబ్బులు నలభై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు! పదేండ్లుగా నేను బాగుపడింది లేదు. ఆరు వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసి, వారి పేర్లు, ఫొటోలు అట్టహాసంగా ప్రచారం చేసుకున్నారుగాని, నన్ను పవిత్రంగా ఉంచ టానికి చేసిందేమీ లేదు! మానవ మలంలో ఉండే ఈ కొలి బాక్టీరియా, నా నీటిలో అధిక మోతాదులో ఉందని వారి ప్రభుత్వంలోని ప్రయోగశాలే చెప్పింది కదా! తిరుగు ప్రయాణంలో నా భక్తులు అనేకమంది చర్మవ్యాధులు, ఇతర అనారోగ్యాలతో బాధపడుతున్నారు. ఇది చాలదా ప్రభుత్వాల మాటలు అబద్ధాలని చెప్పేందుకు". అన్నది గంగామాత ఆవేదనగా.

"తల్లీ, నీకు లోకపావనివి, విశ్వంలోని ప్రతిదానిని పవిత్రం చేయగలదానివి. నీవే అపవిత్రం ఎలా అవుతావని, ఇదంతా కుట్ర అనీ ప్రభుత్వాలు చెబుతున్నాయి!"అన్నాడు నారదుడు.

"వారు చెప్పింది నిజమే అయితే వారు కూడా నాగ సాధవులవలె పవిత్ర స్నానం ఎందుకు చేయలేదు! దుస్తులు ధరించి స్నానం చేసి నన్ను అవమానించినట్లు కాదా? వారు ప్రకటన చేసిన చోటనే కుంభమేళా నీళ్లు తాగి, నా పవిత్రతను నిరూపించవచ్చును గదా! నన్ను నేను పవిత్రం చేసుకోగలనని చెప్పిన వారు నలభై వేల కోట్లు ఎందుకు ఖర్చు చేసినారు?" ప్రశ్నించింది గంగాదేవి.

"ఏదేమైనా యాభైకోట్ల మంది పవిత్ర స్నానమాచరించటం, అందుకు వారిని పురికొల్పటం ద్వారా ప్రభుత్వాలు ఘనత వహించాయి. నీకూ ఆ కీర్తి ప్రతిష్టలు దక్కాయి తల్లీ!" అన్నాడు నారదుడు.

"ఆ ఘనత, కీర్తి, ప్రతిష్టలు కూడా ప్రభుత్వాలు తమకే దక్కేలా చూసుకున్నాయి! నాకు దక్కిందేమిటీ మీరంతా చూస్తూనే ఉన్నారు! కుంభమేళాలో జరిగిన అనేక ప్రమాదాల్లో, ఢిల్లీ రైల్వేస్టేషనులో ప్రాణాలు కోల్పోయిన వారి ఉసురు ఎవరికి ముడుతుందీ ముక్కంటి సెలవ్వాలి! చివరిగా మహాదేవుడికి నాదొక వినతి చేయదలు చుకున్నాను. ఈ కుంభమేళాలో నాపై, నా భక్తులపై చూపిన నిర్లక్ష్యం, నన్ను కలుషితం చేసిన తీరుతెన్నులకు నా మనసు గాయపడింది! భవిష్యత్ కుంభమేళాలో నేను భౌతికంగా కన్పించను! సరస్వతి లాగే నేను కూడా అంతర్వాహినిగా మారిపోతాను!" అంటూ ఎక్కడికో వెళ్లిపోయింది గంగామాత!

- ఉషాకిరణ్

టన్నెల్‌లో కన్నీళ్లు



(మొదటిపేజీ తరువాయి)

చెప్పడం సరికాదన్నారు. మూడు షిఫ్టులలో 300 మందికి పైగా తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని సహాయక పనులు చేస్తున్నారని, మరికొందరు ప్రమాదంలో చిక్కుకోకూడదనే జాగ్రత్తగా ముందుకెళ్తున్నామని చెప్పారు.

ఆపరేషన్‌కు తెర..

టన్నెల్‌లో ఎనిమిది రోజులుగా రెస్క్యూ టీంల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కొలిక్కి వచ్చింది. గత శనివారం ఉదయం 8.30 గంటలకు జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది సొరంగంలో చిక్కుకున్నారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, సౌత్‌సంటర్ రైల్వే, ఆర్మీ, హైడ్రా, ర్యాట్ మైనర్స్, ఎల్‌అండ్‌టీ, నవయుగ, అమెరికా రాబిన్ కంపెనీల బృందాలు షిఫ్టులలో సుమారు 300 మందికిపైగా తీవ్రంగా శ్రమించి ఆపరేషన్ చేపట్టారు. 14 కిలోమీటర్ల సొరంగంలో రెస్క్యూ టీంలు 13.50 కిలోమీటర్ల వరకు పోయాయి. ఆ తర్వాత నల్లమల గుట్టల నుంచి వచ్చే నీరు, మట్టి పేరుకుపోవడంతో మరో అర కిలోమీటరు ముందుకు పోవడం కష్టంగా మారింది. అక్కడే 9.2 మీటర్ల వెడల్పు ఉన్న టన్నెల్‌లో ఐదున్నర అడుగుల ఎత్తులో బురద, మట్టి పేరుకున్నది. టీబీఎం మిషన్‌తో గ్యాస్ కట్టర్లతో తునకలు చేసి పైపులతోపాటు ఇతర సామగ్రిని బయటకు పంపారు. అయితే శుక్ర, శనివారం సాయంత్రానికి జీపీఆర్ మిషన్ పరికరంతో స్కానింగ్ చేయగా.. ఘటనా స్థలంలో ఎన్‌జీఆర్‌ఐ నిపుణులు డీ కోడ్ చేశారు. రేడియో తరంగాల ద్వారా భూగర్భంలోని వస్తువుల అవశేషాలను ఇది గుర్తించింది. టీబీఎంతోపాటు ఇతర ప్రదేశాల్లో మనిషి ఆనవాళ్లు కనిపించినట్టు సహాయక బృందాలు తెలిపాయి.

సొరంగం చివర మిషన్ ఉన్న ప్రాంతంలో నీరు ఉబికి వస్తోంది. దీంతో సహాయక చర్యలకు ఆటంకంగా మారింది. అయినా సిబ్బంది శ్రమటోడ్చి బురదను తీస్తూ.. నీటిని బయటకు పంపిస్తూ కార్మికులను బయటకు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. అయితే, 14 కిలోమీటర్ల సొరంగంలో ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకోవడమే సాహసం అని చెప్పొచ్చు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించడం పట్ల ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. అయితే, గల్లంతైన వారిలో గుర్తించిన నలుగురిని ఆదివారం బయటకు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచారు. మరో నలుగురిని ఆదివారం రాత్రి లేదా సోమవారానికి బయటకు తీసుకొస్తామని అంటున్నారు. ఇందులో అందరూ చనిపోయి ఉంటారని అంటున్నారు. అధికారికంగా బయటకు చెప్పకున్నా.. అనధికారికంగా బాధిత కుటుంబ సభ్యులకు సమాచారాన్ని చేరవేసినట్టు తెలుస్తోంది. టన్నెల్ బయట కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు మిన్నంటాయి.

> **సమగ్ర న్యాయ విచారణ జరిపించాలి**
>
> ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోయినట్టు తెలుస్తోంది. దీనిపట్ల ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలి. పనులు చేస్తున్న సమయంలో ముందస్తు జాగ్రతలు తీసుకుంటే ఇటువంటి ప్రమాదాలు జరిగేవికావు. ఆపరేషన్ పూర్తి చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలి. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కంపెనీ యాజమాన్యాలు పరిహారం చెల్లించాలి.
>
> **- వర్థం పర్వతాలు,**
> సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి

సొరంగంలో చిక్కుకున్న కార్మికుల వివరాలు

ఉత్తరప్రదేశ్‌కు చెందిన పీఇ మనోజ్‌కుమార్(50). ఇతను 16 ఏండ్లుగా వివిధ ప్రదేశాల్లో సొరంగం పనులు చేశారు. అదే రాష్ట్రానికి చెందిన ఎఫ్ఇ శ్రీనివాస్(40) వీరు సొరంగం పనుల్లో నిష్ణాతులు. వీరు సొరంగం పనుల్లో ఇంజినీయర్లుగా పనిచేస్తున్నారు. జార్ఖండ్‌కు చెందిన సందీప్ సాహు, జటాక్స్ సంతోష్ సాహు, అనూజ్‌సాహు, సన్నీ సింగ్, గురుప్రీత్ సింగ్ (మరొకరి పేరు తెలియాల్సి ఉంది) ప్రమాదంలో చిక్కుకుని బురదలో కూరుకుపోయారు.

కార్మికుల ప్రాణాలు కాపాడలేకపోయిన సర్కార్

- ఒక్కో కుటుంబానికి రూ. కోటి పరిహారమివ్వాలి : బీఆర్‌టీయూ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న కార్మికుల ప్రాణాలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాపాడలేకపోయిందని బీఆర్‌టీయూ విమర్శించింది. ఈ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలనీ, మరణించిన వారి కుటుంబాలకు రూ. కోటి నష్టపరిహారంగా చెల్లించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్, కనీస వేతనాల సలహా మండలి చైర్మెన్ నారాయణ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో వారు మీడియాతో మాట్లాడుతూ టన్నెల్ పనులకు సంబంధించి కార్మికుల భద్రతకు తగు చర్యలు తీసుకోవటంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కార్మికుల సంక్షేమం పట్టదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికుల పరిస్థితి అధ్వానంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో బీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారయ్య పాల్గొన్నారు.

28 రక్తనిధి కేంద్రాల్లో తనిఖీలు

- నిబంధనలు ఉల్లంఘించిన 14 సెంటర్లు
- 4 సెంటర్లపై చర్యలు : డీసీఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ఫిబ్రవరిలో 28 రక్తనిధి కేంద్రాల్లో తనిఖీలు నిర్వహిం చినట్టు డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) తెలిపింది. ఈ మేరకు డీసీఏ డైరెక్టర్ జనరల్ వీ.బీ.కమలాసన్ రెడ్డి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సరిగ్గా రక్తం, రక్తంలోని కాంపోనెంట్స్‌ను పరీక్షిస్తున్నారా? నిల్వ పరిస్థితులు ఎలా ఉన్నాయి? ప్రాసెసింగ్ చార్జెస్ తదితర అంశాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో 14 బ్లడ్ స్టోరేజీ సెంటర్లు నిబంధనలు ఉల్లంఘించినట్టు అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు నాలుగు సెంటర్లపై చర్యలు తీసుకున్నారు.

సిద్దిపేట జిల్లా రాయిపోల్ మండలం, బేగంపేట్ గ్రామంలో నకిలీ వైద్యులు కె.రామాంజనేయులు నిర్వహిస్తున్న మారుతీ ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌పై దాడి చేసి రూ.30 వేల విలువైన 14 రకాల మందులను స్వాధీనం చేసుకున్నారు. ఆహారోత్పత్తుల పేరుతో లైసెన్స్ తీసుకుని అమ్ముతున్న దవాఫర్-ఎక్స్‌టి టాబ్లెట్స్‌ను మలక్‌పేటలో గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సికింద్రాబాద్, హైదరాబాద్, నారాయణపేట్, మెదక్, మహబూబ్‌నగర్, కరీంనగర్ జిల్లాల్లో తప్పుడు ప్రకటనలతో అమ్ముతున్న మందులను సీజ్ చేశారు. కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉర్దూ మాధ్యమ పాఠశాలల సమయపాలనలో మార్పు

- విద్యాశాఖ ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో రంజాన్ పండుగ నేపథ్యంలో ఉర్దూ మాధ్యమం ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలతోపాటు డైట్ కాలేజీల సమయపాలనను ప్రభుత్వం మార్పు చేసింది. ఈ మేరకు విద్యాశాఖ సంయుక్త సంచాలకులు పి మదన్‌మోహన్ శనివారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఆయా పాఠశాలలు, కాలేజీలు ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. ఆదివారం నుంచి వచ్చేనెల ఒకటో తేదీ వరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని తెలిపారు. ఆర్జేడీలు, డీఈవోలు ఈ ఉత్తర్వులను అమలు చేయాలని కోరారు.

వాహన విక్రయ నిబంధనలు పాటించాల్సిందే

పాటించని వాహన షోరూమ్‌లపై కఠిన చర్యలు : రవాణా శాఖ విజిలెన్స్ జాయింట్ కమిషనర్ మామిండ్ల చంద్ర శేఖర్‌గౌడ్

నవతెలంగాణ- సిటీబ్యూరో



రవాణా శాఖ నిబంధనలు పాటించకుండా వాహనాలను విక్రయిస్తున్న షోరూం నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ విజిలెన్స్ జాయింట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్ హెచ్చరించారు. వాహనాలను విక్రయించేటప్పుడు ఆర్టీఏ చార్జెస్ లేదా హ్యాండ్లింగ్ చార్జింగ్ పేరిట వాహనదారుల నుంచి చార్జీలు వసూలు చేస్తే ఆ షోరూమ్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారి తాత్కాలిక రిజిస్ట్రేషన్ ఆథరైజేషన్ సస్పెండ్ చేయడంతోపాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన జీవిత కాలపు పన్ను చెల్లింపులోగానీ, వాహనదారుడు రెండో వాహనం కొనుగోలు చేసే సమయంలో విధించాల్సిన అదనపు జీవిత కాలపు పన్ను విషయంలోగానీ నిబంధనలు పాటించకపోయినా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏ వాహన షోరూమ్ అయినా హ్యాండ్లింగ్ చార్జీల పేరిట అదనపు రుసుము వసూలు చేస్తే ఆ వాహనదారుడు రుజువులతో కూడిన ఫిర్యాదును సంబంధిత జిల్లా రవాణా శాఖాధికారికిగానీ, రవాణా కమిషనర్ కార్యాలయానికిగానీ ఫిర్యాదు చేయాలని సూచించారు. విచారణ జరిపి సంబంధిత వాహన షోరూమ్ నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



సీఎంకు కృతజ్ఞతలు

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, నేతలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరంగల్ జిల్లా మామునూరు ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలపారు. శనివారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ సీఎం నివాసంలో ఆయనను కలిసి అభినందనలు చెప్పారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో వరంగల్ ఎంపీ కావ్య, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాగరాజు, డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కనీసవేతనాలు సవరించి ఫైనల్ జీవోలివ్వండి

కనీసం రూ.26 వేలు ఉండేలా చూడాలి

- వీడీఏ పాయింట్ రేటు రూ.12 నుంచి రూ.26.54 మధ్య ఉండాలి
- కనీస వేతనాల సలహామండలిలో అన్ని కార్మిక సంఘాలకూ ప్రాతినిధ్యం కల్పించాలి : సచివాలయంలో కార్మికశాఖ ప్రత్యేక కార్యదర్శి సంజయ్‌కుమార్‌కి సీఐటీయూ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని 73వ షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలను సవరించాలనీ, వెంటనే ఫైనల్ జీవోలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని కోరారు. కనీస వేతనాల సలహా మండలిలో సీఐటీయూకి ప్రాతినిధ్యం కల్పించకపోవడాన్ని తప్పుబట్టారు. గుర్తింపు పొందిన అన్ని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలకు సలహామండలిలో ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో కార్మిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సంజయ్‌కుమార్‌కి సీఐటీయూ బృందం వినతిపత్రం అందజేసింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, జె.మల్లిఖార్జున్, రాష్ట్ర కార్యదర్శులు జె.వెంకటేశ్, కూరపాటి రమేశ్, బి.మల్లేశ్ కూడా పాల్గొన్నారు. అనంతరం చుక్కరాములు, పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ..రాష్ట్రంలో సుమారు కోటీ 20 లక్షల మంది కార్మికులకు లబ్ది చేకూర్చే షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ జీవోలను ఉమ్మడి రాష్ట్రంలో 2006-12 మధ్యకాలంలో సవరించారనీ, తెలంగాణ రాష్ట్రమేర్పడ్డాక ఒక్కసారి కూడా సవరించలేదని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమావేశాలకు, ప్రతిపాదనలకే పరిమితమైందని వివరించారు. దీనివల్ల లక్షలాది మంది కార్మికులు తీవ్రంగా నష్టపోయారని వాపోయారు. ఇంటి అద్దెలు, నిత్యావసర సరుకుల ధరలు, విద్యా, వైద్య ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయనీ, జీతాలు మాత్రం ఇసుమెత్తయినా పెరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 15వ ఐఎల్‌సీ తీర్మానం, ఆక్రాయిడ్ ఫార్ములా, 1992 సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా లెక్కించి వేతనాలు నిర్ణయించాలని విన్నవించారు. యాజమాన్యాల ఒత్తిడికి లొంగి గెజిట్ చేయకుండా కార్మికులకు అన్యాయం చేయడం సరిగాదని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెల తిరగకముందే 2024 జనవరి 29న అన్ని షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌కు డ్రాఫ్ట్ జీవోలు నెం.50 నుంచి 123 వరకు జారీ చేసిందనీ, వేతనాలు మాత్రం పెంచలేదని ప్రస్తావించారు. గత జీవోలోని బేసిక్‌కు వీడీఏ పాయింట్ల రేట్లకు కలిపి కొత్త బేసిక్‌గా నిర్ణయించారనీ, దీనివల్ల కార్మికులకు ఒక్క రూపాయి కూడా వేతనాలు పెరిగింది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2021లో పెంచిన వేతనం కన్నా తక్కువ నిర్ణయించిందని వాపోయారు. వీడీఏ పాయింట్ రేటు కనీసం రూ.12 నుంచి రూ.26.54 మధ్య ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

అత్యుత్తమ మహిళా సాధికారతవిధానాన్నిరూపొందిస్తాం

- 8న పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ
- ఆ వేదిక నుంచే పలు పథకాలు ప్రారంభం : ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి సీతక్క



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలోనే అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందిస్తామని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) నొక్కి చెప్పారు. మార్చి 8న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ వేదిక నుంచే సీఎం రేవంత్‌రెడ్డి మహిళల కోసం పలు పథకాలను ప్రారంభించబోతున్నారని తెలిపారు. ఆర్థిక రంగంలో తెలంగాణ గ్రామీణ మహిళలు సాధించిన విజయాలను ప్రపంచానికి చాటాలని అధికారులకు సూచించారు. మహిళా దినోత్సవ ఏర్పాట్లపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. మహిళా సాధికారత కోసం కొత్తగా తీసుకోబోయే కార్యక్రమాలపై చర్చించారు. 8న జరిగే సభలో సీఎం, డిప్యూటీ సీఎం, ఇతర మంత్రులు పాల్గొంటారని తెలిపారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాలచే ఏర్పాటు చేయబోయే సోలార్ విద్యుత్ ప్లాంట్లకు సీఎం వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మహిళా స్వయం సహాయక బృందాలతో కొనుగోలు చేయించిన 50 ఆర్టీసీ అద్దె బస్సులను సీఎంతో ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నామ న్నారు. నారాయణపేట జిల్లాల్లో మహిళా సంఘాలు ప్రారంభించిన పెట్రోల్ బంక్ తరహాలోనే మిగిలిన 31 జిల్లాల్లోనూ పెట్రోల్ బంకులు ప్రారంభించేలా బీపీఎల్, హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్ వంటి ఆయిల్ కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుందని తెలిపారు. దీంతో పాటు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళా సంఘాలకు అందజేయ నున్నట్టు పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన 400 మంది మహిళా సంఘ సభ్యులకు రూ.40 కోట్ల ప్రమాద బీమా చెక్కులను అందించనున్నట్టు తెలిపారు. ఇక మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 14 వేలకు పైగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామకాల ప్రక్రియను ప్రారంభిస్తా మన్నారు. ఇందిరా మహిళా శక్తి-2025 విధానాన్ని ప్రకటిస్తామని చెప్పారు.

మహిళా ప్రాంగణాల్లో మహిళలకు ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ ఇచ్చిన నేపథ్యంలో ఆయా మహిళలకు సబ్సిడీలో ఆటోలు అందించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. పట్టణాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేసేలా ప్రభుత్వం కీలక ప్రకటన చేసే అవకాశముంద న్నారు. సెర్ప్, మెప్మాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమం లో మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ బంద్రు శోభారాణి, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ వెన్నెలా గద్దర్, తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ అలేఖ్య పుంజాల, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, పంచాయతీ రాజ్ డైరెక్టర్ సృజన, స్పెషల్ కమిషనర్ బీ. షఫీ ఉల్లా, మహిళా శిశుసంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, తదితరులు పాల్గొన్నారు.

ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

- మొదటిరోజు 5,010 దరఖాస్తులు : కన్వీనర్ డీన్‌కుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్ (ఎంసెట్) దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఆన్‌లైన్‌లో శనివారం నుంచి ప్రారంభమైంది. ఈ మేరకు ఎప్‌సెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటిరోజు ఇంజినీరింగ్ విభాగానికి 3,116 మంది, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగానికి 1,891 మంది, రెండింటికీ ముగ్గురు కలిపి మొత్తం 5,010 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని వివరించారు. ఆలస్య రుసుం లేకుండా వచ్చేనెల నాలుగో తేదీ వరకు దరఖాస్తుల సమర్పణకు అవకాశముందని తెలిపారు. ఆలస్య రుసుంతో అదేనెల 24 వరకు దరఖాస్తులను సమర్పించొచ్చని సూచించారు. ఏప్రిల్ 29 నుంచి మే ఐదో తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఎప్‌సెట్ రాతపరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఏప్రిల్ 29,30 తేదీల్లో ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షలు, మే రెండు నుంచి ఐదో తేదీ వరకు ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు జరుగుతాయని వివరించారు. ఇతర వివరాల కోసం https://eapcet.tgche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

వనపర్తికి కాశీంనగర్ ఎత్తిపోతల మంజూరు

- ఆరు గ్రామాలు, 13 గిరిజన తండాల్లో 4 వేల ఎకరాలకు సాగునీరు: సర్కారు ఆదేశాలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఆరు గ్రామాలు, 13 గిరిజన తండాల్లోని దాదాపు నాలుగు వేల ఎకరాలకు సాగునీటిని అందించే కాశీంనగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు శనివారం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చారు దీంతో ఆదివారం సర్వే పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ కింద కాశీంనగర్, జయన్న తిరుమలాపురం, మున్ననూరు, అప్పాయిపల్లి, దత్తాయిపల్లి, అంజనగిరి గ్రామాలతోపాటు మరో 13 గిరిజన తండాల్లో నాలుగు వేల ఎకరాలకు సాగునీరు అందించడానికి ఈ పథకం ఉపయోగపడనుంది. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ సహా ఇతర ప్రతిపాదిత నీటి వనరులకు ఈ ప్రాంతం ఎత్తుగా ఉండటం వల్ల కాశీంనగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మంజూరు చేసినట్టు సమాచారం. ఎన్నో ఏండ్లుగా చివరి ఆయకట్టుకు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్న రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది.

సీఎంకు కృతజ్ఞతలు: చిన్నారెడ్డి

కాశీంనగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మెన్ జి చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం వనపర్తిలో జరగనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

మామునూరు ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం చేయండి

- సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు పనుల్ని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. కొచ్చి విమానాశ్రయం తరహాలో సౌకర్యాలు, నమూనా ఉండాలని సూచించారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన మామునూరు ఎయిర్‌పోర్టుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రులు దనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ఎంపీలు కావ్య, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మామునూరు ఎయిర్ పోర్టు పూర్తి వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. భూసేకరణ, పెండింగ్ పనుల్ని సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూసేకరణ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసి, ఎయిర్‌పోర్టు వద్ద నిత్యం యాక్టివిటీ ఉండేలా డిజైనింగ్ చేసి పంపాలని అధికారుల్ని ఆదేశించారు. వరంగల్ నగరానికి ప్రధాన ఆస్తిగా ఉండేలా విమానాశ్రయ నిర్మాణం ఉండాలని సూచించారు. పనుల పురోగతిపై ప్రతినెలా తనకు నివేదికలు పంపాలని చెప్పారు. మామునూరు విమానాశ్రయానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా కృషి చేసిన సీఎంకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు ధన్యవాదాలు తెలిపారు.

ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేయాల్సిందే

- గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్స్ యాక్ట్‌పై అధ్యయనం చేయండి
- కార్మిక శాఖ అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు(ఏటీసీ)గా అప్‌గ్రేడ్ చేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కార్మిక శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఐటీఐల అప్‌గ్రేడ్‌పై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఏటీసీ ఉండాల్సిందేనని నొక్కి చెప్పారు. ఐటీఐలు లేనిచోట ఏటీసీలను ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజకవర్గ కేంద్రాల్లో లేదంటే పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఏటీసీలను ఏర్పాటు చేయాలన్నారు. ఏటీసీలలో అవసరమైన సిబ్బంది ఇతర వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఏటీసీల ఏర్పాటుకు అవసరమైన నిధులు ప్రభుత్వం వెంటనే అందించేందుకు సిద్ధంగా ఉందన్న భరోసానిచ్చారు. గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్స్ చట్టంపై పూర్తిస్థాయి అధ్యయనం చేయాలని సూచించారు.

మహిళలపై నేరాలు తగ్గాయి

(మొదటిపేజీ తరువాయి)

కేరళ వంటి ప్రగతిశీల సమాజంలో కూడా ఇలాంటి నేరాలు చోటు చేసుకోవవడం తీవ్రంగా ఆందోళన కలిగిస్తోందని అన్నారు. కేరళ మహిళా కమిషన్ నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో మహిళలపై నేరాలు జరగకుండా అందరం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం వుందన్నారు. మహిళలకు సాధికారత కల్పించిన చరిత్ర రాష్ట్రంలో వున్నా చాలామంది మహిళలు బయటకు రావడానికి ధైర్యం చేయడం లేదన్నారు. ఫలితంగా నేటి రోజుల్లో అందుబాటులో వున్న అనేక అవకాశాలను వారు ఉపయోగించుకోలేకపోతున్నారని అన్నారు. ఈ పరిస్థితి మారాల్సిన అవసరం వుందన్నారు. గత మూడు దశాబ్దాల్లో సమాజంలో మహిళా సాధికారతకు సంబంధించి గణనీయమైన మార్పులు తీసుకురావడంలో మహిళా కమిషన్ చాలా పాటు పడిందన్నారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యకలాపాలు ఇలాగే కొనసాగాలన్నారు. మహిళల అభివృద్ధి కోసం, లింగ సమానత్వం కోసం బడ్జెట్‌లో కేటాయింపులు జరిపిన మొదటి రాష్ట్రం కేరళ అని, ఇందుకోసం ఐక్యరాజ్య సమితి నుంచి ప్రశంసలు కూడా అందాయని చెప్పారు. మహిళా సాధికారతా కార్యక్రమాల కోసం 25శాతం ప్రాజెక్టు కేటాయింపులు పక్కనబెట్టాలన్నది ప్రభుత్వ లక్ష్యమని విజయన్ చెప్పారు

రంజాన్ మాసం ప్రారంభం

- మంత్రి దామోదర శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేశారు. రంజాన్ ఆధ్యాత్మికతకు, దయకు, సామాజిక బాధ్యతకు, ఇతరులకు సహాయం చేసేందుకు ప్రోత్సహిస్తుందని చెప్పారు.

పేదల ఆరోగ్యానికి భరోసా

కరోనా సమయంలోనూ సేవలు
150 నుంచి 200 మందికి బీపీ, షుగర్ టాబ్లెట్లు అందజేత
వైద్యంతో పాటు పర్యావరణం, సామాజిక కార్యక్రమాలు
సర్వత్రా ప్రశంసలందుకుంటున్న హైదరాబాద్ సిటీజన్స్ ఫోరం

ఎనిమిదేండ్లలో వంద మెడికల్ క్యాంపులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మనసుంటే మార్గముంటుంది అంటారు పెద్దలు. అది నిజమని నిరూపించింది హైదరాబాద్ సిటీజన్స్ ఫోరం. హైదరాబాద్‌ను జీవనయోగ్య నగరంగా కాపాడాలనే లక్ష్యంతో 2016 నుంచి హైదరాబాద్ జిందాబాద్ పని చేస్తున్నది. పౌరులు తమ కోసం తాము ఏర్పాటు చేసుకున్న పౌరుల స్వచ్ఛంద సంస్థ ఇది. ఇటీవల హైదరాబాద్ సిటీజన్స్ ఫోరంగా పేరు మార్చుకున్న హైదరాబాద్ జిందాబాద్ ఎప్పటికప్పుడు నగర ప్రజలు, ముఖ్యంగా పేదల అవసరాలను గుర్తించి వాటిని తీర్చేందుకు పాటుపడుతున్నది. ఇందులో భాగంగా ఆయా దీర్ఘకాలిక రోగులు క్రమం తప్పకుండా చేసుకోవాల్సిన టెస్టులు, మందుల కోసం అయ్యే ఖర్చు భారంగా మారుతుండటంతో వారికి సేవలందించేందుకు ముందుకొచ్చింది. ఉచితంగా డాక్టర్ కన్సల్టేషన్, టెస్టులతో పాటు నెలకు సరిపడా బీపీ, షుగర్ టాబ్లెట్లను కేవలం రూ.100కే (ఈ మందులు బయటి మార్కెట్లో దాదాపు రూ.1,000 నుంచి రూ.2,000 వరకుంటాయి.) అందజేసి పేదల గుండెల్లో స్థానం సంపాదించుకుంది. కరోనా సమయంలో ఇబ్బందులు ఏర్పడిన పేద రోగులకు సేవలను కొనసాగించింది.

న్యూరో ఫిజిషియన్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ ఉచితంగా బీపీ, షుగర్ క్యాంపును నిర్వహిస్తుండటంతో ఆయన సేవలను నగరవాసులకు ఫోరం చేరువ చేసింది. ప్రతి నెలా మొదటి ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు బాగ్‌లింగంపల్లిలో నిర్వహించే క్యాంపుల్లో బీపీ, షుగర్ టెస్టులు ఉచితంగా చేస్తున్నారు. అవసరమైన వారికి మందులను అందజేస్తున్నారు. డాక్టర్ గోపాలం శివన్నారాయణతో పాటు డాక్టర్లు వై.మురళీ మనోహర్ రాజు, డాక్టర్ రవిశంకర్, డాక్టర్ గుగులోతు నాగు వైద్యసేవలందిస్తున్నారు. 30 మంది స్వచ్ఛంద కార్యకర్తలు క్యాంపు నిర్వహణకు సహకరిస్తున్నారు. నిర్విరామంగా ఎనిమిదేండ్ల నుంచి వంద క్యాంపులను పూర్తి చేశారు. వంద నెలలు పూర్తయిన సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 2న ఉదయం 10 గంటలకు బీపీ, షుగర్ వ్యాధులు-జీవనశైలిలో మార్పులు అనే అంశంపై సదస్సు ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో డాక్టర్ గోపాలం శివన్నారాయణతో పాటు గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్.ఎన్.రాజకుమారి పాల్గొనున్నారు.

హైదరాబాద్ సిటీజన్స్ ఫోరం నెలవారీగా బీపీ, షుగర్ క్యాంపుల నిర్వహణకే పరిమితం కాకుండా మెగా క్యాంపుల దిశగా అడుగులు వేసింది. నగరంలోని బస్తీలకు స్పెషాలిటీ వైద్య సేవలను తీసుకెళ్తున్నది. నగరంలో 12 మెగా క్యాంపులను నిర్వహించగా వేలాది మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు తీసుకున్నారు. బాగ్‌లింగంపల్లి, ముషీరాబాద్, కవాడీగూడ తాళ్లబస్తీ, అంబర్ పేట బతుకమ్మ కుంట, జియాగూడ, ఖైరతాబాద్ ఎం.ఎస్.మక్తా, బంజారాహిల్స్ ఎన్బీటీ కాలనీ తదితర బస్తీలవాసులకు అందుబాటులో మెగా క్యాంపుల్లో ఈఎన్టీ, గుండె, కంటి, డెంటల్, జనరల్ టెస్టులు చేసి ఉచితంగా మందులను అందించింది. దాతల సహకారంతో వెయ్యి మందికి ఉచితంగా కళ్ల జోళ్లను అందజేసింది. వీటితో పాటు హైదరాబాద్ సిటీజన్ ఫోరం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు 120 చార్టులతో స్కూళ్లు, కాలేజీలు, వివిధ సమావేశాల సమయాల్లో ప్రదర్శనకు పెడుతున్నది. జీవో 111పై శాస్త్రవేత్తలతో సదస్సు ఏర్పాటు చేసి పర్యావరణ అవసరంపై ప్రజల్లో శాస్త్రీయ అవగాహన కల్పించేందుకు కృషి చేసింది. వీటికి తోడు నల్లకుంట పద్మకాలనీ వరదలో మునిగిపోతుండేది. స్థానిక కాలనీ అసోసియేషన్లతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రూ.51 కోట్లతో నాలా రీ కన్‌స్ట్రక్షన్ చేయించి శాశ్వత పరిష్కారం చూపించింది.

ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలి : కె.వీరయ్య



ప్రజారోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని హైదరాబాద్ సిటీజన్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య కోరారు. ప్రభుత్వం నిధులను పెంచాలనీ, సరిపడా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వాస్పత్రులపై నమ్మకం పెరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రయివేటు దోపిడీ నుంచి కాపాడాలి : ఎం.శ్రీనివాసరావు



ప్రజలను ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడీ నుంచి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని హైదరాబాద్ సిటీజన్స్ ఫోరం జాయింట్ సెక్రెటరీ ఎం.శ్రీనివాసరావు గుర్తుచేశారు. బస్తీ దవాఖానాల రాక తర్వాత అంతకు ముందుకన్నా ప్రజలకు కొంత మేరకు ప్రాథమిక వైద్యం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. బస్తీ దవాఖానాలను మరింత బలోపేతం చేయడంతో పాటు మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులను ప్రభుత్వ రంగంలో పెంచాలని కోరారు. తద్వారా ప్రజలు అప్పులపాలై ప్రయివేటుకు వెళ్లకుండా వారిని ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బ్యాగులు మోయద్దనడం పెద్ద జోక్

రేవంత్‌రెడ్డి చరిత్రంతా బ్యాగులు మోయడమే
తెలంగాణను దోచుకుని రాహుల్‌గాంధీ అకౌంట్‌లో వేస్తున్నారు
రూ.1.5 లక్షల కోట్ల అప్పు చేసి కమీషన్లు దండుకుంటున్నారు : కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బ్యాగులు మోసి సీఎం అయిన రేవంత్‌రెడ్డిని పక్కన కూర్చోబెట్టుకుని బ్యాగులు మోయవద్దని కాంగ్రెస్ రాష్ట్ర కొత్త ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కె.తారకరామారావు విమర్శించారు. అప్పట్లో చంద్రబాబుకు బ్యాగులు మోస్తే ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానానికి రేవంత్ రెడ్డి బ్యాగులు మోస్తున్నారని ఆరోపించారు. మంచి మైక్‌లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలంటున్న రేవంత్ ఒక్క మంచి పని చేయలేదు కాబట్టే ఎవరూ మైక్‌లో చెప్పడం లేదని దెప్పిపొడిచారు. హైడ్రా విధ్వంసం, ఆర్‌ఆర్ ట్యాక్స్, భూకబ్జాలు, అంతులేని అవినీతితో కుప్పకూలిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్, మొన్ననే కొట్టుకపోయిన పెద్దవాగు, మునిగిన వట్టెం పంప్ హౌస్ ఇలా చెప్పడం మొదలుపెడితే రేవంత్ చెవుల నుంచి రక్తం కారటం ఖాయమన్నారు. శనివారం హైదరాబాద్‌లో చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండల మాజీ ఎంపీపీ గోవర్దన్ రెడ్డితో పాటు సుమారు 500 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రేవంత్ రెడ్డిని తిట్టని వ్యక్తి లేరన్నారు. జనవరి 26న ఖాతాల్లో డబ్బులు పడతాయని హామీ ఇచ్చి, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఒక్క పథకం కూడా అమలు చేయలేదని ఎత్తిచూపారు. కేసీఆర్ హయాంలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణ ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో విధ్వంసం, అరాచకాలతో కుప్పకూలిందని విమర్శించారు. హైడ్రా, మూసీ కూల్చివేతలతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని దెబ్బతీశారన్నారు. మేడ్చల్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య దురదష్టకరమని వాపోయారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా పది శాతం పనులు పూర్తిచేస్తే చేవెళ్లకు నీళ్లొస్తాయని గుర్తుచేశారు. కానీ, దాన్ని పక్కనపడేసి మూసీ సుందరీకరణ కోసం రూ.1,50,000 కోట్లు ఖర్చు చేసి కమీషన్లు దండుకొని, కాంగ్రెస్ అధిష్టానానికి పంపి తన పదవిని కాపాడుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి హయాంలో నీళ్ల పాతాళంలోకి, నిధులు ఢిల్లీకి వెళ్తున్నాయని ఎద్దేవా చేశారు. రుణమాఫీ, నిరుద్యోగ భృతి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఒక్క ఏడాదిలోనే రూ.1,50,000 కోట్ల అప్పు చేసి ఒక్క కొత్త పథకం కూడా ప్రారంభించలేదని విమర్శించారు. 450 మంది రైతులు, ఆటో డ్రైవర్లు, చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నా పట్టదా? అని నిలదీశారు. రాష్ట్రంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు, అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ కేసీఆర్ గెలిస్తేనే తెలంగాణ నిలబడుతుందని చెప్పారు.

టీటీటీసీఎఫ్‌సీ ఆధ్వర్యంలో నీరా కేఫ్

- సూత్రప్రాయంగా అంగీకారం
- కేజీకేఎస్ కృతజ్ఞతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

టాడీ టాపర్స్ కో ఆపరేటీవ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నీరా కేఫ్‌ను నిర్వాహించాలని టీజీటీడీసీ, బీసీ కార్పొరేషన్ సూత్రప్రాయంగా నిర్ణయించాయి. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన టీజీటీడీసీ, బీసీ కార్పొరేషన్ల సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కష్టారావుతో పాటు టీజీటీడీసీ ఎండీ, బీసీ సంక్షేమ శాఖ ఎండీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో నీరా కేఫ్ నిర్వాహణపై పలు విధాలుగా చర్చించారు. నీరా కేఫ్ భవనాన్ని తెలంగాణ టాడీ టాపర్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీటీటీసీఎఫ్‌సీ)కి అప్పగించనున్నారు. ఈ విషయాన్ని ఆ కార్పొరేషన్ బోర్డులో చర్చించిన తర్వాత అప్పగింత ప్రక్రియ పూర్తవుతుంది. టీజీటీడీసీ బోర్డు తీర్మానం ఆధారంగా రెండు కార్పొరేషన్ల మధ్య విధివిధానాలు, నిబంధనలు, షరతులు, ఆర్థిక బాధ్యతలు ఖరారు చేయబడతాయి. ఇందుకు ప్రత్యేక కృషి చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వానికి కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవీ రమణ, బెల్లంకొండ వెంకటరమణ కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకులపై దాడికి ఖండన

మంత్రి జూపల్లి అండతోనే కొల్లాపూర్‌లో దాడులు : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కొల్లాపూర్ నియోజకవర్గం నార్యానాయక్ తండాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ గూండాల దాడిని భారత రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ గూండాలు దాడి చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. సతాపూర్‌లో జరిగిన దాడి మరవకముందే బీఆర్ఎస్ శ్రేణులపై మరోసారి దాడి జరిగిన సంఘటన చూస్తే కాంగ్రెస్ అరాచకాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోందని అర్థమవుతోందని తెలిపారు. కాంగ్రెస్ నేతలు వరుస దాడులకు పాల్పడుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్రకే పరిమితమై అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ప్రజాపాలన అంటే పీకల్లోతు కష్టాల్లో ఉన్న ప్రజల గొంతు వినిపించిన వారిపై విచక్షణా రహితంగా దాడి చేయడమేనా? అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం నాటి ఎమర్జెన్సీ రోజులకు కొల్లాపూర్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు అండదండలతోనే ఈ విష సంస్కృతి రోజురోజుకూ పెరిగిపోతోందని తెలిపారు. ఇలాంటి దాడులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. ఈ అసమర్థ ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన నిలదీస్తూనే ఉంటామని తెలిపారు. పోలీసులు బాధ్యతగా వ్యవహరించి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ శ్రేణులపై దాడి దుర్మార్గం : హరీశ్‌రావు

కొల్లాపూర్‌లో బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ గూండాల దాడి దుర్మార్గమని మాజీ మంత్రి టి హరీశ్‌రావు విమర్శించారు. ఏడాది కింద వరకు శాంతియుతంగా ఉన్న రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హింస, నేరాలు పెరిగిపోతున్నాయని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొల్లాపూర్‌లోని నార్యానాయక్ తండాలో బీఆర్ఎస్ నాయకులపై జరిగిన దాడి ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. కాంగ్రెస్ వస్తే మార్పు వస్తుందని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఆ పార్టీ నాయకులను ఉసిగొల్పుతూ నిజంగానే మార్పు తెచ్చారని తెలిపారు. కాంగ్రెస్ మార్క్ ఎమర్జెన్సీని ఆ పార్టీ కొల్లాపూర్‌లో అమలు చేస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు గర్హనీయమని పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరుల దాడులు పెరిగిపోతున్నా పోలీసులు నిమ్మకునీరెత్తినట్టు ప్రవర్తిస్తున్నారని తెలిపారు. పోలీసులు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గ్యారెంటీలు అమలు చేయలేకే ఆరోపణలు

- సీఎం సర్టిఫికెట్ అవసరం లేదు : కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో గ్యారెంటీలు అమలు చేయలేక ప్రజల దృష్టి మరల్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి... బీజేపీపైనా, తనపైనా ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రానికి ప్రాజెక్టుల మంజూరు, నిధుల కేటాయింపు విషయంలో సీఎం బాధ్యతారాహిత్యంగానూ, వాస్తవాలకు విరుద్ధంగానూ మాట్లాడుతున్నారని విమర్శించారు. తాను నైతిక విలువలతో కూడిన రాజకీయాలకు ప్రాధాన్యమిస్తాననీ, రేవంత్‌రెడ్డిలా ఇష్టమొచ్చినట్టు మాట్లాడనని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీలో బీసీలకు కేటాయించిన 50 శాతం సీట్లలో 30 సీట్లలో బీసీయేతరులు గెలిచి లబ్దిపొందుతుంటే నోరుమూసుకుని ఎలా కూర్చుంటామని ప్రశ్నించారు. జనాభా ప్రాతిపదికన హక్కులు రావాలని బీజేపీ పోరాడుతున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందనీ, అదే సమయంలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు పెరిగాయని చెప్పారు. తనను బ్లాక్‌మెయిల్ చేసి బీజేపీని బెదిరించినంత మాత్రాన ఆయనపై ఉన్న వ్యతిరేకత పోదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పదిలక్షల రూపాయలతో తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ఇప్పటికే రెండుసార్లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చానని గుర్తుచేశారు. తెలంగాణకు టెక్స్‌టైల్ పార్కు, ఇండస్ట్రియల్ పార్కు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రీజినల్ రింగురోడ్డు వంటి ప్రాజెక్టులను తీసుకొచ్చామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుతో మ్యానిఫెస్టోను ప్రకటించిందనీ, అవన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

తనకు రేవంత్‌రెడ్డి రాసిన లేఖలో రూ.1,66,569.31 కోట్ల నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారనీ, కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రానికి కూడా అంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ఆ ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వం ఎక్కడైనా హామీ ఇచ్చిందా? మ్యానిఫెస్టోలో పెట్టిందా? అస్సలు రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఇచ్చింది? అని నిలదీశారు. రెండున్నర నెలల్లో అంత పెద్ద ప్రాజెక్టులు మంజూరవు తాయా? అని ప్రశ్నించారు. రీజినల్ రింగు రోడ్డును మంజూరు చేయించిందే తానని నొక్కి చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి కిలోమీటర్ మెట్రో విస్తరణకు రూ.234 కోట్లతో ప్రతిపాదిస్తే..కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని రూ.317 కోట్లకు పెంచుకున్నదని తెలిపారు. తొలిదశలో ఫలక్‌నుమా వరకు అయ్యే ఖర్చులో కేంద్రం రూ.1200 కోట్లు ఇచ్చిందని తెలిపారు. దాన్ని అఫ్జల్‌గంజ్‌లోనే ఆపేశారని విమర్శిం చారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ స్వతంత్రంగా అధికారంలోకి వస్తే మతపర రిజర్వేషన్లను రద్దు చేసి బీసీ, ఎస్టీ, ఎస్సీలకు కలుపుతామనే విషయానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. ముస్లింలకు ఇప్పటికే ఈబీసీ రిజర్వేషన్లు కల్పించామన్నారు.



ఏమీ మారలే..!

అదే నిర్లక్ష్యం.. అవే సమస్యలు

పెద్దాస్పత్రుల్లో వైద్య సేవలు అంతంతే..
వరుస ఫిర్యాదులతో సర్కార్ అసంతృప్తి
నిర్వహణలో సూపరింటెండెంట్ల విఫలం..!

నవతెలంగాణ-సిటీబ్యూరో

అదే తీరు.. అదే నిర్లక్ష్యం.. అవే సమస్యలు.. రోగుల ఇబ్బందులు.. ప్రభుత్వ దవాఖానాల పని తీరులో ఏ మార్పు రాలేదు. అరకొర వసతుల మధ్య వచ్చే రోగుల తాకిడికి పరీక్షించడంతోనే పనైపోతుందన్నట్టు వైద్యులుంటే.. సరిగా మందులు దొరక్క.. సకాలంలో పరీక్షలు కాక రోగులే కాదు.. వారి కుటుంబ సభ్యులూ హైరానా పడిపోతున్నారు. సమస్యలను పరిష్కరిం చడంలో ఆయా హాస్పిటల్స్ సూపరిం టెండెంట్స్ విఫలమవుతున్నట్టు ఆరో పణలు వినిపిస్తున్నాయి. వీరిపై నిత్యం సర్కార్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తు తున్నాయి. దీనికితోడు ఆస్పత్రుల నిర్వహ ణలోనూ సూపరింటెం డెండ్లు విఫలం చెందుతున్నట్టు ఆరోపణలు రావడంతో వీరిపై సర్కార్ గుర్రుగా ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఉన్న సర్కార్ పెద్దాస్పత్రుల పని తీరులో ఎలాంటి మార్పూ రాలేదు. జ్వరమో.. కడుపు నొప్పో.. ఇంకా ఏదైనా అనారో గ్యంతోనైనా పెద్దాస్పత్రులకు వెళ్తే అందే వైద్యం కంటే.. అక్కడి సమస్యలే మరింత బాధిస్తున్నాయని రోగులు చెబుతున్నారు. ఓపీ చిటీ తీసుకోవడం నుంచి వైద్యునికి చూపించి, పరీక్షలు చేయించుకోవడం, మందులు తీసుకోవడం వరకు పెద్ద ప్రయాసతో కూడుకున్నది. సమస్యలను పరిష్కరించాల్సిన ఆయా ఆస్పత్రుల సూపరింటెండెంట్లు విఫలమవుతుండంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైద్యులు రాసిన మందుల్లో సగం కూడా కౌంటర్లలో ఉండటం లేదు. ఉస్మానియా, గాంధీ, నిలోఫర్, ఈఎన్‌టీ ఇలా ప్రతి ఆస్పత్రి వద్ద ఇదే దుస్థితి. మందుల కొరత, వీల్‌చైర్లు, బెడ్లు, స్ట్రెచర్ల కొరత వేధిస్తూనే ఉన్నాయి. ఇటీవల గాంధీ, ఉస్మానియా, నిలోఫర్‌కు కొత్త సూపరిండెంటెండ్లు వచ్చినా.. వారి పనితీరు పట్ల సర్కార్ అసంతృప్తితో ఉన్నట్టు వినికిడి.

పెద్దాస్పత్రుల్లో పరికరాల కొరత

హైదరాబాద్ నగరంలోని పెద్దాస్పత్రుల్లో పరికరాలు, సామగ్రి కొరతతో రోగులు, వారి కుటుంబ సభ్యులకు తిప్పలు తప్పడం లేదు. స్ట్రెచర్లు, వీల్‌చైర్లతోపాటు కొన్ని చోట్ల సెలైన్ బాటిళ్లు పెట్టేందుకు స్టాండ్లు కూడా అందుబాటులో ఉండటం లేదు. మరోవైపు సిబ్బంది కొరత కారణంగా ఉన్న కొద్దిమంది రోగులకూ సరైన సేవలు చేయలే కపోతున్నారు.



గాంధీ, ఉస్మానియా, నిలోఫర్ లాంటి ఆస్పత్రులకు చికిత్స కోసం రాష్ట్రం నలుమూలల నుంచి నిత్యం వెయ్యి నుంచి 4 వేలమంది వరకు రోగులు వస్తుంటారు. వందల సంఖ్యలో ఇన్‌పేషెంట్లుగా చేరి చికిత్స తీసుకుంటారు. తాకిడికి తగ్గట్టు సౌకర్యాల్లేక ఇబ్బందులు పడుతు న్నారు. పేషెంట్ కేర్ విభాగం సిబ్బంది సైతం లేకపోవడంతో రక్త పరీక్షలు, స్కానింగ్‌కు తీసుకెళ్లడానికి రోగుల్ని వీల్‌చైర్లపై కూర్చోబెట్టి వారి కుటుంబ సభ్యులే ఎటు వెళ్లాలో తెలియక వార్డుల్లో తిరిగి వెతుక్కోవాల్సి వస్తోంది.

'సరోజినిదేవి'లో వైద్యుల కొరత..!

కంటి శస్త్రచికిత్సలోనూ జాప్యం జరుగుతోంది. సరోజినీదేవి కంటి ఆస్పత్రికి సోమ, మంగళ, బుధవారాల్లో దాదాపు వెయ్యి మందికి పైగా రోగులు వస్తుంటారు. వీరిలో దాదాపు 50శాతం మందికి శుక్లాలు, 30 శాతం మందికి ఆపరేషన్లు చేయాల్సి ఉంటుంది. ఇక్కడ 9 మంది ప్రొఫెసర్లు ఉండాలి కానీ.. ఇంకా కొన్ని ఖాళీ పోస్టులే దర్శనమిస్తున్నాయి. అసోసియేట్ ప్రొఫెసర్లు నలుగురికి తక్కువ మందే ఉన్నారు. 18 మందికిగాను సగం కూడా అసిస్టెంట్ ప్రొఫెసర్లు లేరు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు 9 చాలా కాలంగా ఖాళీగా ఉన్నాయి. దీంతో కార్నియా, రెటినా, మెల్లకన్ను సరి చేసే విభాగాల్లో రోగులు రోజుల తరబడి శస్త్ర చికిత్సల కోసం ఎదురు చూడాల్సి వస్తోంది.

ఉస్మానియాలో నేలబారు వైద్యం

ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో ప్రొఫెసర్ల బదిలీలతో వైద్య సేవల్లో తీవ్ర జాప్యం ఏర్పడుతోంది. సూపర్ స్పెషాల్టీ, స్పెషాల్టీ విభాగాల్లో 65 మంది వివిధ విభాగాల ప్రొఫెసర్లు బదిలీ అయ్యారు. వీరి స్థానంలో కొందరే చేరగా.. దాదాపు మరో 15 పోస్టుల వరకు ఖాళీగా ఉన్నట్టు సమాచారం. జనరల్ వార్డు వద్ద పరిస్థితి దారుణంగా ఉంది. పడకలన్నీ నిండిపో తున్నాయి. కొందరు రోగులను నేలపై పడుకోబెట్టి వైద్యం అందించాల్సిన దుస్థితి ఏర్పడింది. కొందరికి స్ట్రెచర్‌పైనే చికిత్స అందిస్తున్నారు.

నిలోఫర్, ఈఎన్‌టీలో ఇక్కట్లు..!

నిలోఫర్ ఆస్పత్రిలో ఇరుకైన గదిలో వరుసలో నిలబడి ఓపీ చీటి తీసుకోవడానికి చిన్నారుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. రక్త, మూత్ర, స్కానింగ్, ఎక్స్‌రే పరీక్షలకు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. విటమిన్ బీ, విటమిన్ బీ 12 వంటి పరీక్షలకు బయటకు పంపిస్తున్నారు. కోఠిలోని ప్రభుత్వ చెవి, ముక్కు, గొంతు (ఈఎన్‌టీ) హాస్పిటల్‌లో వైద్యుల కొరత వేధిస్తోంది. ఉదయం 8 గంటలకే రోగులు బారులు తీరుతున్నారు. నిత్యం 1500-2000 మందికి చూస్తున్నారు. ఇక్కడ 20 మంది బదిలీ అయితే ఒక్క అసిస్టెంట్ ప్రొఫెసర్ మాత్రమే వచ్చినట్టు సమాచారం.

ఆస్పత్రులపై సర్కార్ అసంతృప్తి

గతేడాది అక్టోబర్ 21న గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి బాధ్యతలు తీసుకోగా, జులై 23న ఉస్మానియా సూపరింటెండెంట్‌గా డాక్టర్ రాకేశ్ సహాయ బాధ్యతలు చేపట్టారు. నిలోఫర్ సూపరింటెండెంట్‌గా జనవరి 28న డాక్టర్ రవికుమార్ చార్జి తీసుకున్నారు. వీరందరూ ఆయా విభాగాల్లో నైపుణ్యం గల డాక్టర్లే. రోగులకు వైద్యం అందించడంలో మంచి పేరు సంపాదించారు. కానీ ఆస్పత్రుల నిర్వహణలో మాత్రం విఫలమవుతున్నారని విమర్శలు వస్తున్నాయి. సంఘాలు, యూనియన్లు, స్టాఫ్ అసోసియేషన్లను కంట్రోల్ చేయడం లేదని ఆయా ఆస్పత్రుల్లో గుసగుస వినిపిస్తోంది. ఆయా హాస్పిటల్‌పై ప్రజా ప్రతినిధులు, మీడియా, ప్రజలు వరుసగా ఫిర్యాదులు చేస్తున్నట్టు సమాచారం. రోగులకు సకాలంలో చికిత్స అందివ్వడం లేదని, అడ్మిషన్ల ప్రాసెస్ ఆలస్యం అవుతుందని, బెడ్లు సమకూర్చడం లేదని ఫిర్యాదు లున్నాయి. సీనియర్ డాక్టర్లను ఫాలో అప్ చేయడం లేదని, టెస్టుల కోసం రోజుల తరబడి ఎదురు చూడాల్సి వస్తోందని, సెక్యూరిటీ తీరు సరిగా లేదని, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ ప్రవర్తన వంటి అంశాలపై నిత్యం ఫిర్యాదులు అందుతున్నట్టు సమాచారం. ఈ విషయమై కొందరు ప్రజాప్రతినిధులు కూడా ఉన్నతాధి కారులు, మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్టు తెలు స్తోంది. సమస్యలను పరిష్కరించడం ప్రస్తుత సూపరిం టెండెంట్లతో సాధ్యం కావడం లేదని స్వయంగా ఆయా హాస్పిటల్స్ సిబ్బందే చర్చించుకోవడం విస్మయానికి గురి చేస్తోంది.



ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్‌లోని ఐఎస్‌సదన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న రోడ్డులో దుర్గా భవాని నగర్ కాలనీలో ఎక్కడ పడితే అక్కడ చెత్త పడేస్తున్నారు. దీంతో ఆ ప్రాంత మంతా దుర్గంధంగా మారుతోంది.

రహదారి పక్కన చెత్తా చెదారం

ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నవతెలంగాణ-చంపాపేట్

సకాలంలో పన్నులు చెల్లించాలి

కమిషనర్ బి.వెంకట్రామ్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి పురపాలక సంఘం ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి.. జల్‌పల్లి అభివృద్ధికి సహకరించాలని, బకాయా పన్నుపై పడే వడ్డీ నుండి కూడా బయటపడతారని కమిషనర్ బి.వెంకట్రామ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగియడానికి వస్తున్నందున ఇంటి పన్ను బకాయిలు ఉన్నవారు తక్షణమే చెల్లించాలన్నారు. తమ తమ వార్డులలో అందుబాటులో ఉన్న సంబంధిత బిల్ కలెక్టర్, లేదా వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ కార్యాలయం కౌంటర్ నందు చెల్లించగలరని తెలిపారు. మొండి బకాయిదారులకు రెడ్ నోటీసు ఇవ్వడం జరుగుతుందని, స్పందించని యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్ హెచ్చరించారు.

యువతలో మూత్ర సమస్య..!



- ఏఐఎన్‌యూలో సరికొత్త పరిష్కారం
- ఔట్ పేషెంట్ పద్ధతిలో వెసులుబాటు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) వైద్యులు మూత్ర సంబంధిత సమస్యలకు ఓ సరికొత్త, అత్యాధునిక, విప్లవాత్మక పరిష్కారం చూపించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన 38 ఏండ్ల వ్యక్తి మూత్రవిసర్జనకు చాలా ఇబ్బంది పడుతున్నారు. పదే పదే వెళ్లాల్సి రావడం, అక్కడకు వెళ్లాక సరిగా విసర్జన కాకపోవడం, మళ్లీ బ్లాడర్ నిండుగా ఉన్నట్టు అనిపించడం లాంటి ఇబ్బందులు అతడికి ఉన్నాయి. ఈ పరిస్థితిని ప్రైమరీ బ్లాడర్ నెక్ అబ్‌స్ట్రక్షన్ (పీబీఎన్ఓ) అంటారు. మూత్ర సమస్యలు వేధిస్తున్న 55ఏండ్లలోపు పురుషుల్లో దాదాపు 33-45శాతం మందికి పీబీఎన్ఓ ఉంటుంది. అలాగే దిగువ మూత్రనాళ లక్షణాలు (ఎల్‌యూటీఎస్) ఉన్నవారికి పీబీఎన్ఓ ఎక్కువగానే కనిపిస్తుంది. దీని పరిష్కారానికి ఏఐఎన్‌యూ వైద్యులు ఐటీఇండ్ అనే సరికొత్త పరికరాన్ని ఎంచుకున్నారు. ఇది తాత్కాలికంగా అమర్చే చిన్నపాటి పరికరం. దేశంలోనే అతికొద్ది కేంద్రాల్లోనే ఇది అందుబాటులో ఉంది. ఇప్పటి వరకు 8 మంది పేషెంట్లకు విజయవంతంగా ఈ చికిత్సను ఏఐఎన్‌యూ అందించింది. దీని గురించి ఏఐఎన్‌యూకు చెందిన కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ మద్దూరి విజయ్ కుమార్ శర్మ వివరాలను వెల్లడించారు. "ఈ పరికరాన్ని మూత్ర నాళంలో బ్లాడర్ నెక్ వద్ద అమర్చి 7 రోజుల తర్వాత తీసేస్తారు. ఈ సమయంలో బ్లాడర్ నెక్ వద్ద మూత్రం సులభంగా పోయేందుకు వీలుగా మూడుచోట్ల ఛానల్స్ ఏర్పాటవుతాయి. 7 రోజుల తర్వాత ఈ పరికరం తీసేసినా, ఆ ఛానల్స్ అలాగే ఉంటాయి. దాంతో మూత్రవిసర్జన మామూలుగా అవుతూ.. రోగులకు సమస్య ఉన్నట్లే దాదాపుగా తెలియదు. ఇదంతా మినిమల్లీ ఇన్వేజివ్ పద్ధతిలోనే చేస్తారు. ఎక్కడా కణజాలాలు కోయాల్సిన అవసరమే ఉండదు. పైపెచ్చు, సాధారణంగా యూరాలజీ శస్త్రచికిత్సలు చేసినప్పుడు లైంగిక సామర్థ్యం చాలా వరకు తగ్గుతుంది గానీ, ఇందులో దానిపై ఎలాంటి ప్రభావం పడదు" అని తెలిపారు.



జి స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

నిరసన వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు

నవతెలంగాణ-హయత్ నగర్

అధిక ఫీజులు వసూలు చేస్తున్న జి స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆ పాఠశాల విద్యార్థుల తల్లీదండ్రులు శనివారం హయత్ నగర్ జి స్కూల్ నుండి హైవే బావర్చి వరకు ర్యాలీగా వెళ్లి..నిరసన వ్యక్తం చేశారు. ప్రతి తరగతికి విద్యార్థుల తల్లీదండ్రుల నుండి 30% నుండి 50% వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని గత పది రోజులు నుండి విద్యార్థుల తల్లీదండ్రులు హయత్ నగర్ జి స్కూల్ ముందు నిరసనలు తెలియజేస్తూ తమ ఆవేదనలను వెళ్ళగక్కు తున్నారు. తదనంతరం విద్యార్థుల తల్లీదండ్రులు మాట్లాడుతూ గతంలో మాదిరిగా ఫీజులు వసూలు చేయకుండా ఈ ఏడాది 30 నుండి 50% వరకు ఫీజులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంపై జి స్కూల్ యాజమాన్యాన్ని "నవతెలంగాణ" వివరణ కోరగా.. తాము 10 నుండి 15% వరకు మాత్రమే అన్ని వసతులు కల్పించి.. ఫీజులు వసూలు చేస్తున్నామని తెలిపారు.

గడ్డి అన్నారం మార్కెట్‌లో
హమాలీలకు గుర్తింపు కార్డులు అందజేత



మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ -ఎల్బీనగర్

గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్ కూరగాయల మార్కెట్‌లో పనిచేసే దాదాపు 75 మంది హమాలీ సోదరులకు శనివారం మార్కెట్ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు, సీఐటీయూ నాయకులతో కలిసి హమాలీలకు గుర్తింపు లైసెన్సులను శనివారం అందజేసినట్టు మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా మార్కెట్లో పని చేసే హమాలీలకు గుర్తింపు లైసెన్స్ ఇవ్వలేదు అన్నారు. మా పాలకవర్గం వచ్చిన తర్వాత బాటసింగారం పండ్ల మార్కెట్లో, ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్లో నిరంతరం శ్రమించే హమాలీలకు గుర్తింపు కార్డు, లైసెన్సులు ఇవ్వడం జరిగిందన్నారు. లైసెన్సులతో పాటు వారికి ప్రమాద బీమా, రెండు జతల దుస్తులు కూడా అందజేస్తామన్నారు. హమాలీలు రైతులతో, వ్యాపారులతో, వినియోగదారులతో క్రమశిక్షణతో, సత్ప్రవర్తనతో మెలగాలని కోరారు. వారికి రావాల్సిన ప్రయోజనాలను మార్కెట్ పరంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. హమాలీ సోదరులను కుటుంబ సభ్యులుగా భావిస్తామని, వారికి ఏ సమస్య వచ్చినా దగ్గరుండి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సిహెచ్ భాస్కరాచారి, ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, వహీద్, పాలకవర్గ సభ్యులు బండి మధుసూదన్ రావు, పన్యాల జైపాల్ రెడ్డి, నవరాజ్, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, మేకం లక్ష్మి, దోమలపల్లి అంజయ్య, నరసింహ, ఇబ్రహీం, సీఐటీయూ నాయకులు వీరయ్య చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల కూల్చివేతలు నిరంతర ప్రక్రియ



డిప్యూటీ కమిషనర్

నవతెలంగాణ- హయత్‌నగర్

రహదారులను, పాదచర్ల రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వాటిపై నిరంతరం కూల్చివేతలు జరుగుతాయని హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య హెచ్చరించారు. శనివారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సహారా మొదటి గేటు నుండి రెండో గేటు వరకు రోడ్లు ఆక్రమించి షెడ్లు, నివాస స్థలాలు, దుకాణాలు అక్రమంగా నిర్మించిన వారిపై చర్యలు తీసుకుని..ఆ నిర్మాణాలను వనస్థలిపురం పోలీసుల సహాయంతో కూల్చివేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తరచూ పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని వాహనదారులకు ట్రాఫిక్ లేకుండా ఉండేందుకుగాను రోడ్ల ఆక్రమించిన వారి షెడ్లను కూల్చివేస్తామని తెలిపారు. కూల్చివేతలు జరుగుతున్న సమయంలో ఓ మహిళ.. అధికారులపై కోపంతో ఊగిపోవడంతో కొంతసేపు అక్కడ గొడవ జరిగింది. ఆ సమయంలో ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు ఆమెను అదుపు తీసుకోవడంతో అక్కడ గొడవ సద్దుమణిగింది. దీంతో అక్కడి నుండి జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే వెళ్లిపోయారు.

కొత్త బార్ అసోసియేషన్
హాల్‌ను ప్రారంభించిన హైకోర్టు జడ్జి



నవతెలంగాణ-హయత్‌నగర్

కొత్త బార్ అసోసియేషన్ హయత్‌నగర్ హాల్‌ను శనివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి సాంకోశి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో కొత్త కోర్టు భవనములు, కాక్షిదారులకు వాష్ రూమ్‌లు, ఖాళీగా ఉన్న కోర్టుకు జడ్జిని నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అడ్మిన్ జడ్జి, హై కోర్టు జడ్జి బి. విజయసేన రెడ్డి, హై కోర్టు జడ్జి నర్సింగరావు నందికొండ, రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపాల్, డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శశధర్ రెడ్డి, జయప్రసాద్, సల్మా ఫాతిమా, న్యాయవాదుల పరస్పర సహకార సంగమ్ అధ్యక్షులు పిల్లరిశెట్టి శ్రీనాథ్, టీం సభ్యులు, బార్ కౌన్సిల్ మెంబెర్స్, సీనియర్ న్యాయవాధులు, హయత్‌నగర్ కోర్టు కార్యనిర్వాహక సభ్యులు, మహిళా న్యాయవాధులు, పోలీస్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నిస్వార్థ రాజకీయం చేసేవారికే మంచి గుర్తింపు

- రాజకీయాన్ని వ్యాపారం చేయకూడదు
- మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నిస్వార్థంగా రాజకీయం చేసిన వారు సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంటారని, నూతనంగా రాజకీయం చేస్తున్న యువత రాజకీయాలను వ్యాపారం చేయకూడదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 14వ డివిజన్ అమెరికన్ టౌన్ షిప్ కాలనీ, డ్రీమ్ లేక్ సీటీ కాలనీల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్క రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పేద ప్రజలకు అందుబాటులో ఉండి నిస్వార్థంగా రాజకీయం చేయాలి కానీ.. రాజకీయ వ్యాపారం చేయకూడదన్నారు. అలాంటి వారికే సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంటారని, వ్యాపార రాజకీయాలు చేసిన వారు ప్రజలకు దూరమవుతున్నారని అన్నారు. ఈ సమ్మేళనంలో మాజీ కార్పొరేటర్ జెనిగ భారతమ్మ కొమరయ్య యాదవ్, మాజీ సర్పంచ్, గడ్డన్నారం మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు బొర్ర జగన్ రెడ్డి, నాయకులు జెనిగ శ్రీనివాస్ యాదవ్, కాలనీ వాసులు సైదాసాబ్, సాయినాథ్, విశాల్, హుస్సేన్ బాయ్, సయ్యద్, అబిడ్ అలి, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపవాస దీక్షలకు
ఆటంకాలు లేకుండా చూడండి

ఎమ్మెల్యే బలాల



నవతెలంగాణ-మలక్‌పేట్

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష లకు ఆటంకం లేకుండా చూడాలని ఎమ్మెల్యే బలాల అన్నారు. పార్టీ కార్యాలయంలో వివిధ అధికారులు, ముస్లిం పెద్దలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. మసీదుల దగ్గర పారిశుధ్యం లోపించకుండా మురుగు పూడికలు తీసి బ్లీచింగ్ చల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, టీజీఎస్పీడీసీఎల్, శానిటేషన్, వివిధ శాఖల అధికారులు, చౌని డివిజన్ కార్పొరేటర్ సలాం షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేసినా సమాజ సేవ చేస్తా



జీఎస్ఐ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సౌత్ రీజియన్ ప్రధాన కార్యదర్శి మదిరి సత్యనారాయణ

నవతెలంగాణ-నాగోల్

జీఎస్ఐ సంస్థలో పరిపాలన అధికారిగా పని చేసిన జీఎస్ఐ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సౌత్ రీజియన్ ప్రధాన కార్యదర్శి మధిర సత్యనారాయణ పదవీ విరమణ పొందాడు. నాగోలు డివిజన్‌లోని బండ్లగూడలో ఉన్న జీఎస్ఐ సంస్థలోని మల్టీపర్పస్ హాల్లో జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవీ విరమణ పొందిన మధిర సత్యనారాయణ కుటుంబ సభ్యుల సన్మాన కార్యక్రమానికి జీఎస్ఐ సంస్థ అడిషనల్ డైరెక్టర్ జనరల్ సూరజ్ దామోజీ పట్టభాజే ముఖ్య అతిథిగా హాజరై వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మదిరి సత్యనారాయణ మాట్లాడుతూ పదవీ విరమణ చేసినా తన మిగిలిన జీవితాన్ని సమాజ సేవకు అంకితం ఇస్తానని అన్నారు. తాను జీఎస్ఐలో 1985లో లోవర డివిజన్ క్లర్క్‌గా చేరానని , తర్వాత 1996లో అప్పర్ డివిజన్ క్లర్క్ పదోన్నతి పొందినట్టు తెలిపారు. అలాగే 2007లో అసిస్టెంట్ అనగా సూపరింటెండెంట్ పదోన్నతి పొందనని తెలిపారు. 2023 సెప్టెంబర్‌లో పరిపాలన అధికారిగా పనిచేసినట్టు పేర్కొన్నారు. అనంతరం పట్టభాజే మాట్లాడుతూ మధిర సత్యనారాయణ ఒకవైపు ఉద్యోగానికి, మరోవైపు ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా జీఎస్ఐ సంస్థ ఉద్యోగులకు గడిచిన 40 సంవత్సరాలుగా ఎన్నో సేవలు అదించారని కొనియాడారు. యువ అధికారులు సత్యనారాయణను స్ఫూర్తిగా తీసుకొని తోటి ఉద్యోగులకు సహాయ, సహకారాలు అందించేందుకు ముందుకు రావాలని సూచించారు. జీఎస్ఐ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు ఎల్‌పి సింగ్, ఎస్ఎన్ పాత్ర, అన్షుమన్ ఆచార్య, అర్ సచిన్, హర్మోహన్ మిషరా, ఎస్ తారకేశ్వర్ రావు, కబీరాజ్ సెతి, డి. రాజగోపాల్, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఆదర్ల మహేష్, జె రాజశేఖర్, ఎమ్ చెక్రేశ్వర్, బి. శ్రీనివాస రావు, బి.ఆనంద్ కుమార్, కిషోర్ కుమార్, ఏ. శివ శంకర్, డి.దయానంద్, ఈ. చంద్రయ్య, పిసి మైథు, పి.స్వామి గౌడ్, జె సాయిబాబా, కె. అనిల్ కుమార్, నితీష్ కుమార్, అనురాధ, జాన్సీ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ - హయత్‌నగర్

ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్, డిఫెన్స్ కాలనీకి చెందిన మలిపెద్ది అనురాగ్ రెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. గత నెల 26న రోజు మాదిరిగా ఆఫీసుకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. కానీ ఇప్పటికీ తిరిగి రాకపోవడంతో తోటి ఉద్యోగస్తులను, బంధువులను, స్నేహితులను ఆరా తీయగా ఎలాంటి ఆచూకీ లభించలేదు. దీంతో అతని కుటుంబ సభ్యులు హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'విద్యార్థుల్లో
నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు'



నవతెలంగాణ-ఎల్బీనగర్

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వివేకానంద నగర్‌లోని పాణినీయ మహా విద్యాలయ పాఠశాలలో శనివారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నమూనాలను పాణినీయ మహా విద్యాలయ పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయని అన్నారు. చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న అభివృద్ధిని విద్యార్థులు గమనించాలని సూచించారు. ఆలోచన శక్తిని విద్యార్థులు పెంచుకోవాలన్నారు. అప్పుడే నేటి విద్యార్థులు రేపటి విద్యావేతలు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం సతీష్, జోనల్ కోఆర్డినేటర్ రవికుమార్, డి.నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఎండా కాలం జరభద్రం

పద్మజ ఆస్పత్రి ఎండీ డాక్టర్ నర్సింగ్ రావు



నవతెలంగాణ-చంపాపేట్

వేసవి కాలం మొదలవ్వడంతోనే ఎండలు దంచి కొడుతున్నాయని పద్మజ ఆస్పత్రి ఎండి డాక్టర్ ఎస్. నర్సింగ్ రావు అన్నారు. మార్చి రెండో వారానికే నిప్పులు చిమ్ముతున్న భానుడితో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారని చెప్పారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు కూడా కనిష్ఠ స్థాయిలోనే నమోదైన ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, మండుతున్న ఎండలతో తల్లడిలుతున్న జనాలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వేసవి తీవ్రత పెరుగుతున్నందున తప్పనిసరిగా ఇండ్ల నుంచి బయటికి వచ్చేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే గొడుగులు, టోపీలు, స్కార్ఫ్‌లను తలపై ధరించాలని సూచించారు. ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు నీటిశాతం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ఎండలో ఎక్కువగా తిరిగినప్పుడు కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, చెరుకురసం, పండ్లు తీసుకోవడంతోపాటు వోఆర్ఎస్‌ను వాటర్లో కలుపుకొని తాగితే మంచిదన్నారు. మధ్యాహ్నం సమయంలో పిల్లలు ఆడుకునేందుకు అనుమతించొద్దు అని తల్లీదండ్రులకు సూచించారు.

వేసవిలో ఆహారం..

పోషక విలువలు ఉన్న ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి. మద్యం, కాఫీ, టీ, ధూమపానానికి దూరంగా ఉండాలి. మసాలాలు తగ్గించాలి. కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండాలి. చికెన్, మటన్ వంటి వాటిని వేసవిలో తినకపోవడమే మంచిదన్నారు. తరచూ నీటిని తీసుకోవాలి.

నేటి యువతకు మీనాక్షి నటరాజన్ ఆదర్శం

రాష్ట్ర రాజకీయాల్లో నూతన శకం ప్రారంభం : కేఎల్ఆర్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి రాజకీయ నేతలకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదర్శంగా నిలుస్తున్నారని ఆ పార్టీ నేత, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కొనియాడారు. ఈ మేరకు శనివారం గాంధీభవన్‌లో మీనాక్షి నటరాజన్‌ను కేఎల్ఆర్ మర్యాదపూర్వకంగా కలిసి, ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ హంగు ఆర్భాటాలకు దూరంగా ఉంటూ, నేటి రాజకీయ నాయకులకు భిన్నంగా ఉంటున్నారని చెప్పారు. మీనాక్షి నటరాజన్ రాకతో తెలంగాణలో కాంగ్రెస్ మరింత బలోపేతం అయ్యేందుకు దోహదపడుతుందన్నారు. యువత, మహిళలు ఆమెను స్ఫూర్తిగా తీసుకుని రాజకీయాల్లో రావాలని పిలుపునిచ్చారు. ఫ్లెక్సీల్లో కాదు -జనంలో ఉండాలన్న మీనాక్షి నినాదం కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహానిస్తుందని అన్నారు.

సీపీఐ(ఎం) బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ శాఖ కార్యదర్శిగా శేఖర్ యాదవ్



నవతెలంగాణ- బడంగ్ పేట్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శిగా వి శేఖర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో స్థానిక, ప్రజా సమస్యలను పరిష్కరించాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ శాఖ శనివారం ప్రత్యేక సమావేశాన్ని సాయి నగర్‌లో నిర్వహించింది. ఈ సమావేశంలో కామ్రేడ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ మాట్లాడుతూ కేంద్రంలో 3వ సారి బీజేపీ అధికారంలో వచ్చినప్పటి నుండి ప్రజలపై అనేక ధరలు మోపుతుందని, అదే విధంగా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28వ తేదీ నుండి బడంగ్ పేటలో స్థానిక, ప్రజా సమస్యలపై పాదయాత్ర నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. బాలాపూర్ మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు భూ అక్రమాలకు పాల్పడినా పట్టించుకునే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం.యాదయ్య రామ్మోహన్ గౌడ్, ఐలేష్, చక్రవర్తి.. సీపీఐ(ఎం)పార్టీ శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

నవతెలంగాణ

8

మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్

ఆదివారం | మార్చి 02, 2025 | www.navatelangana.com

అత్వెల్లి జిల్లా పరిషత్ స్కూల్లో జాతీయ సైన్స్ డే



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన 50 నూతన ఆవిష్కరణలను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. అంతకుముందు సైన్స్ ప్రదర్శనను హెచ్ఎం మాణిక్యాలరావు ప్రారంభించారు. సైన్స్ ఎగ్జిబిషన్ అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు జీవితంలో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడపనవీన్, పద్మలత, రంగారావు, వసీం, మంజుల, రాంబాబు, ప్రభాకర్, రీతు, విజయలక్ష్మి, సోనీ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

చికెన్, కోడిగుడ్డులో ఎక్కువ ప్రోటీన్ : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవతెలంగాణ - చర్లపల్లి

చికెన్‌పై సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని, రైస్, రోటి కంటే చికెన్, కోడి గుడ్డు ఆరోగ్యానికి మేలు చేస్తుందన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మల్లాపూర్ చికెన్ సెంటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత చికెన్, ఎగ్ మేళాకు హాజరైఎమ్మెల్యే మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో వచ్చిన అపోహలను నమ్మొద్దన్నారు. 70 డిగ్రీల వరకు ఉడక పెట్టి తింటే ఎలాంటి వైరస్ సోకదనీ ప్రపంచ ఆరోగ్య సంస్థనే(డబ్ల్యూహెచ్ఓ) చెప్పిందన్నారు. అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రోటీన్ ఇచ్చేది చికెన్, కోడిగుడ్డు మాత్రమేనన్నారు. తాను చికెన్ తింటున్నానని, అందరూ తినాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉస్మాన్, అల్లాడి కృష్ణ, చికెన్ సెంటర్ యాజమాన్యాలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి



- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని అనుపురం వద్ద గౌతమ్ మోడల్ స్కూల్‌లో జరిగిన సైన్స్ ఫేర్‌కు ముఖ్యతిథిగా హాజరయ్యారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. సైన్స్ ఫేయిర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శేషు కుమారి, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జైరత్న రెస్టారెంట్ ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కృష్ణనగర్ మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన జైరత్న రెస్టారెంట్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వినియోగదారులకు న్యాణమైన ఆహార పదార్థలు అందజేస్తూ వారి మన్ననలు పొందాలని రెస్టారెంట్ యజమాని ఎండీ ఖాదర్, పి.శ్రీనివాసరావులకు సూచించారు. మంచి లాభాలతో వ్యాపారం సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాదం చారి, మల్లేష్ గౌడ్, కృష్ణ, కోటి రెడ్డి, నిస్సార్, అహ్మద్ గోరి, దండెం నరేందర్ పాల్గొన్నారు.

సోమనందరావు సేవలు మరవలేనివి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

అడబాల సోమ నందరావు సేవలు మరవలేనివని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం డాక్టర్ ఏఎస రావు నగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో అడబాల సోమ నంద రావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఫర్ ఉమెన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోమనందరావు కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు చేసిన సేవలు మరువ లేనివన్నారు. ఆయన బాటలో వారి కుటుంబ సభ్యులు ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా సోమనందరావు కుమారులును అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పావనీ మహిపాల్ రెడ్డి, కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు రత్న కుమారి, ప్రతినిధులు దత్తు, కృష్ణారెడ్డి, సుకెందర్ రెడ్డి, పాల్గొన్నారు.

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీలో కరాటే గ్రేడింగ్ టెస్టు



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట హెచ్‌బీ కాలనీ డివిజన్ వార్డు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కరాటే గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యతిథిగా హాజరై ప్రతిభ కనబరిచిన వారికి బెల్ట్‌లు అందజేశారు. భవానీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ అండ్ గ్రాండ్ మాస్టర్ పురస్కార్ బ్లాక్ బెల్ట్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కరాటే నేర్చుకోవడం అందరికీ అవసరం అన్నారు. చిన్నతనం లోనే కరాటే మీద దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం హర్ష వర్ధన్‌రెడ్డి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, కొత్త రామా రావు, నాయకులు మహిపాల్ రెడ్డి, కత్తుల రాజు కుమార్ తదితరులున్నారు.

అరోరా కళాశాలలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-బోడుప్పల్

రక్తదానం చేస్తే ఆపదలో ఉన్న వారికి ఎంతో తోడ్పడుతుందని అరోరా కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్ జట్ల అన్నారు. శనివారం అరోరా కళాశాలలో సీఎస్ఐ(కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా) స్టూడెంట్ బ్రాంచ్, ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) విద్యార్థులు, సీఎస్ఐ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నాయకత్వంలో గాంధీ వైద్య కళాశాల, యూత్ ఫోర్ జాబ్స్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్ జట్ల, ఎంసీఏ హెచ్ఓడీ సుందరం, ఎంబీఏ హెచ్ఓడీ సంతోష్ కుమార్, సీఎస్ఐ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ శివరంజన్ దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ జట్ల మాట్లాడుతూ రక్తందానం చేస్తే ఓ నిండు ప్రాణాన్ని కాపాడే వీలుందన్నారు. శివరంజన్ దాస్ మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తం దానం చేస్తే ప్రమాదాల్లో గాయపడిన వారిని రక్షించడానికి వీలు కలుగుతుందని తెలిపారు.

ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ సహజం

- ఈడీ మయాంక్ మిట్టల్
- జలమండలిలో 12 మంది ఉద్యోగులు పదవీ విరమణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, తాము అందించిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని ఈడీ మయాంక్ మిట్టల్ అన్నారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదవీ విమరణ పొందిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం జీవితం ఆనందంగా, సంతోషంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 12 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరిలో ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామితో పాటు పలు స్థాయిల్లో పనిచేసే ఉద్యోగులు ఉన్నారు. వీరందరిని జలమండలి అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి జలమండలికి అందించిన సేవలను పలువురు గుర్తు చేశారు. ఉద్యోగ జీవితంలో ఆయన ఎంతో నిబద్ధత, అంకిత భాంతో సేవలందించారన్నారు. వారి కృషి, అందించిన సేవలు ఇతర ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్-2 స్వామితోపాటు పనిచేసిన కొందరు అధికారులు, సహచరులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు మాట్లాడూ భావోద్వేగానికి గురయ్యారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజ నాలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్-1 అమరేందర్ రెడ్డి, పీ అండ్ ఏ సీజీఎం మహ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎం సరస్వతి, అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎలక్ట్రికల్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ అభ్యర్థులకు ఉచిత శిక్షణా తరగతులు

- తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు మాజీ సభ్యుడు నక్క యాదగిరి

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎలక్ట్రికల్ చదివిన అభ్యర్థుల కోసం సాఫ్ట్‌వేర్ రంగంలో శిక్షణతో పాటు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్టు తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు మాజీ సభ్యుడు నక్క యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయివేటు సెక్టార్‌లో పని చేస్తున్న ఎలక్ట్రీషన్ల కోసం ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు మింట్ కాంపౌండ్ ఆవరణలోని డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తి భవన్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్టు తెలిపారు. శిక్షణ పొందే అభ్యర్థులు ముందుగా వారి పేరును నమోదు చేసుకోవాలలని తెలిపారు. ప్రయివేటు, సాఫ్ట్‌వేర్, ఇండస్ట్రియల్, కమర్షియల్ కాంప్లెక్స్‌లో గానీ గహ సమయంలో ఎలక్ట్రికల్ వత్తిని, పని చేస్తున్న వ్యక్తుల కోసం ఈ సదవశాన్ని ప్రతి ఎలక్ట్రీషన్, చదువుకున్న ఎలక్ట్రికల్ సంబంధించిన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఈ 9989892717, 8185851000 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

సాయి సుధీర్ పీజీ కళాశాలలో స్నాతకోత్సవం



నవతెలంగాణ- కాప్రా

ఈసీఐఎల్‌లోని సాయి సుధీర్ పీజీ కళాశాలలో 2018 నుంచి 2024 మధ్య కాలంలో పీజీలు పూర్తి చేసిన ఎంకాం, ఎంఎస్సీ విద్యార్థుల స్నాతకోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొ. కె. కృష్ణ చైతన్య (డీన్, ఫ్యాకల్టీ, కామర్స్ విభాగం, ఉస్మానియా యూనివర్సిటీ) సీనియర్ ప్రొ. కరుణాసాగర్ (డీన్, ఫ్యాకల్టీ, సైన్స్ విభాగం, ఉస్మానియా యూనివర్సిటీ), అతిథులుగా ప్రొ.జీ. జయశ్రీ (శాఖాధ్యక్షులు, స్టాటిస్టిక్స్ విభాగం, ఉస్మానియా యూనివర్సిటీ) బీ ప్రొ. ఎం. శ్రీనివాస్ (శాఖాధ్యక్షులు, ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం, ఉస్మానియా యూనివర్సిటీ), సాయి సుధీర్ కళాశాలల చైర్ పర్సన్ ఆర్. ఉషారాణి పాల్గొన్నారు. ముఖ్య అతిథులు ప్రొ. కె. కృష్ణ చైతన్య, ప్రొ. కరుణాసాగర్ మాట్లాడుతూ.. డిగ్రీలు పొందిన విద్యార్థులందరూ మంచి నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. గౌరవ అతిథులు ప్రొ. జీ. జయశ్రీ, ప్రొ.ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ..కాలానుగుణంగా విద్యార్థులు తమను తాము నైపుణ్యాలతో సమృద్ధి పరచుకుంటూ అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. కళాశాల చైర్ పర్సన్ ఉషారాణి మాట్లాడుతూ.. విద్యార్థులు తమ తల్లిదండ్రుల కృషిని, వారి త్యాగాలను గుర్తించి ఎదగాలన్నారు. వారికి కళాశాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు అతిథులు పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సాయిసుధీర్ డిగ్రీ, పీజీ కళాశాలల ప్రిన్సిపాల్స్ డా. మీరారాణి, బోధనేతర సిబ్బంది సహకారాలతో నిర్వహించారు.



కట్టమైసమ్మ ఆలయంలో చోరీ

- తులం పుస్తెలతాడు, ముక్కు పుడక, వెండి మట్టెలు, రూ.10వేల నగదు అపహరణ

నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని తుమ్మ చెరువు కట్టమైసమ్మ ఆలయంలో చోరీ జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు ఆలయంలోకి ప్రవేశించి తాళాలు పగలగొట్టి తులం విలువైన అమ్మవారి బంగారు పుస్తెల తాడు, ముక్కు పుడక, వెండి మట్టెలు, రూ.10 వేల నగదు, ఆహుజ అంప్లి ఫేయర్‌ను ఎత్తుకెళ్లినట్లు ఆలయ పూజారి తెలిపారు. ఇప్పటివరకు ఈ ఆలయంలో మూడుసార్లు చోరీ జరిగినట్టు తెలిపారు. ఆలయ పరిసరాల్లో సరైన స్ట్రీట్ లైట్లు లేవని పేర్కొన్నారు. దీంతోపాటు రాత్రి సమయాల్లో మందుబాబులు ఆలయ పరిసరా ల్లో తిరుగుతూ ఉంటారన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు రక్షణ కల్పించాలని స్థానికులు కోరారు.

శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం

- కాంగ్రెస్ నాయకులు సంతోష్ రెడ్డి
- నాచారంలో జయంతి వేడుకలు



నవతెలంగాణ - చర్లపల్లి

శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు రాష్ట్రాభివృద్ధికి విశిష్ట సేవలందించి ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచారని కాంగ్రెస్ నాయకులు సంతోష్ రెడ్డి అన్నారు. శనివారం శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలు నాచారం లాయిన్స్ క్లబ్ ఎలైట్, ఎస్ఎస్ఎస్ యువసేన, మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో సాధన మానసిక వికలాంగుల కేంద్రంలో ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం వికలాంగులకు ఆహారం, పండ్లను అందించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి, శాసనసభ్యుడిగా, శాసనసభాదిపతిగా పదవి చేపట్టి పదవికే వన్నె తెచ్చారని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రవుగా పేరుగాంచిన శ్రీపాదరావు ఆశయ సాధనకోసం ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం కాంగ్రెస్ నాయకులు గుంటుక కృష్ణారెడ్డి, మామిడాల రాజారెడ్డి, కార్యకర్తలు జావీద్, నరేష్, ఎస్ఎస్ఎస్ యువసేన సభ్యులు కిషోర్ రెడ్డి, విజయ్ సింగ్, సాయిచంద్, ఆరెళ్ల శ్రీధర్, అక్షంత్ పడాల, సెబాస్టియన్, ఆండ్రూ, ఆకుల రాకేష్, జోషిద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ- మేడ్చల్

గుండ్లపోచంపల్లి పరిధిలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి, కోశాధికారి జె. త్రిలోక్ రెడ్డిల జన్మదినం సందర్భంగా శనివారం కళాశాల సాక్ (స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్) సామాజిక సేవా క్లబ్, ఎంఎన్జే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆన్కాలజీ అండ్ రీజినల్ కాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ.. తరుచూ రక్తదానం చేయడం వల్ల బరువు, వ్యాధి నిరోధక శక్తి పెరగడం వంటి ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. రక్తదానం చేయడం అంటే ఒకరికి ప్రాణ దానం చేసినట్టేనన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. లోకనాథం అభినందించారు. సుమారు 150మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె. నర్సింహారెడ్డి, కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ డా మోహన్, ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాథం, ఎస్ఏసి కన్వీనర్ డా. పురుషోత్తమ ప్రసాద్, సమన్వయకర్త శైలజ రెడ్డి, పలు విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌లో కాంగ్రెస్ మహిళా కార్యకర్తల సమావేశం



నవతెలంగాణ-ఆల్వాల్

అల్వాల్‌లో కాంగ్రెస్ మహిళా ఏ బ్లాక్ అధ్యక్షురా లుగా వీనస్ మేరీ ఎన్నికైన సందర్భంగా శనివారం అల్వాల్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏ బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్‌రెడ్డి, చంద్రశేఖర్‌లు ము ఖ్యతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను బలోపేతం చేసి వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో తొమ్మిది కార్పొరేటర్ స్థానాలను గెలుచుకునే విధంగా పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు. పార్టీ సభ్యత్వాలను పెంచాలని కోరారు. ప్రజల కోసం కష్టపడి పనిచేసే వారికే నాయకత్వం లభిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 135 డివిజన్ అధ్యక్షురాలు పద్మ, బబిత, విమలా దేవి, శశికళ, గాయత్రి, నిర్మల, విజయ, కవిత, రమాదేవి, సుజాత, లక్ష్మి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షులుగా 'డాక్టర్ కే.అశోక్ కుమార్'

- వైద్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తానని హామీ





నవతెలంగాణ-బోడుప్పల్

"వైద్యో నారాయణ హరి" అని పెద్దలు చెప్పినట్లు ఎంతోమంది పేద మధ్య తరగతి ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ.. అశేష ప్రేమాభిమానాలు పొందుతున్న ప్రముఖ జనరల్ కేర్, క్రిటికల్ కేర్ వైద్యులు, అపెక్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె.అశోక్ కుమార్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎస్వీఎం హోటల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ బ్రాంచ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమం కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా డాక్టర్ శ్రీధర్ కస్తూరి, డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, ముఖ్య అతిథులుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ద్వారకానాథ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వీ. అశోక్, రాష్ట్ర కోశాధికారి డాక్టర్ టీ. దయాల్ సింగ్, ఐఎంఏ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ డీ. శ్రీనివాస్ పాల్గొని ఉప్పల్ బ్రాంచ్ నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షుడిగా డాక్టర్ కే. అశోక్ కుమార్, సెక్రటరీగా డాక్టర్ వీ. శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ బి సౌజన్య రెడ్డి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఆర్‌సి రెడ్డి, డాక్టర్ ఎంవీ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ రమేష్,డాక్టర్ వీ. కార్తీక్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగాడాక్టర్ బీ. వెంకట్రావు, డాక్టర్ కే. వెంకట్ నాగేందర్ రెడ్డి, డాక్టర్ ఆర్ శ్రీనివాస్, డాక్టర్ పీ. అశోక్ కుమార్, డాక్టర్ జే. మణి రెడ్డి, డాక్టర్ బీ. వెంకటేశ్వర్లు, మహిళా రిప్రెసెంటేటివ్స్‌గా డాక్టర్ మాధవి, డాక్టర్ డీ. ఆశాకుమారి, డాక్టర్ వైశాలి, డాక్టర్ నస్రీన్ ఫాతిమా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కే.అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజల చేత దేవతలుగా పోల్చబడుతూ అపార గౌరవాన్ని అందుకుంటున్న డాక్టర్లు తమ వృత్తిలో అనేక సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఒకవైపు ప్రజల ప్రాణాలను రక్షిస్తూ.. అనేక సమస్యలతో వైద్యులు చితికి పోతున్నారన్నారు. అలాంటి వారికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అండగా ఉంటుందన్నారు. వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిసామన్నారు. యువ వైద్యులకు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వృద్ధుల సమస్యలను పరిష్కరించేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ శాఖ నిరంతరం కృషి చేస్తుందన్నారు. మానవసేవే మాధవ సేవగా ప్రతి ఒక్కరూ సేవా భావంతో పనిచేయాలని డాక్టర్ కే అశోక్.కుమార్ అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
ఆదివారం | మార్చి 02, 2025 | www.navatelangana.com

రేపు జాబ్‌మేళా

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో గల నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ నెల 3వ తేదీన మేడ్చల్ ప్రభుత్వ ఐటీఐ కాలేజీలో జాబ్ మేళా నిర్వహించనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ మేళా కొనసాగుతుం దని తెలిపారు. వైఎస్‌కే ఇన్‌ఫోటెక్ కంపెనీలో అసెంబ్లింగ్ ఆపరేటర్, అసెంబ్లింగ్ టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ, ఇందుకు పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ ఉంటే సరిపో తుందనీ, వయస్సు 18-30 ఏండ్లు ఉండాలనీ, జీతం దాదాపు రూ.18వేల వరకు ఉంటుందని తెలిపారు. అర్హత గల యువతీ, యువకులు ఎంప్లాయిమెంట్ కార్డు కోసం జాబ్ సీకర్ ఆప్షన్‌లో www.telangana.employement.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకుని ఎంప్లాయిమెంట్ కార్డు పొందాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7386809422, 9866465024 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

రౌడీ షీటర్ల ఇండ్లను ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్ రెడ్డి నగర్‌లో అనుమానాస్పద రౌడీ షీటర్ల ఇండ్లలో శని వారం పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. రౌడీ షీటర్లకు పోలీసులు కౌన్సిలింగ్ ఇప్పించారు.

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా.. ఈ స్పెషల్ యాక్టివిటీ చేయడం జరిగిందని జీడిమెట్ల సీఐ మల్లేష్ అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటివి సోదాలు కొనసాగుతాయని సూచించారు. ఎవరికైనా ఏమైనా అనుమాన స్పందనంగా కనబడితే స్థానిక పోలీసలకు సమాచారం ఇవ్వాలని కోరారు.

చెరువులను అభివృద్ధి చేయాలి

- గతంలో నిర్మించిన పార్కుల అభివృద్ధి కుంటుపడింది
- అధికారులతో సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీ

చెరువులను హెచ్‌ఎండీఏ పరిధిలో అభివృద్ధి చేయాల ని బీఆర్‌ఎస్ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లిలో బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో, ప్రజలకు అనుగుణంగా పార్కుల అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలు పార్కులను వినియోగించుకున్నారు. కానీ ప్రస్తుతం ఈ ప్రభుత్వంలో పార్కుల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారను. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో, హెచ్‌ఎండిఏ అధికారులతో పార్కులు, చెరువు లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధాన ంగా కాముని చెరువు, మలేషియన్ టౌన్షిప్ వద్ద ఐదు ఎకరాలు, అలాగే 15వ ఫేస్ చిత్తారమ్మ టెంపుల్ దగ్గర ఖాళీ స్థలము, 9వ ఫేస్‌లోని 2 ఎకరాల ఖాళీ స్థలాన్ని హెచ్‌ఎండిఏ పరిధిలోకి తీసుకుని అభివృద్ధి పరచాలని సూచించారు. అంతే కాకుండా సున్నం చెరువు, నల్ల చెరువు కూడా అభివృద్ధి చేయాలని తెలిపారు. ఇందుకు అనుగు ణంగా ఎమ్మెల్యే, అధికారులకు తగిన సూచనలు చేశారు. గతంలో నిర్మించిన పార్కుల అభివృద్ధి నేడు కుం టుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎండిఏ అధికారులు, కార్పొరేటర్లు మందడి శ్రీనివాస రావు, సబియా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ పగడాలు బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

మజీద్‌ల వద్ద ఎలాంటి అసౌక ర్యం కలగకుండా చూడాలి



పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా.. ముస్లిం సోదరులకు, మజీద్‌ల వద్ద ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకో వాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. శనివారం క్యాంప్ కార్యాలయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి ముస్లిం సోదరు లు ఉపవాస దీక్షలు కొనసాగిస్తూ ఉంటారు. కాబట్టి మజీద్ ల వద్ద వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శానిటేష న్, విద్యుత్, మంచి నీటి సమస్యలు ఏర్పడకుండా, మసీదు ల వద్ద చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రంజాన్ ప్రారంభమవుతునందుకు ముస్లిం సోదరులకు శు భాకాంక్షలు తెలిపారు.

మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు..



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిం చేలా చర్యలు తీసుకుంటానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధ వరం కృష్ణారావు అన్నారు. శనివారం అల్లాపూర్ డివిజన్ లోని వివిధ ప్రాంతాలలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ సబీయ గౌసోద్దీన్ పార్కులను పరిశీలించారు. ముందుగా గాయత్రి నగర్‌లోని ఇండోర్ షటిల్ కోర్ట్ పరిశీలించి స్థానిక ప్రజలు, క్రీడాకారుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం వచ్చినప్పుడు ఇబ్బందిగా ఉందని పై నుంచి నీరు కారుతుందన్నారు. బయట కూర్చోవడానికి షెడ్డు నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా మహిళలు నీరు తక్కువ సమయం వస్తుందని తెలపగా.. వెంటనే అధికారులకు ఈ సమస్యలు పరిష్కరిం చాల్సిందిగా తగిన సూచనలు చేశారు. సున్నం చెరువు పార్కు వద్ద.. నీటి ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని తెలిపా రు. అనంతరం రాజీవ్ గాంధీ నగర్‌లోని పార్కు పరిశీలిం చి మౌలిక సదుపాయాలుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డిఈ. శంకర్, ఏఈ.రంజిత్, ఉమాగౌరి, ఆశాస్, జల మం డలి అధికారులు డిజిఎం శివ, మేనేజర్ అన్వేత్, సయ్యద్ అబ్దుల్ జాకీ, యూబిడి అధికారులు మేనేజర్ విజయ రాణి, ఆర్టికల్చర్ అసిస్టెంట్ శ్రవణ్ పాల్గొన్నారు.

31లోగా రుసుం చెల్లిస్తే 25శాతం రాయితీ

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు సంబంధిత అధికారులు స్వయంగా ఫోన్ ద్వారా ఈ నెల 31వ తేదీ లోగా క్రమబద్దీకరణ రుసుం చెల్లించేలా చేస్తే 25 శాతం రాయితీ వస్తుందని తెలపాలని మున్సిపల్ కమిషనర్లను మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి కలెక్టర్ హాజరై మాట్లాడారు. గతంలో ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు సమ ర్పించిన పత్రాలను పరిశీలించి క్రమబద్దీ కరణకు అర్హత ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వారికి సంబంధిత అధికారులు స్వయంగా ఫోన్ ద్వారా ఈ నెల 30వ తేదీ లోగా క్రమబద్దీకరణ రుసుం చెల్లిస్తే ప్రభుత్వం 25 శాతం రాయితీ అందిస్తుందని వివ రించాలని సూచించారు. ఆ దిశగా జిల్లాలోని మున్సిపల్ కమిష నర్లు అందరూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మున్సి పాల్టీ వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయనీ, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారుల ను కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి త్వరితగతిన దరఖాస్తుల పరిశీలనను చేపట్టి అర్హత ఉన్న దరఖాస్తులను వేగ వంతంగా పరిష్కరించాలని సూచించారు. ఈ క్రమంలో ప్రతి రోజూ క్రమబద్దీకరణ దరఖాస్తులపై పురోగతిని మెసెజ్ ద్వారా పంపాలనీ, అలాగే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు కారణాలు తెలపాలని సూచించారు. దరఖాస్తుదారులు క్రమబద్దీకరణ రు సుం చెల్లించేందుకు ఆన్‌లైన్ ద్వారా లేదా వార్డు కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్కుల వద్ద చెల్లించే విధంగా వారికి మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అంతకు ముందుగా కలె క్టర్ మాట్లాడుతూ రానున్న వేసవిలో నీటి ఎద్దడి లేకుండా జిల్లా లో ఉన్న బోర్లకు మరమ్మత్తులు చేయించాలనీ తెలిపారు. అవస రమైన చోట వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌ఓ హరి ప్రియ, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమమే ధ్యేయం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కార్మికుల సంక్షేమమే ధ్యేయమని ఆంధ్ర పాలిమర్స్ ప్రయివేటు లిమిటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసి డెంట్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. 130- సుభా ష్ నగర్ డివిజన్ జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఆంధ్ర పాలిమర్స్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ యాజమాన్యాని కి, కార్మికులకు మధ్య జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. పర్మినెంట్ కార్మికుల న్యాయబద్ధ డిమాం డ్‌ను వేతన సవరణను చర్చించగా.. కార్మికుల వేతనాన్ని రూ.5800-7600లకు పెంచుతూ కంపెనీ యాజమా న్యంతో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల పరిరక్షణ లో నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నా రు. నూతన వేతన సవరణ ఫిబ్రవరి నెల నుంచి అమలో కి వచ్చిందని తెలియజేశారు. కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లపై కంపెనీ యాజమాన్యం సానుకూలంగా స్పందించారు. కంపెనీ యాజమాన్యనికి ఎమ్మెల్యే అభి నందనలు తెలిపారు. కార్మికులకు తాను శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్‌ఆర్ ఎం.సురేష్ బాబు, ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.రసూ ల్, ఉపాధ్యక్షులు బీఎంసీ రమేష్, సంయుక్త కార్యదర్శి టి.రవి కిరణ్, ఆర్గనైజర్ డి.జోగా రావు, కోశాధికారి ఎస్. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పిట్ట కొంచెం.. మేధస్సు అమోఘం..

జగద్గిరిగుట్ట: చింతల్ డివిజన్, భగత్ సింగ్ నగర్ ప్రాంతానికి చెందిన భూమేష్, శ్రావ్యల దంపతుల కుమారుడు ఇషాన్ భూమేష్ సంవత్సరం వయసులోనే "ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్"లో స్థానం పొంది ఔరా అనిపించాడు. శనివారం ఎమ్మెల్యే నివాస కార్యాల యంలో బీఆర్‌ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను వారు కలిశారు. ఈ సందర్భంగా 26 ప్రపంచ దేశా ల జాతీయ పతాకాలు, 26 రకాల పక్షులు, 18 రకాల పండ్లు, 22 రకాల కూరగాయలు, 11రంగులు, 27 రకాల జంతువులు, 21 రకాల వాహనాల గుర్తింపుతో ఇండి'హ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్రతిభ కనబరిచిన చిన్నారి "ఇషాన్ భూమేష్" ను శభాష్..అని ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ కళలను పిల్లలపై రుద్దకుండా వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించి నట్లయితే వారు విశేష ప్రతిభ కనబరచడంతో పాటు ఎన్నో అద్భుతా లను సృష్టిస్తారన్నారు. చిన్నారి ఇషాన్ భూమేష్‌కు మంచి భవిష్యత్తు ఉందని ఆశీర్వదించారు.



మాదిగ అమరవీరులకు నివాళి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

వర్గీకరణ కోసం 30 ఏండ్ల నుంచి పోరాడి అమరులైన మాదిగ అమ రవీరులను మననం చేసుకుందామని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపు నిచ్చారు. శనివారం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కు త్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్య క్షులు రాసమల్ల యాదగిరి మాదిగ అధ్యక్షతన అమరవీరులకు నివాల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల ప్రాణ త్యాగాలు వృధా కాలేదని వర్గీకరణ సాధించుకున్నామని తెలిపారు. అదే విధంగా రాష్ట్రప్రభుత్వం ఏబీసీడీగా వర్గీకరణ అమలు చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలతో లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమం మండలాల వారిగా, జిల్లాల వారీగా సన్నద్ధం అవుతున్నామని తెలియజేశా రు. జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ ఎంతటి త్యాగానికైనా వెనుకాడమని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్య కార్య చరణ చైర్మెన్ బూదాల విజయభాస్కరరావు, జిల్లా యువసేన ఇసురం రమేష్, మట్ట నర్సిం హులు, మాల మాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సలోని, ఆటో బలరాం, కె.కురుమయ్య భూమయ్య సాగర్, తదితరులున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పలు డివిజన్‌ల నాయకులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసంలో శనివారం నియోజకవర్గం వర్గంలోని పలు డివిజన్ నాయకులు, ప్రజలను కలిశారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లా డుతూ...నియోజకవర్గంలో అన్ని డివిజన్‌ల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజా సంక్షేమం పట్ల మన ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల లో కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి జె.త్రిలోక్ రెడ్డి జన్మదినాన్ని శనివారం కళాశాలలో నిర్వహించారు. సాక్ (స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్) సామాజిక సేవా క్లబ్‌వారు ఎంఎన్జె ఇన్స్టిట్యూట్ ఆన్కాలజీ అండ్ రీజినల్ కాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి త్రిశూల్ రెడ్డి మాట్లా డుతూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలన్నారు. తరుచూ రక్త దానం వల్ల బరువు తగ్గడం, రోగనిరోధక శక్తి ని పెంచడం వంటి ఎన్నో ప్రయోజనాలను వివరించారు. రక్త దానం వల్ల ఒకరికి ప్రాణ దానం చేసినట్టేనని తెలిపా రు. ఈ రక్త దాన శిబిరంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు కలిపి సుమారు 150 మంది పాల్గొన్నారు. ఈ సందర్భం గా కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్.లోకనాథం మాట్లాడుతూ ఇంతటి మహోన్నత కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్క విద్యార్థికి, సిబందికి ఈ సందర్భంగా అభినందనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కళాశాల డైరెక్టర్ డా.మోహన్, ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనా థం, సాక్ కన్వీనర్ డా.పురుషోత్తమ ప్రసాద్, సాక్ సమన్వ యకర్త శైలజ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మిక కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన రవిసింగ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

గుండెపోటుతో మరణించిన కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమ శక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ఇప్పించారు. "శ్రీ శక్తి ఎలక్ట్రా నిక్స్ ప్రయివేటు లిమిటెడ్ "కంపెనీలో గత కొన్ని సంవ త్సరాలుగా కృష్ణారావు అనే కార్మికుడు పని చేస్తున్నాడు. కంపెనీలో పనిచేస్తుండగా కార్మికుడు ప్రమాదవశాత్తు గుండెపోటు రావడంతో కంపెనీ యజమాన్యం దగ్గ రలో ఉన్న ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతను చనిపోయి నట్టు డాక్టర్లు నిర్ధారించారు. అతనికి భార్యా పిల్లలు, ఉన్నా రు. కంపెనీ యాజమాన్యం కృష్ణారావు కుటుంబానికి తగ్గిన న్యాయం చేయకపోవడంతో.. అయోమయ స్థితిలో కుటుం బం ఉంది. కార్మికులకు ఎవరైతే న్యాయం చేస్తారని తెలుసు కొని రవిసింగ్‌ను స్థానికంగా నాయకులు ఆశ్రయించారు. వెంటనే స్పందించిన రవిసింగ్, స్థానిక బీజేపీ నాయకుడు కృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ మాజీ చైర్మెన్ నవీన్ రెడ్డితో కలిసి మేనేజ్‌మెంట్‌తో మాట్లాడారు. చనిపోయిన కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. వారి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని పలుమార్లు యజమాన్యంతో చర్చించారు. రూ.9 లక్షల ఇప్పించారు. కృష్ణారావు కుటుంబం సభ్యులు తమకు న్యాయం చేసిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ ఫెయిర్‌కు విశేష స్పందన

- జేఎన్‌టీయూహెచ్ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఉద్యోగ అవకాశాలను పెంపొందించడంలో, నైపు ణ్యాభివృద్ధిని ప్రోత్సహించడంలో జేఎన్‌టీయూహెచ్ కట్టుబడి ఉందని వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజిక ల్ యూనివర్సిటీ హైదరాబాద్, నిపుణ, సేవా ఇంటర్నేష నల్ సహకారంతో నిర్వహించిన మెగా జాబ్ ఫెయిర్‌కు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో సుమారు 100కు పైగా ప్రముఖ కంపెనీలు 20,000 పైగా ఉద్యో గ అవకాశాలు అందుబాటులో ఉంచాయి. ఈ జాబ్ ఫెయిర్‌ను జేఎన్‌టీయూహెచ్ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ.ఈటల రాజేం దర్‌లు పాల్గొని ప్రారంభించారు. కంపెనీ ప్రతినిధులతో, అభ్యర్థులతో మాట్లాడి.. ఇండస్ట్రీ-అకాడమియా భాగస్వా మ్యం ద్వారా ఉద్యోగ అవకాశాలు మరింత పెరుగుతాయ ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో కాగ్నిజెంట్, టెక్ మహీంద్రా, ఎల్ అండ్ టీ, ఇన్నొమాటిక్స్, సహ పలు రంగాలకు చెందిన సంస్థ లు ఈ జాబ్ ఫెయిర్‌లో పాల్గొన్నారు. కొంతమంది అభ్య ర్థులు ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు పొందారు. మరి కొందరు కంపెనీల అవసరాలకు అనుగుణంగా తదుపరి నియామక ప్రక్రియకు ఎంపికయ్యారు. ఈ జాబ్ ఫెయిర్ లో 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎంటెక్, గ్రాడ్యుయేషన్, పోస్ట్‌గ్రాడ్యుయేషన్, నర్సింగ్, ఫార్మసీ విద్యార్థులు (2016-2025 బ్యాచ్) అర్హత సాధించారని తెలిపారు. యువత, విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టర్ డా.కె.విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా.కె. వెంకటేశ్వర రావు, యూనివర్సిటీ ఇండస్ట్రీ ఇంటరాక్షన్ డైరెక్టర్ డా. ఎ. రాజిని, డిప్యూటీ డైరెక్టర్ డా.జె.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేస్తాం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రంగారెడ్డినగర్ డివిజన్ గిరినగర్ ప్రధాన రహదారి పనులు స్థానిక ప్రజలు ఇబ్బందులు పడకుండా త్వరితగతిన పూర్తి చేస్తామని ఏఈ.స్వాతి అన్నారు. శనివారం పలు విభాగాల అధికారులతో కలిసి పనులు పర్య వేక్షించారు. నాణ్యత ప్రమాణాలతో రోడ్డు పనులు చేయాలని ఈ సంద ర్భంగా స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ వాసులు, ఎండి నయీమ్, సురేష్, రమ్మీ గౌడ్, ఉదయ్ గంజి, ఎస్.గిరిధర్ రాజు, ఎస్. నిఖిల్ రాజు, వెంకటేష్, బొడ్డు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు వేగంగా ఆలోచిస్తారు

- హైయగ్రీవ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి.అరుణ



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయకనగర్‌లో గల విద్యార్థినీ, విద్యార్థులు హైయగ్రీవ హైస్కూల్లో విద్య వైజ్ఞా నిక ప్రదర్శన సైన్స్ ఫెయిర్ అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పి.అరుణ మాట్లా డుతూ విద్యార్థులు ఎంతో వేగంగా ఆలోచిస్తుంటారని తెలి పారు. నోబెల్ బహుమతి గ్రహీత సీవీ రామన్ జయంతిని పురస్కరించుకుని వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా 100 మంది విద్యార్థినీ, విద్యార్థులు తయారుచేసిన వివిధ నమూ నాలను ప్రదర్శకులు ఆసక్తిగా పరిశీలించారు. వాటి పని తీరును గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఈ నేపథ్యంలో ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలల్లో నిర్వహించడం వలన విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఎంతో దోహదపడు తుందన్నారు. నేటి బాలాలే సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొం దించుకుని కొత్త కొత్త ఆలోచనలకు శ్రీకారం చుడుతారని వారు పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థులందరూ చురుకుగా పాల్గొని తమ ప్రతిభకు సాన పెట్టుకోవడం, నూతన ఉత్సాహాన్ని కనబ రచడం అభినందనీయమన్నారు. రాబోయే కాలంలో విద్యా ర్థులు గొప్ప సైంటిస్టులుగా ఎదగాల్సిన అవసరం ఉందని హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు పి.అరుణ ఆశాభా వాన్ని వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పివిఆర్.కోటేశ్వరరావు, డైరెక్టర్ సాయి నాగేశ్వర్ గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో

ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్..



నవతెలంగాణ-దుండిగల్

దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కాలేజ్‌లో శనివారం ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ 'స్వయంకృషి-2025'తో ఒక రోజు జాతీయ స్థాయి ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్‌మెంట్ ఈవెంట్‌ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ జి. చంద్రశేఖర్ యాదవ్, డైరెక్టర్ జై.కిషన్ యాదవ్, ప్రొఫెసర్ గ్రూప్ డైరెక్ట ర్ డా.పి.సంతోష్ కుమార్ పాత్ర హాజరై ఈవెంట్‌ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన 65 బ్యాచ్‌లు ప్రోగ్రాం కోసం రిజిస్టర్ చేసుకున్నారు. డా.పి. సంతోష్ కుమార్ పాత్ర మాట్లాడుతూ విద్యార్థులలో వ్యవస్థాపక నైపుణ్యాలను పెంపొందించడ మే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. విద్యార్థులకు వ్యవస్థాపకత అభివృద్ధి కార్యక్రమం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకి వివరిం చారు. ఈ కార్యక్రమంలో ప్రతి భ కనపరిచిన విజేతలకి, రన్నర్‌లకు కళాశాల యాజమాన్యం అభినందించి, బహు మతులు ప్రదానం చేశారు.



బస్తీ దవఖానాలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కృష్ణారావు అల్లపూర్‌లోని వైద్య అధికారి డిఎంహెచ్‌ఓ డా. ఉమా గౌరీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానలో సమస్యలు పై చర్చించారు. ముఖ్యంగా పర్వత నగర్ బస్తీ దవా ఖానలో నీటి సమస్య లేకుండా చేయాలని, మూత్ర శాలలు ఏర్పాటు చేయా లన్నారు. కూకట్‌పల్లి బస్తీ దవాఖానకు సంబంధించి నూతనంగా నిర్మిస్తామని అందుకు తగ్గ ప్రణాళికలు ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలోడిఎంహెచ్ ఓ డాక్టర్ ఉమాగౌరి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శోభ రాజ్, డాక్టర్ హరీష, డాక్టర్ మౌనిక, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్‌తోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలో అభివృద్ధి సాధ్యమైందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం గాజులరామారం డివిజన్ పరిధి చిత్తారమ్మ దేవి నగర్ కూడలిలో హైమాస్ట్ లైటింగ్ సిస్టం పోల్‌ను కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే రాష్ట్రం అన్ని రంగాలలో సుభిక్షంగా ఉంటుందని ప్రజలు పూర్తిస్థాయిలో విశ్వసిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి పోచేందర్, కోశాధికారి సతీష్, పిఎం రెడ్డి నగర్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఆయా కాలనీల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
10
ఆదివారం | మార్చి 02, 2025 | www.navatelangana.com

పీహెచ్డీ ప్రవేశ పరీక్ష ఫీజు పొడిగించాలి



నవతెలంగాణ-ఓయూ

ఆర్థిక ఇబ్బందులు, ఇతర అనివార్య పరిస్థితుల వల్ల పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష ఫీజు చెల్లింపు గడువును ఒక నెల పొడిగించవలసిందిగా తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఫోరం అధ్యక్షుడు జి.విజయ్ నాయక్ కోరారు. శనివారం పీజీ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొ.పాండురంగా రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

డివిజన్‌లలో ఎమ్మెల్యే పర్యటన



నవతెలంగాణ-చంపాపేట్

యాకుత్‌పురా నియోజకవర్గం ఐఎస్ సదన్ డివిజన్‌లోని లక్ష్మీనగర్ కాలనీ, పూర్ణదయ కాలనీలో పెండింగ్‌లో ఉన్న నాలా పనులు, అభివృద్ధి పనుల గురించి చర్చించడానికి యాకుత్‌పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్, ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి అన్ని డిపార్ట్‌మెంట్ వారితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డివిజన్‌లో కాలనీలో అంతర్గత రహదారులు, వీధి దీపాలు, డ్రయినేజ్ సమస్యలు, పార్క్ మెయింటెనెన్స్ గురించి, యాకుత్‌పురా నియోజకవర్గంలో అధికంగా టాక్స్ పే చేసేది తమ డివిజన్‌లోనే కానీ మా డివిజన్‌లో అభివృద్ధి పనులు ఏం జరగడం లేదని ఎమ్మెల్యేకి తెలియజేశారు. డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా అని కార్పొరేటర్‌కు ఎమ్మెల్యే మాట ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు అభిమానులు పాల్గొన్నారు.

పంజాగుట్టలోని హోటల్‌లో అగ్నిప్రమాదం



నవతెలంగాణ-బంజారాహిల్స్

హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ హోట్‌లో శనివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. షాన్‌బాగ్ హోటల్‌లోని ఐదో అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన హోటల్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. అనంతరం సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై పంజాగుట్ట సీఐ శోభన్ కుమార్ మాట్లాడుతూ.. షాన్ బాగ్ హోటల్‌లో వంటగదికి అనుసంధానమైన చిమ్నీ నుంచి స్వల్పంగా మంటలు చెలరేగాయని తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఇదిలా ఉండగా బంజారాహిల్స్‌లోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ సమీపంలోని ఓపెన్ ల్యాండ్‌లో ఎవరో వ్యర్థాలకు మంట పెట్టడం వల్ల ఒకసారిగా భారీగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సమయానికి చేరుకుని మంటలను ఆర్పి వేశారు.

ధూమపాన కేంద్రంగా ఓయూ

- విచ్చలవిడిగా సేవిస్తున్న ఔటర్స్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పలు టీ స్టాల్స్ ఉన్న విషయం తెలిసిందే. ఇక్కడ నిత్యం ఉదయం నుంచి రాత్రి వరకు అనేక మంది ఔటర్స్ వస్తుంటారు. వీరిలో ఉదయం, సాయంత్రం వాకింగ్ వచ్చే వారు, ఓయూ గ్రౌండ్స్ వివిధ క్రీడల్లో పాల్గొనటానికి వచ్చే వారు, వర్సిటీ మీదుగా రాక పోకలు కొనసాగిస్తున్న టు విలర్స్, పోర్ విలర్స్ వారు, వీరితో పాటు పలు వ్యాపారులు చేసుకునే వారు అక్కడ ఉదయం సాయంత్రం ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేసుకుని గంటల తరబడి మాట్లాడుకుంటారు. అలా వచ్చి వారు గంటల కొద్దీ ఇక్కడే వివిధ అంశాలపై చర్చలు సహితం పెడుతు కాలక్షేపం చేస్తారు. ఈ సమయంలో వీరిలో అనేకమంది భారీగానే బహిరంగ ప్రదేశాల్లో సిగరెట్లు తాగడం విశేషం. ఇక్కడే చుట్టుపక్కల ఉన్న ఓయూ విద్యార్థులు ఈ విషయంలో పలుమార్లు ఔటర్స్‌ను సూచించినా వారి తీరు మారక పోవడం శోచనీయం. ఇక పరిసరాల్లో ఉన్న ఓయూ విద్యార్థులు పొగతో ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. యూనివర్సిటీ యంత్రాంగం స్పందించి వీరిని నియంత్రణ చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు. ఇక ఓయూ సెక్యూరిటి అధికారులు ఉదయం, సాయంత్రం వేళల్లో పెట్రోలింగ్ చేపట్టి బహిరంగంగా ధూమపానం నివారణకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. ఉదయం, సాయంత్రం, రాత్రి వేళలో రెట్టింపు సంఖ్యలో ఔటర్స్ ధూమపానం చేస్తున్నట్టు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సీఈవోతో ఎమ్మెల్యే సమావేశం



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్‌లోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం శనివారం ఎమ్మెల్యే శ్రీగణేష్ కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో మధుకర్ నాయక్‌తో సమావేశం అయ్యారు. కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని పలు సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ అవసరం ఉందని పేద, బలహీన వర్గాల వారు కార్యక్రమాలు నిర్వహించుకోవడం కోసం ఖరీదైన ఫంక్షన్ హాల్‌లో ఖర్చులు భరించలేరని, అందుకే కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ కోసం స్థలం కేటాయించి హాల్ నిర్మించాలని కోరారు. అలాగే బొల్లారంలోని అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంతంలో సీవరేజ్ సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే సీఈవోకు చెప్పారు. అనంతరంఎమ్మెల్యే ఆరో వార్డ్‌లోని భావని కాలనీతో పాటు ప్రాంతాలలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.

డిప్యూటీ మేయర్‌కు సీఎం విషెస్



నవతెలంగాణ-ఓయూ

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం ఆమెకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ దంప తులు జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. డిప్యూటీ మేయర్‌ను రేవంత్ రెడ్డి ఆశీర్వదించారు. నగర అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తున్నందుకు, మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నందుకు ఆమెను అభినం దించారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని, ఆయురారో గ్యాలతో కలకాలం జీవించాలని ఈ సందర్భంగా సీఎం ఆకాంక్షించారు.

అన్నదానం చేయడం గొప్ప కార్యక్రమం

- సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్
- సేవ చారిటబుల్ ట్రస్ట్ 90 రోజులు ఉచితంగా అన్నదానం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్/అమీర్‌పేట్

అన్నదానంతో పేదల ఆకలి తీర్చడం ఎంతో గొప్ప కార్యక్రమమని, మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం సనత్‌నగర్‌లోని మోడల్ కాలనీలో మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 90 రోజుల పాటు నిర్వహించే ఉచిత అన్నదాన శిబిరాన్ని ప్రారంభించి పేదలకు భోజనం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత పదేండ్ల నుంచి దాతల సహకారంతో, పేదలకు ఎంతో నాణ్యమైన భోజనం అందిస్తూ ఆకలిని తీరుస్తుండటం పట్ల వారిని అభినందించారు. వేసవి ముగిసే వరకు ప్రతిరోజు సుమారు 300 మందికి భోజనం, 600 మంది వరకు మజ్జిగను అందించడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. ఆకలితో అలమటిస్తున్న అనేకమంది ఆకలిని తీరుస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ బాల్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, మేనేజింగ్ ట్రస్టీ బుచ్చిబాబు, ట్రస్ట్ సభ్యులు రవీంద్ర బాబు, శశికాంత్, మాచారావు, నాయకులు సురేష్ గౌడ్, ఖలీల్, శేఖర్, రాజేష్ ముదిరాజ్, జమీర్, సమీ ఉల్లా, సీనియర్ సిటిజన్ సభ్యులు పార్థసారధి, మాణిక్ రావు, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్/అమీర్‌పేట్

సనత్‌నగర్ డివిజన్‌లో ఎస్ఆర్‌టీ 1 నుంచి 50 వరకు 32 లక్షలతో కూడిన సీసీ రోడ్డు పనులను, అలాగే రవీందర్ నగర్ కాలనీలో 14 లక్షలతో కూడిన సీసీ రోడ్డు పనులను శనివారం కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలో సనత్‌నగర్ డివిజన్‌లో సరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి, అంటే ఇది కేవలం మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చొరవతోనేనని, ఇంకా ముందు ముందు ప్రజలకు మరింత చేరువలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కోలను బాల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ పాజిల్, ఏతు జమీల్ పాషా, డబ్ల్యూ భాస్కర్, రవీంద్ర నగర్ కాలనీవాసులు ప్రెసిడెంట్ విజయ్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ ఎస్ సుదర్శన్, జనరల్ సెక్రెటరీ రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వరరావు, అడ్వైజర్స్ రామిరెడ్డి, సత్యనారాయణ, సాంబశివరావు, ఎస్ఆర్‌టీ కాలనీ వాసులు మనోజ్, శ్రీనివాస్, టిటుపటేల్, నందు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్జా, ఖలీల్ బేగ్, పుట్టల మోహన్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎంసీఎలో రాజకీయ పార్టీల జోక్యం తగదు



- క్రిస్టియన్ సంఘాల నేతలు

నవతెలంగాణ-బంజారాహిల్స్

వైఎంసీఎలో రాజకీయ పార్టీల జోక్యం తగదని మాజీ ఫుడ్ బేవరేజ్ కార్పొరేషన్ చైర్మెన్ మేడే సాగర్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ సంఘాల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైఎంసీఎలో రాజకీయ పార్టీల జోక్యం తగదని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగననలో క్రిస్టియన్ కమ్యూనిటీకి చెందిన కాలం తీసివేయడం శోచనీయమని అన్నారు. ఓటు వేయడానికి తప్ప తాము జనాభా లెక్కలో ఉండమా.. ఇంతకన్నా దౌర్భాగ్యం మరొకటి ఉండదని మేడే సాగర్ అన్నారు. ప్రభుత్వం తన తప్పును తెలుసుకొని రీసర్వే చేసింది కాబట్టి వెంటనే క్రిస్టియన్ అనే కాలంలో పొందుపరిచి తమ జనాభా లెక్కల ప్రకారం ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రతి ఫలాన్ని అందించాలని కోరారు. రాజకీయ, సామాజిక, విద్య, ఆర్థిక, అభివృద్ధిలో భాగస్వామ్యులు చేస్తూ రాజకీయ పార్టీల జోక్యానికి ముగింపు ప్రభుత్వమే చేపట్టాలని ఈ వేదిక నుంచి డిమాండ్ చేశారు.

ఘనంగా డిప్యూటీ మేయర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని, శనివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీలోని హౌస్ కీపింగ్ సిబ్బంది, మెయింటెనెన్స్ సిబ్బంది, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అందరి సమక్షంలో డిప్యూటీ మేయర్ కేక్ కట్ చేసి, పుట్టినరోజు వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జీహెచ్ఎంసీ కుటుంబ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం గర్వకారణమని అన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న వారు డిప్యూటీ మేయర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

డివిజన్‌లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి



- కార్పొరేటర్ సీ ఎన్ రెడ్డి

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రంజాన్ పండుగను దృష్టిలో పెట్టుకుని డివిజన్‌లో మసీదుల దగ్గర, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచాలని శనివారం కార్పొరేటర్ సీఎస్ రెడ్డి యూసుఫ్‌గూడాలోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ జెకియా సుల్తానాతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. శానిటేషన్ సూపర్‌వైజర్ విజయ్ కుమార్‌కు, ఇతర శాఖ అధికారులకు సంబంధిత ఏర్పాట్ల గురించి డీసీ జాకీయ సుల్తానా ఆదేశాలు జారీ చేశారు. వాటర్ వర్క్స్ సిబ్బందితో మాట్లాడి ప్రతి మసీదుకు అవసరమైన వాటర్ అందించాలని, స్ట్రీట్ లైట్స్ ప్రతి మసీదు దగ్గర ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ కోరాడు. ఏర్పాట్లకు సంబంధించి ఎలాంటి మౌలిక ఇబ్బందులు జరగకుండా చర్యలు చేపట్టాలని డీసీకి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతి



- కూకట్‌పల్లి మైనారిటీ నాయకులు

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని కరెంటు స్తంభాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ ఇజాజ్, వైస్ ప్రెసిడెంట్ ఇలియాజ్, బీఆర్ఎస్ మైనారిటీ నాయకుడు నదీమ్ పటేల్ విద్యుత్ అధికారులను కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ లోని మదర్సా, సుభాని మసీదు, కురాన్ మసీదు దగ్గర, నూతన కరెంటు పోల్ ఏర్పాటుచేసి, ఇబ్బంది కలిగిస్తున్న కరెంటు పోల్‌లను వేరొక చోటుకు మార్చాలని వినతి పత్రంలో పేర్కొన్నట్టు తెలిపారు. ఈ విషయంపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌లకు కూడా వివరించారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే, విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఓల్డ్ ఎలక్ట్రిక్ డిపార్ట్‌మెంట్ అధికారులు రెండు రోజుల్లోనే పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మైనార్టీ నాయకులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా గతంలో గౌరీ నగర్‌లో రెండు ట్రాన్స్‌ఫార్మర్లు కావాలని కార్పొరేటర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, రెండుట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయించారని మైనార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ షకీల్, సుభాని మజీద్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ అబ్దుల్ సలీం, మజిది బాదర్ అధ్యక్షులు నవాజ్ గౌరీ, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మైస్కూల్ ఇటలీ వార్షికోత్సవ ఉత్సవాలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

మైస్కూల్ ఇటలీ వార్షికోత్సవ వేడుకలు మదాపూర్‌లో శనివారం ఘనంగా జరిగాయి. కార్పేడియం పేరుతో నిర్వహించిన ఈ వేడుకలు నగరంలోని పలు శాఖలకు చెందిన చిన్నారులు చిట్టి పొట్టి దుస్తులు ధరించి చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐటీ శాఖ కార్యదర్శి జయేష్ రంజన్ పాల్గొని చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా మైస్కూల్ ఇటలీ వ్యవస్థాపకురాలు అపర్ణ వల్లూరి మాట్లాడుతూ.. యూరోపియన్ దేశాలకు చెందిన న్యూరో సైన్స్ బేస్డ్ స్టడీని చిన్నారులకు నేర్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ చైర్మెన్ ప్రసాద్ గారపాటి, సీవో ఎంఎస్ఆర్ గుప్తా, డా. పీటర్, ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డా. చిన్నబాబు, ఇటాలియన్ ఎంబసీ ప్రతినిధి పెగ్గి ఫ్రెంచ్, దిలీప్ ఆచార్య, బ్రిజేష్ చౌహాన్, వెంకటమణ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తున్నాం

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్



నవతెలంగాణ-ఓయూ

బీసీలకు జరుగుతున్నటువంటి అన్యాయాలను, కులగణన సర్వేలో జరిగినటువంటి లోపాలను ఎత్తి చూపినందుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత, బడుగు బలహీన వర్గాల పార్టీ అని చెప్పుకొనే కాంగ్రెస్ పార్టీ అగ్రకులాలకు ఒక న్యాయం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఒక న్యాయం ఏవిధంగా చూస్తుంది అని ఈ సందర్భంగా అన్నారు. అగ్రకులానికి చెందినటువంటి ఎందరో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడి తిట్టిన వారే గాంధీభవన్ తగలబెట్టిన సందర్భాలు కూడా అగ్రకులాల నాయకులు చేశారన్నారు. వారికి ఎన్నడూ నోటీసులు ఇచ్చింది గానీ సస్పెండ్ చేయడం గాని జరగలేదని కేవలం బలహీన వర్గాలకు చెందిన వారినే టార్గెట్ చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. బీసీల గురించి మాట్లాడినందుకే తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేశారని ఈ సందర్భంగా లింగంగౌడ్ కాంగ్రెస్ పార్టీపై అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ బీసీల అగ్రహానికి గురిగాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ పాల్గొన్నారు.

హిందీని బలవంతంగా దక్షిణాదిపై రుద్దుతే యుద్ధమే



- దక్షిణాది జాక్ చైర్మెన్ ప్రొ. గాలి వినోద్ కుమార్

నవతెలంగాణ-ఓయూ

కేంద్ర ప్రభుత్వం ఉత్తరాది భాష హిందిని జాతీయ విద్యా విధానం పేరుతో బలవంతంగా దక్షిణాది రాష్ట్రలపై రుద్దితే ప్రజలతో తిరుగుబాటు తప్పదని దక్షిణాది జాక్ చైర్మెన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ కో చైర్మెన్‌లు నకిరేకంటి సంజీవరావు, ఆనంద్ కుమార్‌లతో కలిసి అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ.. జనాభా తమాషా పద్దతిలో బడ్జెట్ కేటాయిస్తూ దక్షిణాదికి తీవ్ర ద్రోహం చేస్తున్నారని 2026లో జరిగే డిలిమిటేషన్ ద్వారా 130 ఎంపీ స్థానాల్లో 30 కోల్పోయే ప్రమాదం ఉందని, దక్షిణాది ప్రజలు మేలుకోపోతే తమ ఆస్తి నష్టం హక్కులు వాటా ఆత్మగౌరవం కోల్పోతామని, అందుకు దక్షిణాదికి ద్రోహం చేస్తున్నా బీజేపీపై యుద్ధం చేయాలని ప్రజలకు ఆయన పిలుపు ఇచ్చారు.

జేవీవీ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం

- పాల్గొన్న డా.వి.ఆర్ శర్మ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమాన్ని శనివారం వెంగళరావు నగర్ డివిజన్‌లోని విజ్ఞాన జ్యోతి పబ్లిక్ స్కూల్‌లో, జన విజ్ఞాన వేదిక జూబ్లీహిల్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనవిజ్ఞాన వేదిక హైదరాబాద్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.రవీంద్రబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ఉపన్యాసకులు బాల సాహిత్య రచయిత డా. వి.ఆర్ శర్మ పాల్గొని మాట్లాడారు. శాస్త్ర ప్రగతే మానవజాతి ప్రగతి అని, దేశంలో శాస్త్ర రంగాలు అభివృద్ధి చెందాలంటే ముందుగా విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవాలన్నారు. ఈ దిశగా జేవివి చేస్తున్న కృషిని తెలియజేశారు. సైన్స్ మన జీవన గమనానికి గమ్యంకు దోహద పడుతుందంటూ.. సైన్స్ యొక్క ఆవశ్యకతను వివరించారు. శాస్త్రీయ దృక్పథానికి అందరూ ఆపాదిస్తూ ప్రకృతి గురించిన, సమాజాన్ని గురించిన నియమాలను అవగాహన చేసుకోవాలన్నారు. సైన్స్ సంబంధించిన వాస్తవాలను, అనుభవాల ద్వారాను పిల్లలలో సృజాత్మకతను పెంపొందించే విధంగా, ప్రయోగాలు ద్వారా తెలుసుకోవాలని విద్యార్థులకు, హాజరైన ఉపాధ్యాయులను కోరారు. అనేకమంది శాస్త్రవేత్తలు కృషితోనే మనం ఈరోజు అనేక సౌకర్యాలు పొందుతున్నామని బావి పౌరులుగా మీరు కూడా ఆ దిశగా పనిచేయాలని తెలిపారు. శాస్త్రీయ దృక్పథం, వాస్తవం అంటే నిజం కాబట్టి ఎందుకిలా, ఎపుడలా, ఎవరలా, ఎక్కడిలా, ఏ విధంగా అలా, ఏమిటిలా అంటూ ప్రశ్నల్ని అనునిత్యం ప్రశ్నించు కుంటూ హేతుబద్ధత కూడిన జవాబులుతో, శాస్త్రీయ దృక్పధం అనే కొలమానంగా తీసుకోవాలని, శాస్త్రీయ జీవన విధానంను ఆచరించినప్పుడే సమాజం ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక హైదరాబాద్ నగర కమిటీ గౌరవాధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖరరావు, కార్యదర్శి ఎం.రవీంద్రబాబు, జూబ్లీహిల్స్ జోన్ కమిటీ ఉపాధ్యక్షులు వై.యాదగిరి, బి.సుభాష్, విజ్ఞాన్ జ్యోతి పబ్లిక్ స్కూల్ సీనియర్ ప్రిన్సిపల్ జె.అరుణ కుమారి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చేనేతను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి



- కిరణ్మయి అలివేలు

నవతెలంగాణ-బంజారాహిల్స్

చేనేతను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని మిస్ అండ్ మిసెస్ స్ట్రాంగ్ అండ్ బ్యూటిఫుల్ వ్యవస్థాపకురాలు కిరణ్మయి అలివేలు అన్నారు. శనివారం బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన హ్యాండ్ టూ హ్యాండ్ చేనేత వస్త్ర ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె చేనేత కారుల వస్త్రోత్పత్తులు తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు. భారతీయ సంస్కృతిలో పట్టు, హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని కిరణ్మయి అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలేదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని, ప్రతి ఒక్కరు చేనేతకారులను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ.. ఈ ప్రదర్శన నెల 5వ తేదీ వరకు కొనసాగుతుందని, దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేత కారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

139 మంది శానిటరీ జవాన్ల బదిలీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ పరిధిలో 139 మంది శానిటరీ జవాన్లను బదిలీ చేస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు. 30 సర్కిళ్లకు సంబంధించిన 139 మందిని బదిలీ చేసినట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం 269 మంది శానిటరీ జవాన్లు పనిచేస్తుండగా అందులో 5 సంవత్సరాలు పైబడి ఒకే సర్కిల్ లో పనిచేస్తున్న 139 మంది శానిటరీ జవాన్లను తమ రిక్వెస్ట్ పై వారికి కావాల్సిన సమీప సర్కిళ్లకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం



- శ్రీ సాయి మోడల్ హై స్కూల్ డైరెక్టర్ సందీప్

నవతెలంగాణ - చర్లపల్లి

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదామని శ్రీ సాయి మోడల్ హై స్కూల్ డైరెక్టర్ సందీప్, ప్రిన్సిపాల్ హేమలత పిలుపునిచ్చారు.మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని మల్లాపూర్ డివిజన్‌లో శ్రీ సాయి మోడల్ హై స్కూల్ విద్యార్థులు శనివారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం సర్వ నాశనం అవుతుందన్నారు. వాటికి ఎంత దూరంగా ఉంటే, అంత మంచిదని తెలిపారు.విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్లన జరిగే నష్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టండి

- **జిల్లాలో 358 పరీక్ష కేంద్రాల ఏర్పాటు**
- **పది వార్షిక పరీక్షలకు 77,701 మంది విద్యార్థులు**
- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య పోస్టల్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చ్ 21 నుంచి ఏప్రిల్ 4 వ తేదీ వరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు 358 సెంటర్లలో మొత్తం 77,701 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు అయన పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్ లు, అలాగే చీఫ్ సూపరింటెం డెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. అదేవిదంగా ఏర్పాటు చేసే 28 రూట్లలో రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ముందుగా శిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను ముందుగా మూసివేయాలన్నారు.

పరీక్ష కేంద్రాల్లో పారిశుద్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యాంగా కేంద్రాలలో నిరంతర విద్యుత్ , తాగునీరు ఉండేలా చూడాలని మూత్రశాలల సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్షా కేంద్రాలకు తరలించాలని అన్నారు.హైదరాబాద్ లో ట్రాఫిక్ దృష్ట్యా ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో తప్పక బందోబస్తు నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు.

పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అన్నారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల్లో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని, అలాగే విద్యార్థులకోసం ఎస్ ఎస్ సి ఎగ్జామ్స్ ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు . పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పని తీరును ఎప్పుడికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశం లో డీఆర్ఓ ఈ.వెంకటాచారి,డీఈఓ ఆర్. రోహిణి , డీఎంహెచ్ఓ డా. వెంకటి, అదనపు డిసిపి రవీందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏడిఈ ప్రార్థన, డిప్యూటీ ఆర్ఎం భీమ్ రెడ్డి, పర్యవేక్షకులు జహీరొద్దీన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



యూనిఫామ్ సర్వీస్‌కు చెందిన పిల్లలకు 50శాతం సీట్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా మంచిరేవులో పోలీస్ అండ్ యూనిఫామ్ సర్వీస్ పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నెలకొల్పుతున్న నేపథ్యంలో బ్రోచర్‌ను, వెబ్‌సైట్‌ను సీఎం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా నగర సీపీ సీవీ ఆనంద్ శనివారం కమిషనరేట్‌లో అధికారులతో కలిసి పాల్గొన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో ఆడ్మిషన్స్ ప్రారంభయ్యాయని, 50శాతం అడ్మిషన్స్ యూనిఫామ్ సర్వీస్‌కు చెందిన వారి పిల్లలకు రిజర్వు చేశారని సీపీ వివరించారు. హోంగార్డు నుంచి ఎస్ఐ వరకు, ఎస్ఐ నుంచి అదనపు ఎస్పీ, ఐపీఎస్ పిల్లలు వివిధ కేటగిరిలో ఆడ్మిషన్లు పొందవచ్చున్నారు. ఈ స్కూల్ ఏర్పాటుకు సీపీ సీవీ ఆనంద్ ప్రత్యేక చొరవచూపారు. సిబ్బంది నియామకం, లీజ్ డీడ్స్, ఎంఓయూతోపాటు ఇతర మౌలిక వసతుల కల్పనకు పూర్తిసహాయ సహకారాలను అందించారు. ఈ స్కూల్ ఈనెల 31న ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు.

ఉద్యోగుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లాం..

- **త్వరలోనే పరిష్కారం**
- **జిల్లా టీఎన్జీవోస్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, డాక్టర్ ముజీబ్**



నవతెలంగాణ- సిటీబ్యూరో

ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే సమస్యలు పరిష్కరమవుతాయని టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ(ముజీబ్) తెలిపారు. శనివారం హైదరాబాద్ జిల్లా టీఎన్జీవోస్ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎస్. విక్రమ్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్ , ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ హాజరయ్యారు. హైదరాబాద్ జిల్లాలోని ఉద్యోగుల సమస్యలపై కార్యవర్గ సమావేశంలో చర్చించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 7న నిర్వహించే కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. వివిధ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు తమ కార్యాలయాల్లోని మహిళా ఉద్యోగులను తప్పనిసరిగా మహిళా దినోత్సవ వేడుకలకు హాజరయ్యేలా చూడాలని జిల్లా అధ్యక్షులు ఎస్. విక్రమ్ కుమార్, కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, వివిధ యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులను కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, కొండల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఉమా దేవి, శైలజ, మురళీధర్, సంతోష్ కుమార్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్. రాజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఉమర్ ఖాన్, నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముజీబ్ , ఖలీదు, సుజాత, గీత, వైదిక శాస్త్రి, ముఖీమ్, శ్రీధర్, ఇతర హైదరాబాద్ టీఎన్జీవో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



సమాజానికి దిశా నిర్దేశనం చేసే వారు రచయిత్రులే

నవతెలంగాణ- కల్చరల్

సమాజంలో వివిధ వర్గాల ప్రజలు కుటుంబవ్యవహారాలు ఆచార సంస్కృతి సంప్రదాయాలు అవగాహన చేసుకుని తమ రచనలతో దిశ నిర్దేశనం చేయగలిగిన వారు రచయిత్రులేనని రాష్ట్ర పూర్వ ఎన్నికల అధికారి పార్థసారథి అన్నారు. భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో అక్షర యాన్, సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ అభిజ్ఞ భారతి ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సాహిత్య సదస్సు రవీంద్ర భారతిలో శనివారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పార్థ సారథి పాల్గొని సదస్సును ఆరంభించి మాట్లాడారు. అమ్మల నుంచే భాష బిడ్డలకు అందుతుందని అందుకే మాతృ భాష అంటారని చెప్పారు. అక్షర యన్ 1500 పైగా రచయిత్రుల సంఘంగా చేస్తున్న సాహితీ కృషి అభినందనీయమన్నారు. తొలి విభాగం లో నాటి తరం రచయిత్రుల గురించి నేటి రచయిత్రులు ప్రసంగాలు చేశారు. నృత్య గురువు డాక్టర్ దీపికా రెడ్డి, రచయిత్రి డాక్టర్ ముక్తేవి భారతి రాణి నల్లమోతు తదితరులు మాట్లాడారు.ఈ సందర్భంగా మూడు తరాల వారసులు ఒకే కళా రూపం పై కృషి చేసినందుకు ఇరవై కుటుంబాల వారిని సత్కరించారు. అరుణా సుబ్బా రావు పేరడీ పాటలు భూదేవి లలిత గీతాలు జయ సూర్య బృందం వాయిద్య గోష్ఠి తో ఆకట్టుకున్నారు

IN THE COURT OF THE HON'BLE PRE JUNIOR CIVIL JUDGE-CUM-JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RR.DISTRICT AT: SHADNAGAR
O.S.No. 212 OF 2024

Between
1.Yedira Saraia W/o. Late Yedira Beerappa Aged about 67 years. Occ. House wife, R/o. H No.2-24, Plot No. 23, Shanthi Nagar, Near Grane Saraswathi School, Vanasthalipuram, RR.District
2.Dudyala Latha W/o. Dudyala Venkatesh D/o.Late Yedira Beerappa Aged about 46 years, Occ: House wife, R/o. H.No.2-2-1074/19, Bathukamma kunta, Bagh Amberpet. Hyd-500013.
3.Yedira Uday Kumar S/o. Late Yedira Beerappa. Aged about 43 years, Occ: Pvt. Employee, R/o. H.No.2-84/1, Road No.6/2, Near Govt. B.C. Hostel, Shanti Nagar, Hayathnagar, RR District-70
...Plaintiffs
AND
1. The Tahsildar, Keshampet Mandal, R.R.District
2.All Concerned
...Defendants

To
ALL CONCERNED
Please take Notice that, the above said Plaintiffs have filed the Suit for Declaration to declare the Plaintiffs are the Legal Heirs of Late Yedira Beerappa in respect of suit schedule property, in which if any person or persons having any claim, interest or objections, they may appear before the above said court on 06-03-2025 at 10.30 am, as such please make it convenient to attend either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

SUIT SCHEDULE PROPERTY
All that the piece and parcel of agriculture land bearing Sy.No.85/UU/1, admeasuring Ac.2-10 Gts., Sy.No. 88/1A/1/1/2 admeasuring Ac.0-05 Gts, and Sy No.88/E/1 admeasuring Ac.0-05 Gts, total admeasuring Ac.2-20 Gts, situated at Lemamidi Village, Keshampet Mandal, Ranga Reddy District, Telangana State, and bounded as follows:
NORTH:Land in Sy No. 85 & 88
SOUTH: Land in Sy No.85 & 88.
EAST:Land belongs to Marr Reddy.
WEST: Land in Sy No.88.
// BY ORDER OF THE COURT //
(D.VENKAT REDDY)
Advocate.
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet, Hyderabad
Cell: 99480 97075.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT BHONGIR
O.S.NO: 139 OF 2018

BETWEEN :
Nallamasu Mahendar goud & another
...Plaintiff.
And
Nallamasu Balamma & another
...Defendants
TO:
1. lanka Devendranath S/o Sattaiah
2. Smt. A. Shymala W/o Rama Rao
Both are R/o Hno 6-5-386 New Boiguda Secunerbad Hydrabad dist.

Notice
Take Notice that the Plaintiff filed the suit for partifion and separate possesion and declaration of the Register sale deeds as null and void DOC No 3308/2004 Dated on 9-6-2004 and Doc no. 6215/2004 dated on 2-11-2004 Bhongir in respect of the suit schedule lands survey No. 209 (1-29) syno 212 (1-12), syno.213 (2-01), Totel Admg AC 5-02Gts dry lands situated at Banda Somaram village, Bhongir mandal, yadadri bhongir dist. The case is posted on 5-3-2025 at 10:30 am before the above said Hon'ble court for yours apperance eithere in persons are through an advocate duly instructed by with you Failing which the matter will be decided on merits in ex-parte
(BY ORDER OF THE HON'BLE COURT)
SD/-
MATTA VENKATESHVARLU
A. MALLESHAM
ADVOCATES
BHONGIR

IN THE COURT OF THE HON`BLE III ADDL.SENIOR CIVIL JUDGE, R.R.DISTRICT AT: L.B.NAGAR
I.P.No.71 of 2013

Between :
Sri.B.Tirumal Reddy S/o.Sri. B.Narsimha Reddy, Aged 43 years Occ: Passenger Auto Driver, R/o.H.No.5-116/3, Rajalxmi Nagar, B.N.Reddy Nagar, R.R.Dist.
...Petitioner
And
Parvathalu & others
....Respondents No.1 to 16
TO,
1.Janga Reddy, S/o.Not Known, Occ:Business, H.No.17-1-388/P/56 Poornadhaya Clony, Saidabad, Hyderabad-59
2.Srinivasulu S/o. Not Known, Aged Major Occ: Teacher, C/o.Sri.K.Mahender, Kudashpally Village, Marriguda Mandal, Nalgonda Dist.
...Respondent No.3 & 13
NOTICE
Please take notice that, Petitioner herein have filed the above Insolvency Petition to Declare him as insolvent and Hon`ble court has posted the case on 10-03-2025 and same is coming for your appearance. If you has any objections, make it convenient to appear on 10-03-2025 at 10.30 A.M. before the above Hon`ble court either in person or through your advocate/s, failing which the matter will be decided as per law.
(By order of the court)
VIKAS MADHIKAR,
Advocate,
#Flat No.304, Balaji Estate, New Gaddiannaram, Dilsukhnagar,Hyd-60.
Cell : 9848063512

IN THE COURT OF THE HONOURABLE XXVII ADDITIONAL ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, SECUNDERABAD
I.A.NO: 1256 OF 2023
AND
OS NO.9 OF 2022

Between :
Sri Nitin Kumar Agarwal and 3 others.
...Petitioners/Plaintiff
And
M/s.Guru Enterprises and others.
...Respondents/Defendants 1To 5
M/s.Guru World, represented by its Proprietor Navjeet Singh, S/o. Kamal Jeet Singh, aged about 53years, having its office at 10-3-32/9/18, East Marrepdlly, Secunderabad - 500 026,
....RESPONDENT /DEFENDANT NO.4
The petitioner has filed the above Original suit for Eviction, recovery of arrears and mesne profits over the Petition Schedule Property. against you and the said matter is posted to 27.02.2025 for your appearance in I.A.NO:1256 OF 2023 You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.
// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/-
S.NAGESH REDDY
ADVOCATE
Flat No. 101 & 102
#6-3-663/7/6,Somajiguda
Hyderabad – 82.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: SRIKAKULAM
I.A.455/2024 in G.W.O.P. 2/2023

Between:
Sri Singuru Suresh Kumar ..Petitioner
And
Smt. Singuru Vasundhara
...Respondent
NOTICE
To, **The Respondent:**
Smt. Singuru Vasundhara,
W/o. Sri Singuru Suresh Kumar D/o. Pydi Venkata Ramana, Permanent R/o Kintali Village, Modavalasa, Ponduru Mandalam, Srikakulam District and Present R/o. Flat No.403, Bheeram Guda, Ameerpet, Hyderabad-502032.
Please take notice that the above named petitioner filed I.A.455/2024 in G.W.O.P. 2/2023 against you to handed over the minor child i.e. Singuru Gurpreet to the custody of the petitioner. You are hereby required to appear in this Court on **28-03-2025** at **10:30 A.M.** in person or by pleader duly instructed and able to answer all materials questions relating to the above proceedings. Also take notice that in default of your appearance on the aforesaid day the matter will be settled and the said case heard and determined in your absence.
(By Order of the Hon'ble Court)
PILLA JAI SHANKAR, Advocate & Notary
#59-15-28, Malkapuram, Visakhapatnam,(AP)
Cell: 98495 77197

IN THE COURT OF THE MACT-CUM-XXVII ADDI CHIEF JUDGE: CITY CIVIL COURTS, AT: SECUNDERABAD.
O.P.NO.471 OF 2023

Between:
Batna Laxmi & Others
Vs
M.Vishal Chary & Others
NOTICE
R1.M.Vishal Chary, S/o.M.Laxman, (Driver) Aged aboutb 31 years, Occ: Driver, R/o. Hno.1-9-202/15, Hanuman Nagar Colony, Kushaiguda, Hyderabad, Telangana-500062
R2.Srinivas Goud I, S/o. NagaRaju Goud I, (Owner) Aged Major, Occ: Business, R/o. Hno. 13-1-49, Babbu guda, Glass Factory, Mothinagar, Hyderabad, Telangana-500018.
WHEREAS the Petitioner has filed the above case against you for compensation under M.V Act and Rules and the same is posted for your appearance on 03.03.2025. Hence, you are requested to appear before the said Hon'ble Court, at 10.30 AM either in your person or through your Advocate on the said date, otherwise, the matter will be decided in your absence.
// BY ORDER//
M/s P.Srinivas,
M.Dhanalakshmi,
N.Raju Naik,
K.Sneha, Advocates.
H.NO.6-18/1, "SHREE" NIVAS, Sreeram Nagar Colony, Anupuram, Kapra, ECIl., Hyderabad-500 062
Mobile: 9246365011.
COUNSEL FOR THE PETITIONERS

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT :CHEVELLA.
O.S.No.96 of 2024.

Between:
Mrs.Jogu@ Jonnada Anjamma, W/o.Late J Yadaiah Mrs.Jogu @Jannada Anasuya,W/o.Late Satyanarayana Mrs.Jogu@ Jonnada Lakshmi,C/o.Jonnada Ramulu
....Plaintiffs
And
1.The Tahsildar Shankerpally Mandal Rangareddy District.
2.All Concerned
...Defendants
To
All Concerned
...Defendant No2
NOTICE
That the above named Plaintiff No. 1 ,. 2,and 3, being the daughters has filed the above suit for declaration to declare them as legal heir of deceased Late Jogu Balaiah, the said case is filed against you and another,before the Hon'ble Senior Civil Judge Chevella Court and the above suit is posted on 24-03-2025 for objections. If any person/s he/she/they are having any objections he/ she/they may appear before the Hon'ble Court on 24-03-2025 at 10.30 am either in person through an Advocate, failing which the matter will be decided as Exparte in your absence.
(BY ORDER OF THE COURT)
N.HARIPRASAD,
Advocate
O/o:3-5-926/13/1,Himayath Nagar,Hyderabad

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE CHEVELLA, R.R.DIST, AT: CHEVELLA.
O.S.No.73 OF 2024.

Between:
Nakka Bhaskar Rao and others
---PLAINTIFFS
VS.
Mohd. Khaja and others
---DEFENDANTS.
To,
(D-7)-Mohd Jafar, S/o late Mohd Abdul Khadar, aged about 57 yrs, Occ:Business, R/o H.No.13-4-85/11, Karwan Pannipura, Asif Nagar, Hyderabad,
Sir,
Please take Notice/Summons that the above-named Plaintiffs have instituted a civil suit against you and others for Declaration of Title and Perpetual injunction in respect of Plaint schedule described lands bearing Sy.No.298/RU/2 adm. Ac.3-18 guntas and Sy.No.299/LU adm. Ac.2-09 guntas total Adm. Ac.5-27 guntas situated at Nyalata village, Chevella Mandal, Ranga Reddy District. In the above suit, you are arrayed as Defendant No.6 to 8 and the above case is posted on 5-3-2025 for your appearance. Therefore make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned Court at 10.30 A.M. on 5-3-2025. Otherwise the matter will be decided in exparte.
(BY ORDER OF THE COURT)
K. Sanjeeva Reddy
Advocate.
K.Sanjeeva Reddy
Advocate.
H.No.7-2-320/P, Padma Sri Hills, Bandlaguda Jagir village, Bandlaguda Jagir Muncipal Corpo R.R.Dist. Ph: 98495 23948
COUNSEL FOR PLAINTIFFS

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (PRINCIPAL DISTRICT JUDGE) AT HANAMKONDA
IN O.P.NO. 495 OF 2019

Between:-
Bura Swathi & Others
...Petitioner
AND
Orem Vamshi Raj & others
...Respondents
N O T I C E
TO.
1. SBI General Insurance Co., Ltd, rep by its Branch Manager, 0/0 Branch Office 3rd floor, Ozone Commercial Complex, H.No.6-3-669/1,Panjagutta Main Road, Hyderabad. (Respondent No.6)
Please take notice that the above O.P., filed by the petitioner against you and others for grant of compensation on account of death of the deceased in Motor vehicle Accident and the said case is posted on)1 -03 -2025 for your appearance. Therefore, you are hereby ordered to appear before the said Court on the above said date at 10-30 A.M., either in person or through an Advocate, Filing which the matter will be decided expert.
// BY ORDER OF THE COURT //
Sri. COLLETI RAMA KRISHNA
Sri. RADARAPU SRINIVAS
Advocate - Hanamkonda
Cell : 9849250040

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, MEDHCAL MALKAJGIRI DISTRICT AT: KUKATPALLY
O.S.No. 22 OF 2025

Between:
1.Pattepu Lalitha & another
...Plaintiffs
AND
1.The Tehsildar, Balanagar Mandal
2.All Concerned ...Defendants
NOTICE
To,
2. ALL CONCERNED
Please take notice that the above-named plaintiffs I.e. 1. Pattepu Lalitha D/o. Dandu Veeraiah, W/o. Pattepu Shanker, aged about 71 years, Occ: Housewife, R/o. 5-9-1006/7/8, GunFoundry, Abids, Nampally, Hyderabad - 500001 & 2. Padige Aruna D/o. Dandu Veeralah, W/o. Padige Ramnath, aged about 68 years, Occ: Housewife, R/o. 3-105/3/2/3/2, Sri Laxmi Nagar Colony, Boduppal, Medchal-Malkajgiri District - 500092 has filed said suit seeking declaration to declare as legal heirs of Dandu Rajamani W/o. Late D Veeralah and to declare as successors of Dandu Rajamani W/o. Late D Veeraiah over the suit schedule property i.e., All the House No. 188/SRT, MCH No. 7-2-409, situated at Industrial Housing Colony, Sanathnagar, Balanagar Mandal, Medchal-Malkajgiri District and same is registered at Sub-Registrar Office, Sanjeeva Reddy Nagar, Hyderabad and bounded by: NORTH: SRT 203, SOUTH:Road, EAST:SRT 187 & WEST :SRT 189 against the defendants i.e., 1) The Tahsidhar, Balanagar Mandal and 2) All Concerned vide OS. No. 22 of 2025 on the file of the Hon'ble Senior Civil Judge, Medchal-Malkajgiri District at Kukatpally and the said matter is posted on 12-03-2025 at 10.30 A.M., for submitting your objections i.e., from third parties if any and also appearing either in person or through an advocate. If you fail to appear before the Hon'ble Senior Civil Judge, Medchal-Malkajgiri District at Kukatpally on 12th day of March, 2025 at 10-30 O' clocks in the forenoon. Else the OS. No. 22 of 2025 will be decided exparty in accordance with law
(BY ORDER OF THE COURT)
SD/-XXX
SREENIVASA RAO VELIVELA
G.SRINIVAS, ADVOCATES
O/O.FLAT NO.1, HIG(OG), BLOCK NO.3, BAGH LINGAMPALLY, HYDERABAD-44,
PH: 8886225856
COUNSEL FOR THE PLAINTIFFS

IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR
O.S. No. 423 OF 2021

Between:
C.Padma Reddy
...Plaintiff
AND
MD. Shahnawaz and Others
...Defendants
To,
1) Sri M. A. Haisiddiqui, S/o Mohd. Abdul Qadeer Siddiqui,Aged about 36 years, Occu: Business,R/o H. No. 18-12-418/10/1/B/17,Hafiz Baba Nagar, Chandrayangutta,Hyderabad
2) Sri Waseemuddin,S/o Azeemuddin, Aged about 42 years, Occu: Business, R/o H. No. 18-7-423/A/745, Indo Embassy School backside,Amannagar, B Colony,Hyderabad.
3) Sri Syed Ishaq, S/o Syed Khaja, Aged about 37 years, Occu: Business, R/o H. No. 20-3-140/13, Shah Gunj, Ward No. 20, Hyderabad.
Take notice that the above-named plaintiff has filed a suit for Perpetual Injunction against you. The said case has been posted to **21.03.2025** before the above mentioned court for your appearance. Therefore, you can appear before the above- mentioned court on the above said date at 10.30 A.M. either in person or through pleader. Otherwise, the matter will be decided Ex. Parte.
(BY ORDER OF THE COURT)
Sd/-
M/s. R.PRASANTH
Advocates
#Plot No.3, Road No.2, Sringeri Colony Mohan Nagar, Kothapet, L B Nagar, Hyderabad- 500035
Mobile No: 9676910048

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT KALWAKURTHY
O.S.No.164 of 2024

Between:
Chimmula Narsimha Reddy
...Plaintiff
And
Pulipati Shekar and others
....Defendants
NOTICE
To
Gurram Prabhakar Reddy, S/o Papi Reddy, aged 60 years, Occupation: Business, R/o H.No.17-1-382/V/2/52, Vyshali Nagar Colony, Champapet, Ranga Reddy District, Mobile: 9393307245. ...Defendant No.3
Take notice that the above suit filed for cancellation of General Power of Attorney No.561/2016, dated 01-02-2016 and declare the Sale deed No.1207/2016, dated 10-03-2016 and Sale deed No.6790/ 2018, dated 12-09-2018 null, void, invalid and illegal and not binding on plaintiff U/s 26 and Order VII, Rule 1 of C.P.C. against you and others the case is posted on 20-03-2025 for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Court on 20-03-2025 at 10-30 A.M. the suit will be decided ex-parte against you.
"By the Order of the Court"
Date: 02-03-2025
Hyderabad.
P. Jagadeeshwar Reddy,
L. Raghavendar Reddy, Advocates,
Flat No.405, City Centre Apartment, Beside South India Shopping Mall, Near Metro Pillar No.1612, Margadarshi Colony, Kothapet, Hyderabad 500 035.
Cell No.9440296373, 9700589489.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT :CHEVELLA.
O. S.No.95 of 2024.

Between:
Mrs.Anela Laxmibai,W/o.Anela Babu Rao,D/o.Late Ramachandraiah
Mrs.Tirupathi Padma, W/o. Satyanarayana,D/o.D Late Ramachandraiah
Mrs.Chinnaroyyala Shanta, W/o. C.Srinivas,D/o.Late Ramachandraiah
Mrs.Saduvolla Swaroopa,W/o. Gandaiah,D/o. Late Ramachandraiah
Mrs.T.Mangamma,W/o.T.Narsimha ,D/o. Late Ramachandraiah
Mrs.A.Bhulaxmi @ Devi,D/o. Late Ramachandraiah ....Plaintiffs
And
1.The Tahsildar Shankerpally Mandal Rangareddy District.
2.All Concerned
...Defendants
To
All Concerned ...Defendant No.2
NOTICE
That the above named Plaintiff No. 1, No.2, 3, 4, 5 & 6 being the daughters has filed the above suit for declaration to declare them as legal heir of deceased Late Ramachandraiah the said case is filed against you and another before the Hon'ble Senior Civil Judge Chevella Court and the above suit is posted on 24-03-2025 for objections. If any person/s he/she/they are having any objections he/ she/they may appear before the Hon'ble Court on 24-03-2025 at 10.30 am either in person through an Advocate, failing which the matter will be decided as Exparte in your absence.
(BY ORDER OF THE COURT)
N.HARIPRASAD,
Advocate
O/o:3-5-926/13/1,Himayath Nagar,Hyderabad

IN THE COURT OF THE XXII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.No.3253 OF 2022

BETWEEN:
SYNDICATE BANK ....Plaintiff
A N D
M/s.Laxmi Prasanna Swashakthi sangam. and 10 others.
...Defendants
To
1.M/s.Laxmi Prasanna Swashakthi Sangam, R/o. Raiduragam, Serilingampally, Hyderabad Represented by its Members / Leaders ,i.e., Smt.PAnitha, Smt. MdShabana.
2.Smt.P Anitha, W/o.P.Santhosh, R/o H.No.1-29, Rayduragam, Rai Darga, Golkonda, Hyderabad,
3.Smt.MdShabana, W/o.Abbumiya R/O H. No. 5-26/1, Raidurga, Golkonda, Hyderabad,
4.Smt.BokkaJeevamani, W/o. B.Yesudanam, R/O. H. No. 5-57, Nandigama, Sattenapalli, Guntur
5.Smt.K.Bheemamma, W/o. K.Mohan, R/O.H.NO. 8-1-293/38/39, Raldurga, Shaikpet, Golkonda, Hyderabad,.
6.Smt.GudavoniBalamna, W/o. Sanjanna, R/o. H.No. 8-3-228/578/9/1, Rajendranagar, Yusufguda, Hyderabad, .
7.Smt.Md.Mahabubee, W/o. Abbu Miya, R/O. H.No.2-91/A, Dubba Gudem, Kataram, Karimnagar,
8.Smt.KSukkamma, W/o. K.Prakash, R/o H.No.5-40/1/A, Mala Basti, Raidurga, Serilingm pally, Golkonda Hyderabad.
9.Smt.PillagroniLaxmi, W/o. P.Balaiah, R/o.H.No. 1-94, Chennor, Tadipatri,Mahabubnagar, Telangana-509 206.
10.Smt.Sharada, W/o.Balaswamy, R/o tippadampalli, tippadampalli Mandal, Mahabubnagar,
11.Smt.ThikkoluManemma, W/o. T.Narsimhulu,R/o.H. No.80/2, JNNURM Bahadur Pally, Qutubullapur, Bowrampet, Rangareddy, ...Defendants
It is to inform you that the above case is filed against you for recovery of money and the case stands posted to 04.03.2025 for your appearance at 10:30 A.M. If you fail to appear on the above date at 10:30 A.M. in the above said Court either in person or through an Advocate, the suit will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
Smt. G.RAMA MANOJA
(ADVOCATE)
Flat No.102, Signature Apartment, Begumpet, Hyderabad - 500 016
Mobile No.: 98480 31546

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE : RANGA REDDY DISTRICT : AT : HAYATHNAGAR
O.S.No.87 of 2025

Between :
Yerra Masaiah
...Plaintiff
And
Smt. Balla Saradamba
...Defendant
To,
Smt Balla Saradamba W/o. B.Veerabhadra Rao Aged major, Occ: Nil, R/o. Near Pata Asupathri, Jayathi Vari Street, Peddapuram, East Godavari District, A.P.
Take notice that the Plaintiff herein filed a suit for Specific Performance of Agreement of Sale. The above suit is posted on 25-03-2025 at 10:30 A.M. for your appearance. You may appear in person or through Advocate, otherwise the proceedings may proceed in your absence.
SCHEDULE OF PROPERTY
All that plot No.146 admeasuring 233 Sq.yards or its equivalent to 194 Sq.Mtrs, forming part of the approved layout vide resolution No.2 of Grampanchayth, Pedda Amberpet dated 24-12-1974 in Sy.No. 193, 194, 196 & 198 situated at Pedda Amberpet Village, Hayathnagar Revenue Mandal, R.R. District is bounded by : North : Plot No. 149, South : 25' Wide Road, East : Plot No.147, West : 30' Wide Road
// BY ORDER OF THE COURT //
AKKINEPALLY RAM GOPAL RAO
Advocate,
H.No.11-8-92/11, Kranthinagar, Saroornagar, Hyderabad-500035
Counsel for Plaintiff

మహారాష్ట్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ఒంగోలు
A.S.37/2019

Between:
తన్నీరు వెంకమ్మ మరియు ఇతరులు
...అప్పిలెంట్స్
మరియు
చెంబెటి రమణమ్మ మరియు ఇతరులు
...ప్రతివాదులు
To
R5 వై. ప్రవీణ్‌కుమార్ తండ్రి యాదయ్య, వయస్సు 39 సంలు, డోర్ నెం. 16-2-147-1/ఎ, అక్బర్‌బాగ్, హైదరాబాద్ సిటీ
పై దావాలో అప్పిలెంట్స్, రెస్పాండెంట్స్ మీద AS 37/2029 ని వేసి అది డిస్మిస్ అవ్వగా, సదరు అప్పీల్‌ను రిస్టోర్ చెయ్యమని అప్పిలెంట్ IA 343/2024 In AS 37/2019 దాఖలు చేసివున్నారు మరియు అందులో సెక్షన్ 5 పిటీషన్ IA 342/2024 In AS 37/2019 మరియు ఈ అప్పీల్‌లో మొదటి రెస్పాండెంట్ చనిపోయినందున, వారి వారసులను చేరుస్తూ IA 346/2024 In AS 37/2019 దానికి సంబంధించి సెక్షన్ 5 పిటీషన్ IA 344/2024 In AS 37/2019 మరియు అప్పీల్ అబెట్‌మెంట్ అయినందున, దానికి సంబంధించిన పిటిషన్ IA 345/2024 In AS 37/2019 దాఖలు చేసివున్నారు. సదరు పిటీషన్‌లో మీకు నోటీసు నిమిత్తం 05-03-2025 హాజరు కావలసివున్నది. కావున సదరు వై.ప్రవీణ్‌కుమార్/R5 ఆ రోజు ఉదయం. 10.30 ని.లకు పై కోర్టు నందు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరు కావలెను, లేనియెడల మీ పరోక్షములో కేసును తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఒంగోలు
తేది:26-02-2025
ఇట్లు
ఆర్. శేషవరావు,
అడ్వకేట్
ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్

'రానున్న ఎన్నికల్లో ఆర్పీఐ పోటీ'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రానున్న ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గం నుంచి తమ పార్టీ పోటీ చేయబోతున్నట్లు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అత్వాలే) తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మ అన్నారు. ఈ మేరకు శనివారం బషీర్ ప్రెస్‌క్లబ్‌లో పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పద్మకు పార్టీ జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, అభివృద్ధి లక్ష్యంగా తమ పార్టీ పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ కార్యదర్శి ప్రభుదాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్న ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ నాయుడు, సెక్రటరీ గోరఖ్ నాథ్ సింగ్, ఉపాధ్యక్షులు రవికుమార్, పీటర్, రామస్వామి, మహిళా విభాగం ఇంచార్జీలు పుష్పలత, రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రి బ్లడ్ బ్యాంకు తనిఖీ

- బ్లడ్ సెల్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంక్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ రక్త నిల్వలను, రిజిస్టర్‌లో నమోదవుతున్న వివరాలను శనివారం బ్లడ్ సెల్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ అడిగి తెలుసుకొని రికార్డులను తనిఖీ చేశారు. గర్భిణీ స్త్రీలకు, సర్జరీ అవుతున్న రోగులకు రక్తం అవసరం ఉన్నవారికి ఎప్పటిక ప్పుడు సరఫరా చేస్తూ వాటి వివరాలను రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్, స్టాఫ్‌నర్సులు, సిబ్బందికి ట్రైనింగ్ ఇస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, ఆర్ఎంఓ డాక్టర్ సాధన, టెక్నికల్ ఆఫీసర్ కె రమేష్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శృతి, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

మసీదుల వద్ద ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

రంజాన్ మాసంలో మసీదుల వద్ద ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రభుత్వ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రార్థనలు చేసుకునే వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే ముఠా గోపాల్ జలమండలి, జీహెచ్ఎంసీ, విద్యుత్ శాఖ, ముషీరాబాద్ పోలీసులు, చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసులతో కలిసి బోలక్‌పూర్ డివిజన్‌లోని బడి మజీద్, బిలాల్ మసీద్ తదితర వాటిని సందర్శించి మసీదు పెద్దలతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ముస్లింలు ఉపవాస దీక్షలో ఉండి సామూహిక ప్రార్థన చేసేందుకు మసీదులకు వేల సంఖ్యలో హాజరుకానుండడంతో మసీదుల వద్ద వెంటనే కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, మంచినీటి సౌకర్యం, పారిశుద్ధ సమస్య తలెత్తకుండా జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు సకాలంలో స్పందించి పనులు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం కార్తీక్ రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్, జీహెచ్ఎంసీ డీఈ సన్నీ, శానిటైజర్ సూపర్వైజర్ గోవర్ధన్, చిక్కడపల్లి ట్రాఫిక్ ఎస్సై యాదగిరి, ముషీరాబాద్ ఎస్సై ప్రసాద్ రెడ్డి, స్ట్రీట్ లైట్ సూపర్వైజర్ బాలు నాయక్, గొల్లపూడి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వై .శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర నాయకులు షరీఫ్ , మసీద్ సభ్యులు నజీర్ భాయ్, దిల్బర్ హుస్సేన్, రహీం, డివిజన్ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ అలీ, రెహమత్ అలీ, నాయకులు శంకర్ గౌడ్ మీడియా ఇంచార్జ్ ముచ్చుకుర్తి ప్రభాకర్, హాజీ పాష, దస్తగిరి, ప్రవీణ్, కేంసాయి, ఆరిఫ్ తదితరులున్నారు.

మన బస్తీ.. మన బడి.. బడ్జెట్ వచ్చేనా..!

- స్కూల్‌ల చుట్టూ తిరుగుతున్న కాంట్రాక్టర్లు..
- ఇబ్బందులకు గురవుతున్నా ప్రధానోపాధ్యాయులు..



నవతెలంగాణ-ధూల్‌పేట్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించడానికి గత ప్రభుత్వం మన బస్తీ.. మన బడి చెప్పట్టింది.. కానీ బడ్జెట్ మరచిపోయింది. దీంతో నేటికీ పనులు చేసిన బడ్జెట్ రాక అటు కాంట్రాక్టర్లు ఇటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన చేపట్టిన మన బస్తీ.. మన బడి... పేరుతో పనులు చేపట్టారు. ఆ పనులు పూరై ఏడాది గడిచినా నేటికీ బడ్జెట్ రాకపోవడం విశేషం.. ఈ పనులు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఎస్ఎంసీ(స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ)కి బడ్జెట్ కేటాయించారు. వాటిలో నుండి వర్క్ ప్రొఫైల్‌ను బట్టి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెల్లించాల్సింటుంది. దీంతో ఆ కాంట్రాక్టర్‌లు పాఠశాలల చుట్టూ తిరుగుతున్నారు. పాఠశాల ఎస్ఎంసీ కమిటీ విద్యా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్లు తమ బడ్జెట్ వెంటనే కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

రాష్ట్రంలో 26,065 పాఠశాలల్లో అభివృద్ధి పనులకోసం రూ.7,289 కోట్లను ప్రభుత్వం మంజూరు చేస్తున్నట్లు నాటి ప్రభుత్వ మంత్రి వర్గం పేర్కొన్నా విషయం తెలిసిందే. ఇందులో మొదటి విడతలో 35శాతంగా 9,123 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకు రూ. 3,497 కోట్లను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో పాఠశాలల్లో ప్రహరీ గోడ నిర్మాణం, పెయింటింగ్, విద్యుత్ సౌకర్యం, తాగునీటి సరఫరా, టాయిలెట్స్ నిర్మాణం, ఫర్నిచర్ ఏర్పాటు, గ్రీన్ చాక్ బోర్డ్ ఏర్పాటు వంటి పనులను చేపడుతున్నట్లు అధికారులు వివరించారు. హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజక వర్గాల పరిధిలో 690 పాఠశాలలు ఉండగా, మొదటి విడతలో 239 పాఠశాలలను అభివృద్ధి పనులను గుర్తించారు. వీటిలో రూ.44 కోట్లను కేటాయించినట్లు వెల్లడించారు. వీటిలో వివిధ కారణాలతో 198 పాఠశాలల్లో మాత్రమే పనులను చేపట్టినట్లు వివరించారు. మన బస్తీ.. మనబడి.. బడ్జెట్ కేటాయిస్తామంటూ ఉన్నతాధికారులు నేటికీ ఇవ్వడం లేదని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. అటు పాఠశాల చుట్టూ, విద్యా ఉన్నతాధి కారుల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. దీనికి తోడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు ఏమి చెప్పలేక ఆవేదన చెందుతున్నారు. పాఠశాలల మెనేటెస్, విద్యార్థుల బోధనల శ్రద్ధ వహించే వారికి కాంట్రాక్టర్లకు సమాధానం చెప్ప లేకపోతున్నట్లు పలువురు వ్యక్తం పరుస్తున్నారు. వెంటనే ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు.

పీఆర్‌సీ నివేదిక వెంటనే తెప్పించి అమలు చేయాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.దామోదర్ రెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

పీఆర్‌సీ నివేదిక వెంటనే తెప్పించి అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు జీ.దామోదర్ రెడ్డి అధ్యక్షతన బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద గత ప్రభుత్వ కాలం నుండి రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల పలు సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్స్ ఎన్నో ఆశలు పెట్టుకున్న ఈ ప్రభుత్వం ఏర్పడి 14 నెలల కాలం పూర్తి అయినప్పటికీ ఏ ఒక్క సమస్య పరిష్కారం కాక విశ్రాంత ఉద్యోగుల తీవ్ర నిరాశ నిస్పృహలలో ఉన్నారని తన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ స్పందించి పీఆర్‌సీ నివేదికను వెంటనే తెప్పించి 2023 జూలై నెల నుండి అమలు చేయాలని అదేవిధంగా 2023 జనవరి నుండి పెండింగ్‌లో ఉన్న 5 డీఆర్‌లు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2024 మార్చి నెల నుండి పదవీ విరమణ చేసిన వారికి ఇవ్వాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్ సి.చంద్రశేఖర్, రాష్ట్ర కోశాధికారి పీ. పెంటయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.సీతారామయ్య, విశ్వనాథం, మోహనరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్యామ్ రావు, పైడిపల్లి శరత్ బాబు, శంకర్ రెడ్డి, గంగా రెడ్డి, బక్కా రెడ్డి, ప్రహ్లాద రావు, రవీందర్ రెడ్డి, సూర్య ప్రకాష్, రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థుల పఠన గ్రహణశక్తిపై దృష్టి సారించాలి

- ఎస్ఎస్‌సీలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ సిటీబ్యూరో

ఉపాధ్యాయులు విద్యార్థుల పఠన గ్రహణశక్తిపై దృష్టి సారించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ ఈఓ, డిప్యూటీ ఐఓఎస్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, ఎంఎన్‌ఓలు, ఈఈ, ఎఈఈలతో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, ఎఫ్ఎల్ఎన్, ఎస్ ఎస్‌సీ ఫలితాలు, యుడీఐఎస్ ఈ కార్యక్రమాలపై మండలాల వారిగా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను యుద్ధ ప్రాతిపదికన 15 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. డిప్యూటీ ఐఓఎస్‌లు తమ పరిధిలోని పాఠశాలల్లో 100శాతం ఎఫ్ఎల్ఎన్ సందర్శన చేయాలని, విద్యార్థుల పఠన గ్రహణ శక్తి పై దృష్టి పెట్టాలని, విద్యార్థులందరు పఠన పటిమను పొందడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యా సంవత్సరంలో ఇంకా 50 రోజులు మిగిలి ఉన్నందున తదానుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. డిప్యూటీ ఈవోలు తమ పరిధిలో మెరుగైన ఫలితాలను సాధించడంలో ఉత్తమ పద్ధతులను అవలంబించాలన్నారు. డిప్యూటీవోలు, డిప్యూటీ ఐఓఎస్‌లు, ఎంఎన్‌ఓలు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, రెగ్యులర్ సందర్శనలో భాగంగా పఠన గ్రహణానికి సంబంధించిన వీడియోలను పోస్ట్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఎస్‌సీలో గత సంవత్సరం 86.8 శాతం ఫలితాలు వచ్చాయని ఈ సంవత్సరం కనీసం 90 శాతం హైదరాబాద్ జిల్లా సాధించాలన్నారు. ఈ సమావేశంలో డీఈఓ ఆర్. రోహిణి, డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఐఓఎస్‌లు, ఈఈ ఏఈలు, ఎంఎన్‌ఓలు కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

విదేశీ యువతులను హైదరాబాద్ తెప్పించి

గోల్నాకలో సీక్రెట్‌గా వ్యభిచారం



నవతెలంగాణ-అంబర్‌పేట

విదేశీ యువతులతో వ్యభిచారం చేయిస్తున్న ఓ ముఠాగుట్టు రట్టయ్యింది. హైదరాబాద్ గోల్నాకలో విదేశీ యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్న నిర్వాహకుడితోపాటు విటుడిని అంబర్‌పేట పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం గోల్నాక జిందా తిలస్మాత్ వద్ద ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పక్కా సమాచారం అందింది. దీంతో శుక్రవారం రాత్రి 11గం. సమయంలో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో నిర్వాహకుడు తిమోతీ కాపాబచ్చుతో పాటు విటుడు లింగాల బాల్‌రెడ్డిని అరెస్టు చేశారు. వ్యభిచారం చేస్తున్న ఉగాండాకు చెందిన నలుగురు యువతులతో పాటు కెన్యాకు చెందిన మరో యువతిని రెస్క్యూ హోమ్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిర్వాహకుడు తిమోతీ కాపా బాచ్చు లైబీరియా దేశానికి చెందిన వ్యక్తిగా పోలీసులు నిర్ధారించారు. లైబీరియా నుంచి హైదరాబాద్‌కు వచ్చి ఇక్కడ బీకాం చదువుతున్నాడు. ఇదే సమయంలో వ్యభిచార గృహం నిర్వహిస్తున్న ట్లుగా పోలీసులు గుర్తించారు.

ప్రజా ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

- ఎస్‌యుసీఐ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కె.శ్రీధర్



నవతెలంగాణ-ముషీరాబాద్

నిరంతర ప్రజా ఉద్యమాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారమని ఎస్‌యుసీఐ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కె.శ్రీధర్ తెలిపారు. ప్రజలను తీవ్ర సంక్షోభంలోకి నెడుతున్న సమస్యలను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలంటూ ఎస్‌యుసీఐ (కమ్యూనిస్టు) పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కె.శ్రీధర్ హాజరై మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం తాండవిస్తోందని, కార్మికులు, రైతుల తీవ్రంగా శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం, మాదకద్రవ్యాల ఉచ్చులో చిక్కి యువత పెడతోవ పడుతున్నారన్నారు. మరోవైపు మహిళలు, చిన్నారులపై రోజురోజుకూ అఘాయిత్యాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యదర్శి సీహెచ్. మురహరి మాట్లాడుతూ సమాజం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. నీతీ, నైతికవిలువల పతనమై, మానవ సంబంధాలు పూర్తిగా దిగజారిపోతున్నాయన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతూ సమాజంలో అశాంతిని రెచ్చగొడుతోందని, పెరుగుతున్న ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రజలంతా కలిసి కట్టుగా ప్రజాస్వామిక ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టుబడిదారీ కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తోందని ఆరోపించారు. ఎస్‌యుసీఐ (కమ్యూనిస్టు)పార్టీ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి పి.తేజ అధ్యక్షత వహించిన ఈ ధర్నాలో రాష్ట్ర కమిటీ సభ్యులు జానీబాషా, భరత్, గంగాధర్, కార్య కర్తలు, ఏఐడీఎస్ఓ, ఏఐడీవైఓ, ఏఐఎంఎస్ఎస్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణను పక్కదారి పట్టిస్తున్న మంద కృష్ణ మాదిగ'

- మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పక్కదారి పట్టిస్తున్నారని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ఆరోపించారు. మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మాదిగ, మాదిగ అనుబంధ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్, బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్యతో కలిసి మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన సీఎం ఎ.రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ శాస్త్రీయ పద్ధతిలో వర్గీకరణ పూర్తి చేశారన్నారు. ఎస్సీ వర్గీకరణ వల్ల ఏ ఒక్క కులానికి నష్టం జరగడం లేదన్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. గత 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటం, ఎస్సీ వర్గీకరణ అమరవీరుల త్యాగ ఫలితమేనని, ఈ ఘనత అమరవీరులకే దక్కుతుందన్నారు. మాదిగ జాతిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం సాధ్యం కాదన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహపై మంద కృష్ణ మాదిగ చేస్తున్న వ్యక్తిగత విమర్శలపై మాజీ మంత్రి మోత్కుపల్లి తిప్పికొట్టారు. అమరవీరుల కుటుంబాలను ఆదుకునేందుకు త్వరలో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి అమరవీరుల కుటుంబాలకు నిధులు అందజేస్తామన్నారు. అనంతరం పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య మాట్లాడుతూ 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటం, మాదిగ అమరవీరుల త్యాగాల వల్ల ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు కృషి చేస్తున్న సీఎం ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మల్లేశం, ఐక్యవేదిక కన్వీనర్లు ముంజగల విజయ్ కుమార్ మాదిగ, ఇటుక రాజు మాదిగ, జన్ను కనకరాజు మాదిగ, మేరీ మాదిగ, చింత స్వామి తదితరులు పాల్గొన్నారు.


ఘనంగా యూరో కిడ్స్ 14వ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ముషీరాబాద్

యూరో కిడ్స్14వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో చిన్నారుల ఆటపాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఎప్పుడు పుస్తకాలతో పోటీపడే చిన్నారులు తమలో దాగివున్న ప్రతిభను వెలికితీయడానికి ఉత్సాహం చూపించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ థామస్ ఉదయ్ కుమార్, ప్రిన్సిపాల్ ఎస్తేర్ విద్యావతి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ మహిళా సాధికారతకు కృషి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నాయి బ్రాహ్మణ మహిళా సాధికారతకు కృషి చేస్తున్నామని నాయి బ్రాహ్మణ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఎ.దుర్గారాణి అన్నారు. శనివారం హనుమాన్ టేకిడిలోని బీసీ సాధికారత భవన్‌లో నాయి బ్రాహ్మణ మహిళా సంక్షేమ సం ఘం రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘం సంస్థ గత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణపై మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న నాయి బ్రాహ్మణ మహిళా సాధికారత కోసం కృషి చేస్తామన్నారు. మహిళలు విద్య, సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలన్నారు. సంఘాన్ని బలోపేతం చేస్తామన్నారు. ఈ నెలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ మహిళా సంక్షేమ సంఘం నాయకులు భాగ్యలక్ష్మి, వై. రేణుక, ఎస్ . ప్రమీల, ఎన్. నాగరాణి, ఉమారాణి, జె. ఉమాదేవి, సునీత, అనితతదితరులు పాల్గొన్నారు.



కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలో విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఇప్పటి వరకు వెయ్యి మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించామని ఆర్‌బీఎస్‌కే డాక్టర్ రమేష్ తెలిపారు. విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరం ఉన్నవారికి కంటి అద్దాలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టు స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఘనంగా సైన్స్ ప్రదర్శన





నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సుల్తాన్‌బజార్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో శనివారం సైన్స్ డే నిర్వహించారు. ఈ సైన్స్ ప్రదర్శనలో ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం సుస్మిత ప్రదర్శనను ప్రారంభించారు. విదార్థులు తమ ప్రదర్శనలను చాలా అద్భుతంగా వివరించారు. పాఠశాల ఇతర ఉపాధ్యాయులు చాలా ఆసక్తిగా తిలకించారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు లలిత, సంధ్య, విశాలీ ఆధ్వర్యంలో విద్యార్థినీలు తమ తమ నమూనాలను వినూత్నమైన పద్ధతిలో ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన వారిలో తేజస్విని 9వ తరగితి సాటిలైట్ కమ్యునికేషన్, ప్రకావీ 8వ తరగతి చేసి చూపించిన ప్రయోగం ఆక్సిజన్ హెప్సం ఇన్ బర్నింగ్, బి.లక్ష్మి 5వ తరగతి తయారు చేసిన సూక్ష్మదర్‌లోని ఎంతో ఆకట్టుకున్నాయి. సైన్స్ సహాయంతో ప్రతి వీరుడు చిత్తశుద్ధితో పనిచేసి దేశ భవిష్యత్తును ప్రగతి పథంలోకి నడపాలని తెలుసుకున్నారు.

'స్థానిక సంస్థల'లో వికలాంగులకు నామినేట్ చేయడానికి ప్రత్యేక చట్టం చేయాలి

- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సౌత్ కమిటీ గౌరవ అధ్యక్షులు పి.శశికళ
- ఎన్పీఆర్డీ జీయాగుడలో సంతకాల సేకరణ



నవతెలంగాణ-ధూల్‌పేట్

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, ట్యంట్లల పరిషత్, జిల్లా పరిషత్లలో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి వీలుగా ప్రత్యేక చట్టం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సౌత్ కమిటీ గౌరవ అధ్యక్షులు పి.శశికళ డిమాండ్ చేశారు. ఎన్పీఆర్డీ హైదరాబాద్ నగర సౌత్ కమిటీ ఆధ్వర్యంలో జీయాగూడలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో 2024 డిసెంబర్ నాటికి 12,769 గ్రామ పంచాయతీలు, 130 మున్సిపాలిటీలు, 13 మున్సిపల్ కార్పొరేషన్స్, 540 మండల పరిషత్‌లు, 32 జిల్లా పరిషత్తు ఉన్నాయన్నారు. ఇప్పటికే రాజస్థాన్, చత్తీస్‌ఘడ్ రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి ప్రత్యేక చట్టాలు చేసి అమలు చేస్తున్నారన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ హామీ ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో పంచాయతీరాజ్ చట్టానికి, మున్సిపల్ చట్టానికి సవరణలు చేసి, ఇద్దరు వికలాంగులను నామినేట్ చేసేందుకు వీలుగా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018, తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019లో సవరణలు చేయాలన్నారు. వాటికి ప్రత్యేక చట్టం చేసి వికలాంగులకు అవకాశాలు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేస్తే గ్రామ పంచాయతీలలో 25,538 మందికి, మున్సిపాలిటీలలో 260 మందికి, మున్సిపల్ కార్పొరేషన్లలో 26 మందికి, మండల ప్రజా పరిషత్‌లలో 1080 మందికి, జిల్లా పరిషత్‌లలో 64 మందికి రాజకీయ అవకాశాలు వస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 26,968 మందిని నామినేటెడ్ చేయడానికి అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల్లో వికలాంగులకు (నామినేట్) ప్రతినిత్యం కల్పిస్తూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేసి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో హైదరాబాద్ నగర ఉపాధ్యక్షులు ఎస్.రాజు, సహాయ కార్యదర్శి నర్సింగ్, నాయకులు లావణ్య తదితరులున్నారు.

బస్తీలలో నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలి

- కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

గాంధీనగర్ డివిజన్‌లోని పలు బస్తీల్లో మంచినీటి లో ప్రెషర్ బస్తీలలో నీటి ఎద్దడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ అధికారులకు సూచించారు. శనివారం కార్పొరేటర్ కార్యాలయంలో వాటర్ వర్క్స్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పావని మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో డివిజన్‌లో ఎక్కడ మంచినీటి కొరత ఏర్పడకుండా ఉండాలని, అలాగే స్థానికంగా డివిజన్ ప్రజలు మంచినీటి సరఫరా లోప్రెషర్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని అందుకు సమస్యను పరిష్కరించడంలో అధికారుల వైఫల్యాలను వివరించారు. ఇటీవల సమస్య తీవ్రతను జలమండలి ఎండి దృష్టికి తీసుకువెళ్లామని, అందుకు వాటర్ వర్క్స్ అధికారులు ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నారని డిప్యూటీ జనరల్ మేనేజర్ కార్తీక్ రెడ్డి, మేనేజర్ కృష్ణ మోహన్‌ను కార్పొరేటర్ ప్రశ్నించారు. వెంటనే సమస్యలపై ప్రత్యేక దృష్టి వహించి చర్యలు చేపట్టాలని డివిజన్‌లోని పెండింగ్‌లో ఉన్న నూతన పైప్ లైన్ ఏర్పాటు పనులను ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శంకర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-ధూల్‌పేట్

మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ట్రూప్ బజార్ చౌరస్తాలో పొన్నాల సురేందర్ మాదిగ విగ్రహం ముందు నివాలర్పిస్తున్న గోషామహల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముంద్రాయి శ్రీనివాస్, ములుగు శివ మాదిగ, నర్సింహ, నేత బి.నరేష్ కుమార్, సంతోష్ కుమార్ తదితరులు..



ఎక్స్‌పో అదుర్స్..

నవతెలంగాణ-ధూల్‌పేట్





జీయాగుడా శ్లోక హైస్కూల్ విద్యార్థులు సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పో ఆకట్టుకుంది. సైన్స్ టెక్నాలజీ, అగ్రికల్చర్, పొల్యూషన్, ఎడ్యుకేషన్, ఎలక్ట్రికల్ వంటి విభిన్న రకాల ఎక్స్‌పోతో ప్రతిభను కనబరిచారు. మానవ శరీర అవయవాలు, జీవన విధానం ప్రత్యేకంగా నిలిచాయి. వాటి వివరణ అందిస్తూ విద్యార్థులు అబ్బుర పరిచారు.

ఇలా శుభ్రం చేద్దాం..



గ్యాస్ స్టవ్‌లో ఉండే బర్నర్స్‌ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం చాలా ముఖ్యం. సమయానికి శుభ్రం చేయకపోతే గ్యాస్ కూడా అధికంగా ఖర్చవుతుంది. అందుకే గ్యాస్ బర్నర్స్‌ను శుభ్రంగా ఉంచుకోవాలి.

ముందుగా బర్నర్‌ని గ్యాస్ స్టవ్ నుంచి తీసి తర్వాత కాటన్ క్లాత్‌తో తుడవాలి. ఇప్పుడు ఒక స్పూను డిష్‌వాషింగ్ లిక్విడ్‌ని ఒక గిన్నెలోకి తీసుకుని దానికి ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్లు కలపాలి. ఆ నీళ్లలో బర్నర్స్ వేయాలి.

నీళ్లు చల్లారిన తర్వాత బర్నర్‌ను తీసివేసి స్క్రాచ్ బ్రైట్‌తో శుభ్రం చేయాలి. ఇది పేరుకుపోయిన మురికితో పాటు నల్ల మచ్చలను నిమిషాల్లో తొలగిస్తుంది. ఇలా చేయడం వల్ల బర్నర్ కొత్తదానిలా మెరుస్తుంది. గ్యాస్ కూడా వృధా కాకుండా ఉంటుంది.

నీటిని వేడి చేయండి ఒక టేబుల్ స్పూన్ డిష్ వాషర్ లిక్విడ్ తో పాటు దానికి కొద్దిగా సర్ఫ్ కలపాలి. ఈ నీటిలో ఒక నిమ్మకాయ రసం , టేబుల్ స్పూన్ బేకింగ్ సోడా కలపండి. ఇప్పుడు అందులో గ్యాస్ బర్నర్ ఉంచండి. 20 నిమిషాల తర్వాత బర్నర్‌ను బ్రష్‌తో శుభ్రం చేయండి. ఇలా చేయడం వల్ల నిమిషాల్లో బర్నర్ శుభ్రం అవుతుంది.

గోరువెచ్చని నీటిని తీసుకుని అందులో ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం, ఒక టేబుల్ స్పూన్ ఉప్పు, ఒక టేబుల్ స్పూన్ డిష్ వాషర్ లిక్విడ్ కలపాలి. ఇప్పుడు బర్నర్‌ని నీటిలో వేసి రెండు నిమిషాలు అలాగే ఉంచాలి. అప్పుడు రాస్కోచ్ బ్రాట్ ఉపయోగించి బర్నర్‌ను శుభ్రం చేయండి. ఇలా చేయడం వల్ల నిమిషాల్లో బర్నర్ శుభ్రం అవుతుంది.

అట్టడుగు ప్రజల ఆశాదీపం



మురికివాడల్లో నివసించే ప్రజలకు జీవితం పట్ల ఆశ, గౌరవం తీసుకురావడమే లక్ష్యంగా శ్రీలక్ష్మి పని చేస్తున్నారు. దీని కోసమే ఓం శాంతి ఛారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో అట్టడుగు వర్గ ప్రజల సాధికారతే లక్ష్యంగా పెట్టుకొని వినూత్నమైన కార్యక్రమాలు చేస్తున్నారు. విద్యా అవకాశాలు అందిస్తూ వారి జీవితాల్లో స్థిరత్వాన్ని, ఆర్థిక స్వావలంబనను అందిస్తూ గౌరవ ప్రదంగా జీవించేలా కృషి చేస్తున్న ఆమె పరిచయం నేటి మానవిలో...

విజయవాడలోని ఓం శాంతి ఛారిటబుల్ ట్రస్ట్ ఒక ఎన్‌జీఓ. ఇది మురికివాడలలోని పేదలకు జీవనాధారంగా మారింది. చార్టర్డ్ అకౌంటెంట్ శ్రీ లక్ష్మి పిన్నమనేని స్థాపించిన ఈ ట్రస్ట్ పేదలకు విద్యా అవకాశాలు అందిస్తుంది. అలాగే వారు ఆర్థికంగా నిలదొక్కుకుని గౌరవంగా బతికేందుకు అవసరమైన చేయూతనిస్తుంది. ఈ ట్రస్ట్ చిన్న వ్యాపారాలకు తోపుడు బండ్లు, తూకం యంత్రాలను అందించడం ద్వారా వారికి సాధికారత కల్పిస్తుంది. అలాగే కష్టాల్లో ఉన్న వీధి వ్యాపారులకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని అందిస్తుంది. అంతేనా విజయవాడలోని వాంబే కాలనీ మురికివాడలో 75 మంది పిల్లలు ఇప్పుడు విద్య, పరిశుభ్రత, స్వీయ-విలువ శిక్షణ పొందుతున్నారు.

వాస్తవాలను అంచనా వేసేందుకు

ట్రస్ట్ వ్యవస్థాపకురాలైన శ్రీలక్ష్మీ తన కుటుంబం, ఇలాంటి ఆలోచనలు కలిగిన స్నేహితుల మద్దతుతో ఆటోనగర్, వాంబే కాలనీ, గన్నవరంలోని మురికివాడల పిల్లలకు స్వచ్ఛందంగా అక్షరాలు నేర్పిస్తున్నారు. దీని కోసం ప్రత్యేకంగా కొంత మంది వాలెంటీర్లు పని చేస్తున్నారు. ఏ బిడ్డకూ చదువు దూరం కాకుండా సాధ్యమైనంత వరకు తన వంతు కృషి చేస్తున్నారు. శ్రీలక్ష్మి చదువు చెప్పే అన్ని కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శిస్తారు. క్షేత్రస్థాయి వాస్తవాలను అంచనా వేయడానికి, తదనుగుణంగా మద్దతును ప్లాన్ చేయడానికి ఆమె ఆ కేంద్రాలకు కచ్చితంగా వెళుతుంటారు. 'జ్ఞానం పొందడం ప్రతి ఒక్కరి హక్కు' అని శ్రీ లక్ష్మి నొక్కి చెబుతున్నారు.

నిబద్ధతతో పని చేస్తూ...

శ్రీలక్ష్మి తన తల్లిదండ్రులపై ఉన్న ప్రేమా, గౌరవానికి గుర్తుగా ఓం శాంతి ఛారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఇది ప్రేమ, కరుణ, సేవ విలువలను ప్రతిబింబిస్తుంది. 'ఇది కేవలం ఒక సంస్థ మాత్రమే కాదు. ఇది అవసరంలో ఉన్నవారికి నిబద్ధతతో పని చేసే స్థలం' అని ఆమె చెబుతున్నారు. ఆమె చేస్తున్న ఈ సేవా ప్రయాణం ఒకే ఒక్క,హృదయ విదారకమైన క్షణంతో ప్రారంభమైంది. ఒక రోజు ఇద్దరు పిల్లలు ఆకలితో అలమటిస్తూ ఆహారం కోసం వెతుకుతున్న దృశ్యం ఆమె మనసును కలచి వేసింది. తన అనుభవాలను ఓ వెబ్‌సైట్‌తో పంచుకున్న శ్రీ లక్ష్మి 'నా ఉద్దేశ్యం కేవలం సంపాదించడమే కాదు, ఏ బిడ్డ కూడా అలా ఆకలితో జీవించాల్సిన అవసరం లేదని నిర్ధారించుకున్నాను. అందుకే నా తల్లిదండ్రులకు గుర్తుగా ఓం శాంతి ఛారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశాను' అని చెప్పారు.



స్వావలంబనను సృష్టించినపుడే

విద్యను అందించడమే కాకుండా ఈ ట్రస్ట్ వైద్య సహాయం, నిరుపేదలకు దుస్తులు, పెన్షన్ లేని ఒంటరి మహిళలకు, వృద్ధులకు నెలవారీ రేషన్‌లను సైతం అందిస్తుంది. వారి జీవితాలకు గౌరవాన్ని పునరుద్ధరిస్తున్నారు. ఒకరిపై ఆధారపడటం కంటే స్వావలంబనను సృష్టించడం వల్ల వారు నమ్మకంగా, గౌరవంగా బతకగలుగుతారని ఆమె నమ్ముతున్నారు. 'మనం ఒక వ్యక్తికి ఒక రోజు ఆహారం ఇవ్వవచ్చు లేదా జీవితాంతం వారు సంపాదించుకొని వారి కాళ్లపై వారు బతికేలా జీవనోపాధిని అందించవచ్చు. అయితే నేను మాత్రం రెండో దాన్ని ఎంచుకున్నాను' అంటారు ఆమె. శ్రీ లక్ష్మి చేస్తున్న అచంచలమైన ఈ సేవా కార్యక్రమాలకు మంచి గుర్తింపు కూడా వచ్చింది. చార్టర్డ్ అకౌంటెంట్‌గా అర్హత సాధించడంతో పాటు, తన తండ్రి కళ్లలో గర్వాన్ని చూసింది. 'కోట్లు ఉండటం పెద్ద విశేషం ఏమీ కాదు. శ్రీ లక్ష్మి లాంటి కూతురు ఉండటమే మాకు నిజమైన సంపద' అంటూ ఓ వృద్ధుడు మాట్లాడడం ఆమె గర్వించదగ్గ క్షణంగా చెప్పుకుంటారు.

స్ఫూర్తినిస్తూనే ఉంది

ఓం శాంతి ఛారిటబుల్ ట్రస్ట్ నిత్యం స్ఫూర్తినిస్తూనే ఉంది. దయతో కూడిన ఒకే ఒక చర్య, పరివర్తన సమాజంలో అలల ప్రభావాన్ని సృష్టించగలదని నిరూపిస్తోంది. ట్రస్ట్ అన్ని రూపాల్లోనూ ప్రజల మద్దతును స్వాగతిస్తుంది. స్వచ్ఛంద సేవ పట్ల ప్రజల్లో అవగాహనను వ్యాప్తి చేస్తుంది. 'నాకు సేవ చేసే సామర్థ్యం ఉంది. కాబట్టి చేస్తున్నాను' అని శ్రీలక్ష్మి చెబుతున్నారు. ఎంతో వినయంగా ఆమె చెబుతున్న మాటలు ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. సమాజంలో ఎవరూ వెనుకబడిపోకుండా చూసుకోవడం అనే ట్రస్ట్ లక్ష్యాన్ని ప్రతిధ్వనిస్తుంది.

మంచి పనులు తృప్తినిస్తాయి

ప్రియమైన వేణు గీతికకు...

ఎలా ఉన్నావు బంగారు తల్లి? నీ పుట్టినరోజు ఎలా సెలబ్రేట్ చేసుకున్నావు? ఫ్రెండ్స్ వచ్చారా? ఆ రోజు ఆఫీస్ ఉంది అమ్మా అన్నావు. సరేలే ఏం చేస్తావు, ఉద్యోగం ముఖ్యం కదా. నాన్న... ఏడాదిలో ఒక్క సారి వస్తుంది పుట్టినరోజు. నీ పుట్టినరోజు గురించి నీ ఫ్రెండ్స్‌కి గుర్తు చేయవద్దని అన్నావు. ఎందుకు అన్నావో చాలా సేపు ఆలోచించాక గుర్తుకు వచ్చింది. చిన్నప్పుడు నువ్వు ఏదైనా అనాథ శరణాలయానికి వెళ్లి పుట్టినరోజు జరుపుకునేదానివి. ఇది చాలా మంచి అలవాటు నాన్న. 'అమ్మా. నాకు మీరు ఉన్నారు, వాళ్లకు అమ్మా నాన్నా ఉండరు కదా, వాళ్లతో కలిసి భోజనం చేస్తా' అంటూ అన్నదానానికి డబ్బులు కట్టమనేదానివి. ఆ పిల్లలతో కూర్చుని తినేదానివి. వాళ్ళు చాలా సంతోషించే వాళ్లు. అనవసరంగా ఆర్భాటలకు వెళ్లి డబ్బు ఖర్చు పెట్టేకంటే, ఇలాంటి వారికి సంతోషాన్ని ఇస్తే అది నీకు సంతృప్తి. బహుశా నాలుగవ తరగతి

అమ్మ లేఖ



చదువుతున్నప్పుడు అనుకుంటా ఒక వృద్ధాశ్రమానికి మీ స్కూల్ వాళ్లు తీసుకెళ్లారు. అది చూసి వచ్చి 'అమ్మా.. నువ్వు ఒక సారి వెళ్లి చూసి రా' అని చెప్పావు. అంటే నీ ఉద్దేశం వాళ్లకు ఏమైనా సాయం చేయి అని. నువ్వు రోడ్డు దాటుతుంటే ఒక పేద వృద్ధురాలు 'ధర్మం చేయి తల్లి, ఆకలి వేస్తోంది' అని అడిగిందని, నీ దగ్గర అప్పుడు పది రూపాయలే ఉంటే ఇచ్చేసాను అని చెప్పావు. నాకు చాలా సంతోషం వేసింది. నీ చిన్ని బుర్రకి ఆకలి తీర్చాలి అనే ఆలోచనతో ఉన్న పదిరూపాయలు ఇచ్చేసావు. అప్పుడు నేను నీకు ఒక కిడ్డి బాంక్ కొని ఇచ్చి ప్రతి రోజు దాంట్లో రెండు రూపాయలు వేయమని ఇచ్చేదాన్ని. ఆ డబ్బులు కేవలం పేద వారి కోసం ఖర్చు పెట్టమని చెప్పాను. అలా దాచిన డబ్బులు నువ్వు ఒక మంచి పనికి ఖర్చు పెట్టేదానివి.

ఇటువంటి అలవాట్లు భవిష్యత్తులో కూడా కొనసాగించు. నువ్వు పెద్ద దానివి అయ్యావు, సంపాదిస్తున్నావు, ఫ్రెండ్స్‌తో సెలబ్రేట్ చేసుకునే కంటే పేదవారికి, వృద్ధులకు సాయం చేయాలనే ఆలోచన నీకు వచ్చి ఉంటుంది. సరే నీవు ఎవరికి ఏమి చేయలనుకున్నావో చేయి. లేదా నాకు చెప్తే నేను ఇక్కడ చేస్తాను. మంచి పనులు ఎంతో ఆత్మ సంతృప్తినిస్తాయి.

పుట్టినరోజు
శుభాకాంక్షలతో...



ప్రేమతో మీ అమ్మ
- పాలపర్తి సంధ్యారాణి

ఇద్దరు మావోయిస్టుల ఎన్‌కౌంటర్

(మొదటిపేజీ తరువాయి)

స్టేషన్ పరిధిలోని అడవుల్లో మావోయిస్టు అగ్ర నాయకులు ఉన్నట్టు సమాచారం అందడంతో కోబ్రా, డీఆర్జీ, జిల్లా బలగాల సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం సెర్చింగ్ ఆపరేషన్ ప్రారంభించినట్టు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో తారసపడ్డ మావోయిస్టులు భద్రతాబలగాలపై కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన సుమారు 500 మందితో కూడిన భద్రతా దళాలు నలుదిక్కుల నుంచి మావోయిస్టులను చుట్టుముట్టాయి.

మావోయిస్టుల కాల్పులతో అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. ఇరు వర్గాల మధ్య నాలుగు విడతలుగా కాల్పులు జరిగాయి. జవాన్ల ధాటికి తాళలేక మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే దట్టమైన అటవీ మార్గంలో పారిపోయారు. కాల్పుల విరమణ అనంతరం జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకొని గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో ఎదురు కాల్పుల్లో మృతి చెందిన ఇద్దరు మావోయిస్టులతో పాటు వారికి సంబంధించిన మారణాయుధాలు, ఇతర వస్తు, సామాగ్రిని భద్రతా దళాలు స్వాధీనపరుచుకున్నాయి. మృతుల్లో ఒక మహిళా మావోయిస్టు ఉన్నట్టు సమాచారం. భద్రత దళాలు ఆ ప్రాంతంలో మావోయిస్టుల కోసం ముమ్మరంగా గాలింపులు చేపడుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.

ప్రపంచశక్తిగా భారత్ : ప్రధాని మోడీ

(మొదటిపేజీ తరువాయి)

రోజుకో రికార్డును సృష్టిస్తోందని, భారతదేశ నిర్వహణ నైపుణ్యాన్ని, ఆవిష్కరణల సామర్థ్యాన్ని ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని చెప్పారు.శనివారం ఢిల్లీలో నిర్వహించిన ఎన్ఎక్స్‌టీ కాంక్లేవ్ 2025 లో ప్రధాని మాట్లాడుతూ.. భారత్ గురించి ప్రతిరోజూ సానుకూల సమాచారం వస్తుండటంతో ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయని, భారత్‌కు రావాలని తహతహలాడుతున్నాయని అన్నారు. ఫిబ్రవరి 26న ప్రయాగ్‌రాజ్‌లో ముగిసిన మహాకుంభ్-2025 గురించి మోడీ ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ.. ఒక టెంపరరీ సిటీలో నదీతీరాల వెంబడి కోట్లాది మంది ప్రజలు పవిత్రస్నానాలు చేయడం.. యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిందని చెప్పారు. భారతదేశం గ్లోబల్ శక్తిగా ఎదుగుతున్న వైనాన్ని మోడీ వివరిస్తూ.. ఏఐ సదస్సులో భారతదేశం కో-హెూస్ట్‌గా వ్యవహరించిందని, భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో భారత్ కీలక భూమిక పోషించనుందని చెప్పారు. తదుపరి ఏఐ సమ్మిట్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుందన్నారు. ఏఐ, గ్లోబల్ ఎకనామిక్ సమ్మిట్ల ద్వారా టెక్నాలజీ, ఇన్నోవేషన్, గ్లోబల్ డిప్లొమసీలో ఎదుగుతున్న శక్తిగా భారత్ కీలకపాత్ర పోషించనుందని స్పష్టంచేశారు.భారతదేశం సెమికండక్టర్లు, విమాన వాహక నౌకల తయారీ లాంటి వాటితో వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆటోమొబైల్ ఉత్పత్తిదారుగా కూడా మరిందని ప్రధాని చెప్పారు. భారతదేశం పాటించే యోగా, ధ్యానం లాంటివి విదేశీయులు ఆచరిస్తున్నారని, మన సూపర్‌ఫుడ్ మఖానా, మిల్లెట్, ఆయుష్ ఉత్పత్తులు విరివిగా వాడుతున్నారని తెలిపారు.

పాస్‌పోర్టు కొత్త నిబంధనలు

(మొదటిపేజీ తరువాయి)

పాస్‌పోర్ట్ రూల్స్‌లో సవరణ చేసింది. పాస్‌పోర్ట్ దరఖాస్తు చేసుకున్న సమయంలో.. జనన ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని కొత్త రూల్స్‌లో పేర్కొన్నారు. సవరించిన నిబంధనల ప్రకారం.. 2023, అక్టోబర్ 1 కన్నా ముందు జన్మించిన వాళ్లు.. బర్త్ సర్టిఫికేట్‌ను ప్రూఫ్‌గా ఇవ్వాలని పేర్కొన్నారు. మున్సిపాల్టీల్లో ఇచ్చే బర్త్ సర్టిఫికెట్లు లేదా, మెట్రికులేషన్, స్కూల్ సర్టిఫికెట్లు, లేదా ప్యాన్ కార్డ్, పీపీవో, ఎల్ఐసీ బీమా పాలసీ పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాల్సి ఉంటుందని కేంద్రం తెలిపింది. ఇక 2023, అక్టోబర్ ఒకటో తేదీ తర్వాత జన్మించిన వారు మాత్రం.. రిజిస్ట్రార్ ఆఫ్ బర్త్స్ అండ్ డెత్స్ లేదా మున్సిపల్ కార్పొరేషన్ లేదా ఇతర అధికారులు ఇచ్చే జనన ధ్రువీకరణ పత్రాలు సరిపోతాయని ఆ నోటిఫికేషన్‌లో తెలిపారు.

ఉత్తరాఖండ్ మంచులో నలుగురు మృతి

(మొదటిపేజీ తరువాయి)

చనిపోయారు. మరో ఐదుగురి ఆచూకీ తెలియాల్సి ఉంది. 50 మందిని రెస్క్యూ సిబ్బంది రక్షించారు. ఆచూకీ లభ్యం కాని వారి కోసం గాలింపు కొనసాగుతోంది. ఈ విషయాన్ని రక్షణ శాఖ డెహ్రాడూన్ ఏరియా పబ్లిక్ రిలేషన్ అధికారి మీడియాకు వెల్లడించారు.

ఉత్తరాఖండ్‌లో గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న హిమపాతంవల్ల మంచు గుట్టల్లా పేరుకుపోయింది. ఈ క్రమంలో చమోలి జిల్లాలోని చమోలి-బద్రీనాథ్ రహదారిపై ఏర్పాటు చేసిన బీఆర్వో శిబిరంపై పెద్దఎత్తున మంచు చరియలు విరిగిపడ్డాయి. దాంతో అక్కడ పనిచేస్తున్న 59 మంది బీఆర్వో కార్మికులు మంచులో చిక్కుకుపోయారు.

శుక్రవారం ఉదయం 7.15 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో బీఆర్వో కార్మికులు ఎనిమిది కంటెయినర్‌లు, ఒక షెడ్డులో ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన అధికారులు వారిని బయటకు తీసేందుకు సహాయక చర్యలు చేపట్టారు. మొత్తం 54 మందిని ప్రాణాలతో బయటికి తీశారు. వారికి మన గ్రామంలో ఏర్పాటు చేసిన ఐటీబీపీ శిబిరంలో చికిత్స అందిస్తున్నారు.వారిలో నలుగురు పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో ఇంకా ఆచూకీ దొరకని ఐదుగురు కార్మికుల గురించి ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రమాదంలో మంచు చరియల కింద చిక్కుకున్న అందరినీ సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు.

ఖనిజ అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం

(మొదటిపేజీ తరువాయి)

మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను ఆ సంస్థ నుంచే సరఫరా చేయాలని ఆదేశించారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక వినియోగం ఎక్కువగా జరుగుతోందన్నారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకుని సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టీజీఎండీసీ ఛైర్మెన్ ఈరవత్రి అనిల్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ వి.శేషాద్రి, కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్ కె.శశాంక, గనుల శాఖ కార్యదర్శి ఎస్.శ్రీధర్, టీజీఎండీసీ ఎండీ సుశీల్ కుమార్ పాల్గొన్నారు.

గల్ఫ్ ఎక్స్‌గ్రేషియా నిధుల విడుదలకు సీఎం ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గల్ఫ్ కార్మికుల ఎక్స్‌గ్రేషియా నిధులను విడుదల చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 113 గల్ఫ్ కార్మికుల మృతుల కుటుంబాలకు రూ.ఐదు లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లింపు కోసం నిధులను విడుదల చేసేందుకు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావును ఆదేశించారని తెలిపింది. ఈ మేరకు తెలంగాణ ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ అనిల్ ఈరవత్రి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఖనిజాభివృద్ధి శాఖ సమీక్ష సందర్భంగా అనిల్ ఈరవత్రి గల్ఫ్ ఎక్స్‌గ్రేషియా విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన నిధులను విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.

లౌకికవాదం, మతసామరస్యం కోసం కృషి

ముస్లింలకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం నెలవంక కనిపించింది. దీంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఆచరించే కఠోర ఉపవాసం, దైవ ప్రార్థనలు ఆధ్యాత్మికతను, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. వారి అభ్యున్నతికి తోడ్పడే కార్యక్రమాలు అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, అల్లా దీవెనలు పొందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలి :సీఎం రేవంత్ రెడ్డి

సైనిక్ స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్ కూడా దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సూచించారు. శనివారం ఆయన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్, వెబ్‌సైట్ ను ఆవిష్కరించారు. స్కూల్ యూనిఫార్మ్ నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంబించాలన్నారు. క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పోలీస్ అమరుల కుటుంబాల పిల్లలకు అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఒప్పందం చేసుకో.. లేకపోతే గెటవుట్

(మొదటిపేజీ తరువాయి)

అమెరికా మీడియా ముందు జరుగుతోందని అన్నారు. రష్యాతో ఒప్పందం కుదుర్చుకునే విషయంలో ఉక్రెయిన్ కొన్ని సద్దుబాట్లు చేసుకోవాల్సిన అవసరం వుందని ట్రంప్ పేర్కొన్నారు. దాంతో ఇరువురు నేతల మధ్య అసాధారణ రీతిలో ఘర్షణ మొదలైంది. "సద్దుబాట్లు లేకుండా మీరు ఏ ఒప్పందాలు కుదుర్చుకోలేరు. అందువల్ల తప్పనిసరిగా మీరు కొన్ని చోట్ల వాటికి అంగీకరించాల్సిందే." అని ట్రంప్ స్పష్టం చేశారు. 'కిల్లర్' అని పిలిచిన నేతతో రాజీ పడాల్సిన అవసరంపై జెలెన్‌స్కీ ప్రశ్నించడంతో ఘర్షణ మొదలైంది. 'మీరు కృతజ్ఞతతో వ్యవహరించాల్సి వుంది. అయినా మేం ఏం చేయాలో, ఎలా వుండాలో మీరు చెప్పే పరిస్థితిలో లేరు.' అని ట్రంప్, జెలెన్‌స్కీని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఒక్కసారిగా తలెత్తిన ఈ అనూహ్య పరిస్థితులకు క్షమాపణలు చెప్పడానికి జెలెన్‌స్కీ తిరస్కరించారు. బహిరంగంగా జరిగిన ఈ ఘర్షణకు తాను విచారిస్తున్నానని, అయితే ట్రంప్, తమవైపు మాట్లాడాలని కోరుకుంటున్నామని చెప్పారు. అమెరికాతో బలమైన సంబంధాలు కోరుకుంటున్నామని చెప్పారు. ఇప్పటివరకు ఉక్రెయిన్ అందించిన సాయానికి అమెరికాకు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో వుంటామని ఆయన పేర్కొన్నారను. వైట్‌హౌస్ నుంచి బయటకు వచ్చేసిన తర్వాత మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జెలెన్‌స్కీ మాట్లాడారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఆదివారం యురోపియన్ నేతల సదస్సు జరగనుండగా, శనవారం బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్‌తో జెలెన్‌స్కీ భేటీ కానున్నారు. ప్రస్తుత పరిణామాల అనంతరం పశ్చిమ దేశాలు, యూరప్‌వ్యాప్తంగా నేతలు జెలెన్‌స్కీకి మద్దతు తెలిపారు. జెలెన్‌స్కీ ఎన్నటికీ ఒంటరి కాబోరని యురోపియన్ యూనియన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ స్పష్టం చేశారు. 'ధైర్యంగా నిర్భయంగా వుండండి' అంటూ ఇయు కమిషన్, యురోపియన్ కౌన్సిల్ అధ్యక్షులు సంయుక్త ప్రకటన చేశారు. ఉక్రెయిన్‌లో శాశ్వత శాంతిస్థాపన కోసం తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జెలెన్‌స్కీ అమెరికా పర్యటన పూర్తిగా విఫలమైందని రష్యా వ్యాఖ్యానించింది. ఇది పూర్తిగా రాజకీయ, దౌత్య వైఫల్యమేనని రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మరియా జకిరోవా వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్‌లో రష్యా లక్ష్యాలు మారలేదని చెప్పారు.

ఆగని బాదుడు

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కారు మరోసారి షాకిచ్చింది. వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరలను పెంచి ప్రజలపై మళ్లీ భారాన్ని మోపింది. దేశవ్యాప్తంగా వాణిజ్య సిలిండర్‌పై రూ.6 మేర పెంచినట్టు దేశంలోని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. పెరిగిన ధరలు శనివారం నుంచే అమలులోకి రానున్నట్టు తెలిపాయి. తాజా పెరుగుదలతో దేశంలో 19 కేజీల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.1797 నుంచి రూ.1803కు పెరిగినట్టయ్యింది. పన్నులు, రవాణా ఖర్చుల కారణంగా ఇది రాష్ట్రాలను బట్టి మారుతుంది. గృహ అవసరాలకు వినియోగించి ఎల్పీజీ సిలిండర్ ధరలు మాత్రం అలాగే ఉన్నాయి. కొన్ని నెలలుగా వీటి ధరలలో మార్పు లేదు.

మెట్రో నగరాల్లో ధరలు ఇలా..

మెట్రోసిటీ	ధర
ఢిల్లీ	రూ.1803
కోల్‌కతా	రూ.1913
ముంబయి	రూ.1755.50
చెన్నై	రూ.1965
హైదరాబాద్	రూ.2023

అప్పుడు తగ్గించి.. ఇప్పుడు పెంచి

గతనెలలో వాణిజ్య సిలిండర్ ధరను తగ్గించినట్టు చేసిన కేంద్రం.. ఇప్పుడు దాదాపు అదే స్థాయిలో మళ్లీ పెంచింది. ఫిబ్రవరిలో సిలిండర్‌పై రూ.7 మేర తగ్గిన విషయం విదితమే. దేశంలో సార్వత్రిక ఎన్నికలకు దాదాపు ఏడాదికి ముందు, అంటే 2023, మార్చిలో వాణిజ్య సిలిండర్ ధర రూ.352 మేరకు పెరగటం గమనార్హం. ఫిబ్రవరిలో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత ప్రస్తుతం ధరలు పెరగటం గమనార్హం. ప్రస్తుత పెరుగుదల చిరువ్యాపారులు, హెూటళ్లు, రెస్టారెంట్లతో పాటు ఇతర వాణిజ్య సముదాయాలపై ప్రభావం చూపనున్నది. ఎటు తిరిగి పెరిగిన ధరల ప్రభావం వినియోగదారుడిపై పడుతుందని, ఫలితంగా వారి జేబులకు మోడీ సర్కారు మరోసారి చిల్లు పెట్టిందని విశ్లేషకులు హెచ్చరించారు.

ట్రిలియన్ డాలర్ల వ్యవస్థే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

హాజరయ్యారు. "డిజిటల్ ఆవిష్కరణలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి మారుతున్న కాలానికి అనుగుణంగా పరిశ్రమలు కూడా ముందుకు సాగాలి. మన పరిశ్రమలను మనం మార్చుకోవాలి. సాంప్రదాయ విధానాలు పనిచేయవు. అదే సమయంలో ఈ ప్రయాణంలో సవాళ్లు ఉన్నాయి. " అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న సస్పెన్షన్

(మొదటిపేజీ తరువాయి)

కమిటీ చైర్మెన్ జి. చిన్నారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించడమే కాకుండా బీసీ కుల గణన ప్రతులను చించడంపై కాంగ్రెస్ అధిష్టానం సీరియస్ అయింది. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారనీ, దీనిపై నోటీసులిచ్చినా వివరణ ఇవ్వకపోవడంతో మల్లన్నను సస్పెండ్ చేస్తున్నట్టు అధికారికంగా ప్రకటించింది. దీనిపై శనివారం టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూఎంత పెద్ద నాయకుడైన సరే... పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మల్లన్నను ఎన్నో సార్లు హెచ్చరించామని తెలిపారు. బీసీ కులగణన ప్రతులు చించి వేయడంపై ఏఐసీసీ సీరియస్ అయిందని వివరించారు. కొద్ది రోజుల క్రితం వరంగల్‌లో జరిగిన బీసీల బహిరంగ సభలో కులగణన సర్వేతోపాటు రెడ్డి సామాజిక వర్గాన్ని కించపరుస్తూ మల్లన్న అనుచిత వ్యాఖ్యలుచేసిన సంగతి విధితమే. కులగణనలో బీసీల సంఖ్యను తక్కువ చేసి చూపించారని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై ఏఐసీసీ సీరియస్ కావడంలో కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఫిబ్రవరి 5న తీన్మార్ మల్లన్నకు నోటీసులు ఇచ్చింది. అదే నెల 12లోగా వివరణ ఇవ్వాలంటూ నోటీసుల్లో పేర్కొంది. షోకాజ్ నోటీసులపై మల్లన్న ఎలాంటి వివరణ ఇవ్వలేదు. దీంతో శనివారం ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.

క్రీడా పాత్రికేయుల కృషి భేష్

హైదరాబాద్ పీసీ సీవీ ఆనంద్ ప్రశంస

నవతెలంగాణ-హైదరాబాద్ : క్రీడా రంగం అభివృద్ధిలో స్పోర్ట్స్ పాత్రికేయుల పాత్ర విలువైనదని హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. క్రీడాకారుల ప్రతిభను ప్రపంచానికి తెలియజేయటంలో జర్నలిస్టులు ముఖ్యమైన పాత్ర పోషిస్తారని అభిప్రాయపడ్డారు. సీవీ ఆనంద్‌ను ఆయన కార్యాలయంలో కలిసిన ఎస్‌జేఏటీ ప్రతినిధులు స్పోర్ట్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ (ఎస్‌జేఏటీ) 2025 వార్షిక డైరీని ఆయనకు అందజేశారు. ఏడాదిలో జరిగే ముఖ్యమైన క్రీడా ఈవెంట్లు, క్రీడా సంఘాల సమాచారంతో డైరీని రూపొందించిన ఎస్‌జేఏటీని ఆయన అభినందించారు. ఎస్‌జేఏటీ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్ దాస్ మంతటి, ఉపాధ్యక్షులు ఎస్ఎస్‌బి సంజయ్, సంయుక్త కార్యదర్శి చెగ్గోజు రాజశేఖర్ సహా ఈసీ సభ్యులు సతీశ్ గౌడ్, మహేశ్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఎస్‌జేఏటీ డైరీతో సీవీ ఆనంద్, క్రీడా పాత్రికేయులు

టాప్‌లేపిన సఫారీలు

- ఇంగ్లాండ్‌పై 7 వికెట్లతో ఘన విజయం
- ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ 2025

కరాచి (పాకిస్థాన్) : ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ గ్రూప్-బిలో మాజీ చాంపియన్ దక్షిణాఫ్రికా టాప్ లేపింది. శనివారం కరాచిలో జరిగిన గ్రూప్ దశ ఆఖరు మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 180 పరుగుల లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా మూడు వికెట్లు కోల్పోయి 29.1 ఓవర్లలోనే ఛేదించింది. వాన్‌డర్ డసెన్ (72 నాటౌట్, 87 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులు), హెన్రిచ్ క్లాసెన్ (64, 56 బంతుల్లో 11 ఫోర్లు) అర్థ సెంచరీలతో దంచికొట్టారు. రియాన్ రికెల్టన్ (27) రాణించగా.. ట్రిస్టన్ స్టబ్స్ (0) నిరాశపరిచాడు. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 38.2 ఓవర్లలోనే 179 పరుగులకు కుప్పకూలింది. సఫారీ పేసర్లు మార్కో జాన్సెన్ (3/39), ముల్డర్ (3/25) రాణించారు. ఇంగ్లాండ్ తరఫున జో రూట్ (37), బెన్ డకెట్ (24), జోశ్ బట్లర్ (21) 20 ప్లస్ పరుగులు చేశారు. సాల్ట్ (8), స్మిత్ (0), హ్యారీ బ్రూక్ (19), లివింగ్‌స్టోన్ (9) తేలిపోయారు. మార్కో జాన్సెన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. గ్రూప్ దశలో మూడు మ్యాచుల్లో ఓడిన ఇంగ్లాండ్ అత్యంత చెత్త ప్రదర్శనతో ఇంటిముఖం పట్టింది.



హెన్రిచ్ క్లాసెన్ (64) ధనాధన్ షో



పోస్టర్ ఆవిష్కరిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

అండర్-17 క్రికెట్ కప్ పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్ : అమెరికన్ యూత్ క్రికెట్ అకాడమి, తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) జట్ల నడుమ జరుగనున్న అండర్-17 క్రికెట్ కప్ పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆవిష్కరించారు. నాలుగు జట్లు పోటీపడుతున్న ఈ టోర్నమెంట్ ఈ నెల 24న ఎల్బీ స్టేడియం వేదికగా ఆరంభం కానుంది. టోర్నమెంట్ ఆరంభ మ్యాచ్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా రానున్నారని టీడీసీఏ అధ్యక్షుడు అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. అమెరికన్ యూత్ క్రికెట్ అకాడమి ప్రెసిడెంట్ అరుణ్ కొలిపాక, అమెరికా యూనివర్శిటీ ప్రొఫెసర్ టి. సత్యనారాయణ రెడ్డి సహా టీడీసీఏ జిల్లా క్రికెట్ సంఘాల కన్వీనర్లు తదితరులు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సెమీస్ ముంగిట సమవుజ్జీల సవాల్

- భారత్, న్యూజిలాండ్ ఢీ నేడు
- ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ 2025

మ ॥ 2.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

భారత్, న్యూజిలాండ్.. చాంపియన్స్ ట్రోఫీలో సూపర్ ఫామ్‌లో ఉన్న అగ్ర జట్లు. గ్రూప్ దశ చివరి మ్యాచ్‌కు ముందే.. సెమీఫైనల్ బెర్తులు ఖరారు చేసుకున్న రోహిత్, శాంట్నర్ సేనలు.. సెమీస్‌లో ప్రత్యర్థులు ఎవరో తేల్చుకునేందుకు నేడు ముఖాముఖి సవాల్‌కు సిద్ధపడుతున్నాయి. నేటి మ్యాచ్ ఫలితంపై సెమీస్ ప్రత్యర్థులు తేలనుండగా.. గెలుపొందిన జట్టుతో ఆస్ట్రేలియా, ఓడిన జట్టుతో దక్షిణాఫ్రికా సెమీస్‌లో తలపడనున్నాయి. దుబాయ్‌లో భారత్, న్యూజిలాండ్ గ్రూప్-బి చివరి మ్యాచ్ నేడు.

నవతెలంగాణ-దుబాయ్

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ సమరం అంతిమ దశకు చేరుకుంది. సెమీఫైనల్‌కు చేరుకున్న నాలుగు జట్లు ఏవో ఇప్పటికే తేలిపోయింది. కానీ, సెమీఫైనల్లో ఎవరు ఎవరితో పోటీపడేది ఇంకా తేలాల్సి ఉంది. నాకౌట్ బెర్త్ రేసు ఉత్కంఠ లేకపోయినా.. నేడు భారత్, న్యూజిలాండ్‌లు తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నాయి. హ్యాట్రిక్ విజయాల ఉత్సాహంతో సెమీఫైనల్‌కు చేరుకునేందుకు ఇరు జట్లు తహతహలాడుతున్నాయి. స్పిన్ ప్రభావం కనిపించే మ్యాచ్‌లో ఇరు జట్ల మాయగాళ్లు నేడు అమీతుమీ తేల్చుకోనున్నారు. దుబాయ్‌లో నేడు భారత్, న్యూజిలాండ్ గ్రూప్ దశ పోరు.

రెట్టించిన ఉత్సాహంతో..

టీమ్ ఇండియా ఆత్మవిశ్వాసంతో కనిపిస్తోంది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో రోహిత్‌సేన మంచి ఊపుమీదుంది. స్పిన్నర్లు వికెట్ల వేటలో మాయ చేస్తుండగా.. పేసర్లు పవర్‌ప్లేలో నిప్పులు చెరుగుతున్నారు. సెమీస్‌కు ఒక్క రోజు విరామం మాత్రమే ఉండటంతో కీలక బౌలర్లకు విశ్రాంతి ఇచ్చే ఆలోచన ఉంది. వారం రోజుల విరామం తర్వాత నేరుగా సెమీస్‌లో ఆడటం సైతం ప్రతికూలమే. దీంతో జట్టు మేనేజ్‌మెంట్ ఏం చేస్తుందో చూడాలి. వరుణ్ చక్రవర్తి అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు. బ్యాటింగ్ విభాగంలో భారత కష్టాలకు తెరపడింది. శుభ్‌మన్ గిల్ అద్భుత ఫామ్‌తో ముందండి నడిపిస్తున్నాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి పరుగుల వేటలో పూర్వ వైభవం సాధించారు. శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ నిలకడగా ఆడుతున్నారు. ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా బ్యాట్‌తో, బంతితో మెరుస్తున్నారు. వాషింగ్టన్ సుందర్ నేడు తుది జట్టులో నిలిచే అవకాశం మెండుగా కనిపిస్తోంది. హర్షిత్ రాణా, మహ్మద్ షమి, అర్షదీప్ సింగ్‌లలో ఒకరు బెంచ్‌కు పరిమితం కానున్నారు.



జోరుగా.. హుషారుగా

ఐసీసీ టోర్నమెంట్లలో భారత్‌కు నిలకడగా సవాల్ విసురుతున్న జట్టు న్యూజిలాండ్. వైట్‌బాల్ ఫార్మాట్‌లో ఇటీవల కివీస్ సరికొత్తగా రాణిస్తోంది. గ్రూప్ దశలో పాకిస్థాన్, బంగ్లాదేశ్‌పై స్పష్టమైన విజయాలు సాధించిన ఉత్సాహంలో ఉన్న న్యూజిలాండ్ నేడు భారత్‌పై సైతం విజయంపై కన్నేసి బరిలోకి దిగుతోంది. భారత్ మాదిరిగానే న్యూజిలాండ్‌లో నాణ్యమైన స్పిన్నర్లు ఉన్నారు. దుబాయ్ పిచ్‌పై భారత బ్యాటర్లకు దీటుగా సవాల్ విసరగల సత్తా కివీస్ స్పిన్నర్ల సొంతం. మిచెల్ శాంట్నర్, గ్లెన్ ఫిలిప్స్‌లు టర్న్ లభిస్తే మాయకు సిద్ధమవుతారు. డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర సహా కేన్ విలియమ్సన్‌లకు భారత్‌కు మంచి రికార్డుంది. వికెట్ కీపర్ బ్యాటర్ టామ్ లేథమ్, డార్లీ మిచెల్ మిడిల్ ఓవర్లలో కీలకం కానున్నారు. బౌండరీలు బాదటం కాకుండా స్ట్రయిక్ రొటేషన్ మ్యాచ్ ఫలితాన్ని శాసించనుండటం కివీస్‌కు మరింత అనుకూలం. విలియమ్సన్, డార్లీ మిచెల్, లేథమ్‌లు నేడు భారత స్పిన్నర్లను ఏ విధంగా ఎదుర్కొంటారో చూడాలి.

పిచ్, వాతావరణం

నేడు భారత్, కివీస్ పోరులో స్పిన్ సవాల్ ఎదురుచూస్తుంది. దుబాయ్‌లో జరిగిన మ్యాచుల్లో స్పిన్నర్లు 37.07 సగటు, 4.36 ఎకానమీతో మాయ చేస్తున్నారు. స్లో పిచ్‌లు, పెద్ద బౌండరీలను నాణ్యమైన భారత స్పిన్నర్లు అనుకూలంగా మార్చుకున్నారు. మంచు ప్రభావం లేకపోవటంతో టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం కనిపిస్తోంది. భారత్ గత రెండు మ్యాచుల్లో ఛేదనలోనే విజయాలు నమోదు చేసింది. సెమీస్ ముంగిట.. కొత్తగా గెలుపొందేందుకు ప్రయత్నించనుంది. నేటి మ్యాచ్‌కు ఎటువంటి వర్షం సూచనలు లేవని వాతావరణ శాఖ సమాచారం.

తుది జట్లు (అంచనా) :

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రానా, కుల్దీప్ యాదవ్/వరుణ్ చక్రవర్తి, మహ్మద్ షమి/అర్షదీప్ సింగ్.

న్యూజిలాండ్ : డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్సన్, డార్లీ మిచెల్, టామ్ లేథమ్ (వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మైకల్ బ్రాస్‌వెల్, మిచెల్ శాంట్నర్ (కెప్టెన్), కైల్ జెమీసన్, మాట్ హెన్రీ, విలియం ఓరౌర్క్.

టీపీఎల్‌కు బీసీసీఐ పచ్చజెండా

బోర్డు సంయుక్త కార్యదర్శిగా రోహన్ ఎన్నిక

ముంబయి : తెలంగాణ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) నిర్వహణకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పచ్చజెండా ఊపిందని హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు తెలిపారు. శనివారం ముంబయిలోని బోర్డు ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశానికి హాజరైన జగన్‌మోహన్ రావు.. సంయుక్త కార్యదర్శి ఎన్నికలో పాల్గొన్నారు. గోవా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రోహన్ దేశాయ్‌ని బోర్డు సభ్యులు ఏకగ్రీవంగా సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి దేవాజిత్ సైకియ, కోశాధికారి ప్రభుతేజ్ సింగ్ భాటియాలతో పాటు జగన్‌తో పాటు హెచ్‌సీఏ ఆఫీస్ బేరర్లు దల్జీత్ సింగ్, సునీల్ అగర్వాల్‌లు భేటీ అయ్యారు. టీపీఎల్‌తో పాటు ప్రతిష్టాత్మక మోయినుద్దౌలా గోల్డ్ కప్‌ను పున ప్రారంభించేందుకు బీసీసీఐ సుముఖత వ్యక్తం చేసింది. ఈ ఏడాది జూన్‌లో టీపీఎల్ నిర్వహించే అవకాశం ఉంది. తెలంగాణ జిల్లాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు బోర్డు నిధులు అందించేందుకు సిద్ధంగా ఉందని జగన్ వెల్లడించారు.



బీసీసీఐ సంయుక్త కార్యదర్శి రోహన్ దేశాయ్‌తో హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు

కరుణ్ నాయర్ శతకం

- పట్టు బిగించిన విదర్భ
- రంజీ ట్రోఫీ ఫైనల్

నాగ్‌పూర్ (మహారాష్ట్ర) : రంజీ ట్రోఫీ ఫైనల్లో రెండు సార్లు చాంపియన్ విదర్భ పట్టు బిగించింది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ కరుణ్ నాయర్ (132 నాటౌట్, 280 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సులు) అజేయ సెంచరీతో రాణించటంతో విదర్భ ఆధిక్యం 286 పరుగులకు చేరుకుంది. ఓపెనర్లు పార్థ్ రాకేశ్ (1), ధ్రువ్ శోరె (5) నిష్క్రమణతో విదర్భ రెండో ఇన్నింగ్స్‌లో 7/2తో పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. ఈ సమయంలో డానిశ్ మలేవార్ (73, 162 బంతుల్లో 5 ఫోర్లు)తో కలిసి కరుణ్ నాయర్ 182 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. యశ్ రాథోడ్ (24) సైతం మెరిశాడు. అక్షయ్ వాడ్కర్ (4 నాటౌట్)తో కలిసి కరుణ్ నాయర్ అజేయంగా క్రీజులో నిలిచాడు. నాల్గో రోజు ఆట ముగిసే సమయానికి విదర్భ రెండో ఇన్నింగ్స్‌లో 90 ఓవర్లలో 249 /4 పరుగులు చేసింది. రంజీ ట్రోఫీ టైటిల్ పోరులో నేడు ఆఖరు రోజు. తొలి ఇన్నింగ్స్‌లో విలువైన ఆధిక్యం సాధించిన విదర్భ నేడు టైటిల్ విజయంపై కన్నేసి బరిలోకి దిగనుంది. విదర్భ ఆధిక్యం 300 పరుగులకు సమీపించటం, మరో ఆరు వికెట్లు పడగొట్టాల్సి ఉండటంతో కేరళకు రంజీ ట్రోఫీ ఫైనల్లో నిరాశ తప్పకపోవచ్చు!.



కరుణ్ నాయర్ (132 నాటౌట్) శతక సంబురం

నవచిత్రం


పోక్సో చట్టం నేపథ్యంలో 'కోర్ట్'



హీరో నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్ చేస్తున్న మూవీ 'కోర్ట్' - 'స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాత. ఈ చిత్రం ఈనెల 14న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది.

ఫస్ట్ గ్లింప్స్, ఫస్ట్ సింగిల్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన తర్వాత మేకర్స్ ఒక ఆసక్తికరమైన గ్లింప్స్ ద్వారా సినిమా ట్రైలర్ గురించి అనౌన్స్ చేశారు.

వీడియోలో హర్ష్ రోషన్ పాత్ర, అతను ఫోన్‌లో మాత్రమే మాట్లాడిన తన గర్ల్ ఫ్రెండ్‌ని కలవమని ఉత్సాహంగా అడుగు తున్నట్టు చూపిస్తుంది. మరొక సన్నివేశంలో ఒక క్లయింట్ న్యాయవాదితో మీటింగ్ షెడ్యూల్ చేయడానికి ప్రయత్నిస్తాడు, అతని అసిస్టెంట్, ప్రియదర్శి శుక్రవారం ఏదో ముఖ్యమైన విషయం గురించి సూచిస్తాడు. సినిమా థియేటర్లలోకి రావడానికి వారం ముందు ఈనెల 7న ట్రైలర్ విడుదల అవుతుందని రివీల్ చేస్తూ క్లిప్ ముగుస్తుంది. ముందుగా రివీల్ చేసినట్లు సినిమా పోక్సో చట్టం నేపథ్యంలో ఉంటుంది. ఇది క్లిష్టమైన సోషల్ ఇష్యూని ప్రస్తావిస్తుంది. శివాజీ, సాయి కుమార్, రోహిణి, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విశిక, వడ్లమాని శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సమర్పణ: నాని, నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, సహ నిర్మాత: దీప్తి గంటా, కథ, దర్శకత్వం: రామ్ జగదీష్, డీవోపీ: దినేష్ పురుషోత్తమన్, సంగీతం: విజయ్ బుల్గానిన్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ఆర్ట్: విట్టల్ కోసనం, స్క్రీన్ ప్లే: రామ్ జగదీష్, కార్తికేయ శ్రీనివాస్, వంశీధర్ సిరిగిరి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్. వెంకటరత్నం (వెంకట్).



మంచు విష్ణు

అంచనాలు పెంచుతున్న 'కన్నప్ప'

శివ భక్తుడైన కన్నప్ప పురాణ కథను ఆధారంగా చేసుకుని విష్ణు మంచు 'కన్నప్ప' సినిమాను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే.

అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. మోహన్ బాబు నిర్మాణంలో ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

ఈ చిత్రంలో మోహన్ బాబు, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ మూవీ ఏప్రిల్ 25న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది.

ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా 'కన్నప్ప' టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ టీజర్‌లోని ఒక్కో షాట్, యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్ అన్నీ కూడా ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసేలా ఉన్నాయి. మరీ ముఖ్యంగా విష్ణు చేసిన యాక్షన్ సీక్వెన్స్, శివపార్వతులుగా అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ కనిపించిన తీరు, టీజర్ చివర్లో రుద్రుడిగా ప్రభాస్ ఎంట్రీ.. ఆ క్లోజప్ షాట్స్‌కు అభిమానులతో పాటుగా, సినీ లవర్స్ అంతా ఫిదా అయ్యేలా ఉంది. ఈ రెండో టీజర్‌తో 'కన్నప్ప' మీద అంచనాలు మరింతగా పెరిగాయి. ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

హిమాలయాల్లో 'అఖండ 2' షూటింగ్

బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ 'అఖండ 2: తాండవం' కోసం 4వ సారి టీమ్‌అప్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్‌బస్టర్ 'అఖండ'కు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లనుంది.

14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు.

ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం డైరెక్టర్ బోయపాటి శ్రీను ఈ సినిమా కోసం హిమాలయాల్లో రెక్కీ చేస్తున్నారు. హిమాలయాల్లోని అద్భుతమైన ప్రదేశాలలో కొన్ని అద్భుతమైన సన్నివేశాలను చిత్రీకరించడానికి ఆయన సన్నాహాలు చేస్తున్నారు. ఈ సన్నివేశాలు మూవీలో మెయిన్ హైలెట్ కానున్నాయి. హై బడ్జెట్‌తో భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సీక్వెల్‌లో సంయుక్త ఫీమేల్ లీడ్‌గా కనిపించనుంది. సంగీత సంచలనం ఎస్ తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ పాన్ ఇండియా సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. దసరా పండుగ సందర్భంగా సెప్టెంబర్ 25న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



బాలకృష్ణ

పవర్‌ఫుల్ కథతో 'శివంగి'



వరలక్ష్మి శరత్‌కుమార్

ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలలో రూపొందుతున్న చిత్రం 'శివంగి'. దేవరాజ్ భరణి ధరణ్ దర్శకత్వంలో ఫస్ట్ కాపీ మూవీస్ బ్యానర్ పై నరేష్ బాబు పి. నిర్మించిన పవర్ ఫుల్ ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ ఇది.

జాన్ విజయ్, డాక్టర్ కోయ కిషోర్ కీలక పాత్రల్లో నటించారు. ఇటీవల రిలీజ్ చేసిన టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా శనివారం మేకర్స్ 'శివంగి' థ్రిల్లింగ్ ట్రైలర్‌ని రిలీజ్ చేశారు.

అందరి జీవితంలో గుడ్ డే, బ్యాడ్ డే అని ఒక రోజు ఉంటుంది. కానీ నా జీవితంలో రెండూ ఒకే రోజు జరిగాయి' అంటూ ఆనంది చెప్పిన డైలాగ్‌తో ఓపెన్ అయిన ట్రైలర్ ఆద్యంతం థ్రిల్లింగ్ సాగింది. ఆనందిని వరలక్ష్మి శరత్‌కుమార్ విచారించడం చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఆనంది జీవితంలో జరిగిన విషయాలు చాలా సస్పెన్స్‌ఫుల్‌గా ప్రజెంట్ చేశారు. సత్యభామ క్యారెక్టర్‌లో ఆమె పెర్ఫార్మెన్స్ అదిరిపోయింది. 'సత్యభామరా .. సవాల్ చేయకు చంపేస్తా' అనే డైలాగ్ అదిరిపోయింది. వరలక్ష్మిశరత్‌కుమార్ పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో కనిపించింది. డైరెక్టర్ దేవరాజ్ భరణి ధరన్ డిఫరెంట్ స్టోరీతో ప్రేక్షకులని అలరించబోతున్నారని ట్రైలర్ చూస్తే తెలుస్తోంది. ఏ.హెచ్.కాషిఫ్ - ఎబినేజర్ పాల్ మ్యూజిక్, భరణి కె ధరన్ కెమెరా వర్క్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని మరింతగా పెంచాయి. ఈనెల 7న రిలీజ్ కానున్న ఈ సినిమాపై ఈ ట్రైలర్ అంచనాలని మరింతగా పెంచింది.



శ్రియ కొంతం, అంకిత్ కొయ్య

గర్ల్‌ఫ్రెండ్ ఇంట్లో 14 రోజులు ఉండాల్సి వస్తే?

దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు చేతులు మీదుగా '14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో' ట్రైలర్ విడుదలైంది. సత్య ఆర్ట్స్ ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ పై సత్య కోమల్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ హర్ష మన్నె దర్శకత్వం వహించారు.

సౌండ్ మిక్సింగ్ విభాగంలో గ్రామీ అవార్డును అందుకున్న పీ.ఏ దీపక్ ఈ చిత్రానికి పనిచేయడం విశేషం. ఈ చిత్ర ట్రైలర్ విడుదల చేసిన రాఘవేంద్రరావు సినిమా కాస్ట్ అండ్ క్రూను అభినందించారు. నేటి తరానికి కనెక్ట్ అయ్యేలా ఉందని మెచ్చుకున్నారు. ఈనెల 7న విడుదల అవుతున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని ఆయన కోరారు. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలలో నటించిన అంకిత్ కొయ్య హీరోగా నటిస్తుండగా, ఆయన సరసన శ్రియ కొంతం హీరోయిన్‌గా కనిపించనున్నారు. సినిమా ఆద్యంతం యువతను ఆకట్టుకునేలా లవ్, కామెడీ సన్నివేశాలతో తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తుంటే అర్థం అవుతుంది.

గర్ల్ ఫ్రెండ్‌ను కలవడానికి వెళ్లిన కుర్రాడు అనుకోకుండా అదే ఇంట్లో 14 రోజులు ఉండాల్సి వస్తే ఏంటి పరిస్థితి అనే పాయింట్ చుట్టూ అల్లుకున్న కథ ఇది. అమ్మాయి వాళ్ళ తల్లిదండ్రులకు, తాతయ్యకు ఈ విషయాన్ని తెలియకుండా హీరోయిన్ ఎలాంటి పాట్లు పడింది అనేది చాలా ఆసక్తిగా ఉంది. వెన్నెల కిషోర్ పాత్ర కూడా చాలా కామెడీగా తీర్చిదిద్దినట్లు ట్రైలర్‌లో కనిపిస్తుంది. శ్రియ కొంతం స్క్రీన్ ప్రజెన్స్ చాలా బాగుంది. స్క్రీన్ పై చాలా గ్లామరస్‌గా కనిపిస్తున్నారు. పూరి జగన్నాథ్ అసోసియేట్‌గా పనిచేసిన శ్రీ హర్ష మన్నె ఈ చిత్రంతో డెబ్యూగా ఎంట్రీ ఇస్తున్నారు. ట్రైలర్ సినిమాపై మంచి అంచనాలను పెంచింది అని చిత్ర యూనిట్ తెలిపింది.

మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'సంతాన ప్రాప్తిరస్తు'. ఈ సినిమాను మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా 'ఏబీసీడీ', రాజ్ తరుణ్‌తో 'అహ నా పెళ్లంట' అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ' లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కుతోంది.

శనివారం ఈ సినిమా నుంచి డైరెక్టర్, యాక్టర్ తరుణ్ భాస్కర్ పోషించిన 'జాక్ రెడ్డి' క్యారెక్టర్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. జాక్ రెడ్డి ఫ్యునెరల్ సర్వీసెస్ అందించే జాక్ రెడ్డికి కుల పట్టింపు కాస్త ఎక్కువే. శతకకర్త వేమన (వేమారెడ్డి) కూడా తమ కులం వాడేనని గర్వంగా చెప్పుకుంటాడు జాక్ రెడ్డి. శవాలతో పాటు సమస్యల్ని కూడా పూడ్చిపెట్టే జాక్ రెడ్డి బాడీ లాంగ్వేజ్ సీరియస్‌గా కనిపిస్తున్నా, ప్రేక్షకులకు హిలేరియస్‌గానే ఉండనుంది. జాక్ రెడ్డి క్యారెక్టర్‌ను తనదైన స్టైల్‌లో పర్‌ఫార్మ్ చేశారు తరుణ్ భాస్కర్.

ప్రస్తుతం సొసైటీలో యంగ్ కపుల్స్ ఎదుర్కొంటున్న ఓ ప్రధాన సమస్యను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ కానుంది అని మేకర్స్ తెలిపారు. ఈచిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ - సునీల్ కశ్యప్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - ఎ మధుసూదన్ రెడ్డి, సినిమాటోగ్రఫీ -మహి రెడ్డి పండుగుల, డైలాగ్స్ - కల్యాణ్ రాఘవ్.



తరుణ్ భాస్కర్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.